ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 29.04.2025 | సంపుటి : 11 సంచిక : 280 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

# కేసీఆర్ అభద్రతకులోనై మాట్లాడుతున్నాడు

## ఖజానా ఖాళీ చేసి నీతులు చెబుతారా ?: ముఖ్యమంత్రి రేవంత్
## బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై సీఎం మండిపాటు

- ఎల్కతుర్తి సభలో కేసీఆర్ తన అక్కసు మొత్తం వెళ్లగక్కారు
- తెలంగాణ ప్రజలు భారాసను నమ్మే స్థితిలో లేరు
- పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే
- చేసిన పనులు చెప్పుకోవడంలో వెనుకబడ్డాం
- నాకు, రాహుల్‌కి మధ్య మంచి రిలేషన్ ఉంది
- ఈ విషయంలో ఎవర్ని నమ్మించాల్సిన అవసరం లేదు
- మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):**తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై మిగతా 2లో..



## పద్మ భూషణ్ అందుకున్న బాలకృష్ణ
### రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా స్వీకరణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్28(జనంసాక్షి):**ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర మిగతా 2లో..

## గ్రూప్-1 నియామకాలపై టీజీపీఎస్సీ అప్పీలు దాఖలు
### విచారణ బుధవారానికి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం జారీ చేసిన మిగతా 2లో..






## శాంతి చర్చలపై జానా,కేకేలతో ముఖ్యమంత్రి భేటీ
### ఈ విషయంలో అధిష్టానం నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నాం:సీఎం
### మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడి

**హైదరబాద్(జనంసాక్షి):**మావోయిస్టుల అంశంపై సీనియర్‌నేత జానారెడ్డితో నివాసంలో మరో సీనియర్ నేత కే.కేశవరావుతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్‌కు మిగతా 2లో..




## లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి ప్రమాణస్వీకారం

- ఉప లోకాయుక్తగా బీఎస్ జగ్జీవన్ కుమార్ కూడా..
- ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- రాజభవన్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):**హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో లోకాయుక్త , ఉపలోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి , ఉపలోకాయుక్తగా బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , మిగతా 2లో..

## మోదీతో రాజ్‌నాథ్ కీలక భేటీ
### పహల్గాం దాడి నేపథ్యంలో భారత సైన్యం, సరిహద్దు భద్రతపై చర్చ



**ఢిల్లీ(జనంసాక్షి):** పహల్గాం దాడితో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ప్రధాని మోదీతో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయ్యారు. దాదాపు 45 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పహల్గాంలో పరిస్థితులతో పాటు భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. ఇక.. మోదీతో భేటీలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ కూడా పాల్గొన్నారు. .ఇదిలా ఉండగా.. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి ఘటనతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పాక్ సీమాంతర మిగతా 2లో..

## చిక్కినట్టే చిక్కి..
### తప్పించుకుంటున్న పహల్గాం మిలిటెంట్లు
### వారి లొకేషన్ నాలుగుసార్లు గుర్తించిన సైన్యం • కొనసాగుతున్న వేట



**శ్రీనగర్(జనంసాక్షి):**పహల్గాంఉగ్రవాదుల కోసం భద్రతాదళాల వేట తీవ్రస్థాయిలో జరుగుతోంది. ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా..వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటు చేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. "ఎలుకా పిల్లి ఆటలా సాగుతోంది.. వారు మా కనుచూపు మేర లోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతామన్నారు. మిగతా 2లో..

### అతిథులను కాపాడటంలో నేనూ విఫలమయ్యా
అసెంబ్లీ వేదికగా జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రకటన



### పహల్గాం దాడి ఘటనపై గీత దాటొద్దు
నేతలకు కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలు



పై వార్తల వివరాలు 2లో



## మళ్లీ అధికారం మాదేనని తేలిపోయింది
### ప్రభుత్వ అరాచకాలను మరింతగా ఎండగడతాం: కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణలో తిరిగి అధికారంలోకి వచ్చేది భారాసనేనని, రజతోత్సవ సభకు లక్షలాదిగా వచ్చిన ప్రజలు చెప్పిన సందేశం ఇదేనని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.ఎల్కతుర్తితో ఆదివారం జరిగిన భారాస రజతోత్సవ సభపై భారాస నాయకులు, కార్యకర్తలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు."భారాస రజతోత్సవ సభ విజయవంతం చేసిన తెలంగాణకు ధన్యవాదాలు. దేశ రాజకీయ చరిత్రలో అతిపెద్ద సభల్లో ఒకటిగా నిలిచిపోతుంది. నిన్నటి సమావేశం రజతోత్సవ కార్యక్రమాలకు ప్రారంభం మాత్రమే. ఇకపై తానే ముందుండి పోరాడతానని కేసీఆర్ ప్రకటించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి. రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సమయం ఇచ్చాం. ఇకపై ప్రతి అంశంపై ప్రభుత్వాన్ని వెంటాడుతాం. ప్రభుత్వ అరాచకాలను మరింతగా ఎండగడతాం"అని కేటీఆర్ అన్నారు.

## తెలంగాణకు తీరని అన్యాయం చేసింది కేసీఆరే



- అప్పుడు సోనియా దేవత అన్నాడు.. ఇప్పుడు కాంగ్రెస్ విలన్ అంటున్నాడు
- అభద్రతాభావంతో కేసీఆర్ ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం కావడంలేదు
- మేం తలచుకుంటే మీ కంటే డబుల్ మీటింగ్ పెడతాం.. తెలంగాణ మీ సొంతం కాదు
- సాగునీటి రంగంలో లక్ష కోట్లు ఖర్చు చేసి భారాస నేతలు జేబులు నింపుకున్నారు
- మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధ్వజం

**నల్గొండ(జనంసాక్షి):**కాంగ్రెస్‌పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు.' మిగతా 2లో..

## కాల్పులు విరమించి.. శాంతి చర్చలకు పిలవండి

**రాయ్‌పుర్(జనంసాక్షి):**కేంద్రం తమనుశాంతి చర్చలకు పిలవాలని కోరుతూ మావోయిస్టులు మరోసారి లేఖ విడుదల చేశారు. కర్రెగుట్టలో 5 రోజులుగా కూంబింగ్ జరుగుతోందని, ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేసి చర్చలకు పిలవాలని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ మిగతా 2లో..

కేంద్రానికి మరోసారి లేఖ రాసిన మావోయిస్టులు



## రఫేల్‌ఎం డీల్.. రూ.63 వేల కోట్లు



- త్వరలో భారత నౌకాదళానికీ అత్యాధునిక ఫైటర్ జెట్‌లు
- ఫ్రాన్స్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న భారత్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భారత నౌకాదళం చేతికి అత్యాధునిక యుద్ధ విమానాలు అందనున్నాయి. 26 రఫేల్ ఎం (మెరైన్) శ్రేణి విమానాలు కొనుగోలు చేసేందుకు వీలుగా భారత్ సోమవారం ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదుర్చుకొంది.ఈ మేరకు సంతకాలు జరిగాయి. డీల్ విలువ రూ.63 వేల కోట్లు. ఇది పూర్తిగా ప్రభుత్వం నుంచి ప్రభుత్వం మధ్య జరిగిన ఒప్పందం. వీటిల్లో 22 సింగిల్ సీటర్ జెట్లు కాగా.. నాలుగు ట్విన్ సీటర్ ట్రైనర్లు. ఈ మొత్తం డెలివరీలు 2031 నాటికి పూర్తవుతాయని అంచనా.ప్రపంచంలో నౌకాదళాలు వినియోగించే అత్యాధునిక ఫైటర్ జట్లలో ఒకటిగా రఫేల్ ఎంను పరిగణిస్తారు. దీనిలో శాఫ్రన్ గ్రూప్ తయారు చేసిన ప్రత్యేకమైన రీఎన్‌ఫోర్స్‌డ్ ల్యాండింగ్ గేర్స్ వాడారు. ఇది విమానవాహక నౌకలపై దిగడానికి చాలా ఉపయోగపడుతుంది. ఈ విమానాల రెక్కలను మడతపెట్టే సౌకర్యం కూడా ఉంది.ఈ విమానాలు ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్యపై భారత్ మోహరించనుంది. ప్రస్తుతం వాడుతున్న మిగ్ 29ల స్థానాలను ఇవి భర్తీ చేయనున్నాయి.ప్రస్తుతం భారత వాయుసేన మొత్తం 36 రఫేల్ యుద్ధ విమానాలను వినియోగిస్తోంది. తాజాగా నేవీ కూడా వీటిని కొనుగోలు చేయనుండటంతో రెండు దళాల మధ్య సమన్వయం పెరుగుతుంది. బడ్డీ-బడ్డీ రీఫ్యూయలింగ్‌కు అవకాశం ఉంటుంది. ఓ ఫైటర్ జెట్ రీఫ్యూయలింగ్ పాడ్ సాయంతో మరో ఫైటర్ జెట్‌లో ఇంధనం నింపడాన్ని ఇలా అంటారు. అప్పుడు భారీ ఫ్యూయల్ ట్యాంకర్ విమానాల అవసరం ఉండదు.

## తహవ్వుర్ రాణా ఎన్ఐఏ కస్టడీ పొడిగింపు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ముంబయి ఉగ్రదాడి కేసులో ప్రధాన సూత్రధారి తహవ్వుర్ హుస్సేన్ రాణా ఎన్ఐఏ కస్టడీని సోమవారం దిల్లీ కోర్టు పొడిగించింది. దాంతో మరో 12 రోజులు అతడు దర్యాప్తు సంస్థ కస్టడీలో ఉండనున్నాడు. ఇదివరకు విధించిన 18 రోజుల కస్టడీ గడువు ముగియడంతో ఈ రోజు రాణాను కోర్టుముందు హాజరుపర్చారు. అతడి ముఖం కనిపించకుండా కవర్ చేసి, మిగతా 2లో..



## ఉక్రెయిన్‌లో రష్యా తాత్కాలిక కాల్పుల విరమణ
### విక్టరీ డే నేపథ్యంలో వచ్చే నెల 8 నుంచి 10వరకు పూర్తిస్థాయి కాల్పుల విరమణ పాటిస్తాం: పుతిన్

**మాస్కో(జనంసాక్షి):**ఉక్రెయిన్‌లో రష్యా తాత్కాలిక కాల్పుల విరమణను ప్రకటించింది. విక్టరీ డే నేపథ్యంలో వచ్చే నెల 8 నుంచి 10వ తేదీవరకు పూర్తిస్థాయి కాల్పుల విరమణ పాటిస్తామని క్రెమ్లిన్ వెల్లడించింది. మానవతా దృక్పథంతో దేశాధ్యక్షుడు పుతిన్ ఈమేరకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న వేళ ఈ ప్రకటన వెలువడింది. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా రష్యా ప్రభుత్వం ఏటా మే 9న విక్టరీ డే వేడుకలు నిర్వహిస్తుంది.అమెరికా నుంచి శాశ్వత కాల్పుల విరమణ, శాంతి చర్చల ఒప్పందంపై ఒత్తిడి పెరుగుతున్న వేళ.. రష్యా మిగతా 2లో..



### క్రిమియాపై జెలెన్‌స్కీ మనసుమార్చుకుంటాడు
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 9లో



## ఓటీటీలలో అశ్లీలం వద్దు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో ప్రసారం అవుతున్న కంటెంట్ పట్ల కేంద్రం ఇప్పటికే పలు హెచ్చరికలు జారీ చేసింది. ఏ రేటింగ్ ఉన్న కంటెంట్‌తో పాటు అశ్లీల కంటెంట్‌ను కూడా అందుబాటులో ఉంచడం చట్టరిత్యా నేరం అని, వీటిని కట్టడి చేసేలా నిబంధనలను రూపొందించాల్సింది కేంద్రమే'నని జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం ఇప్పటికే పేర్కొంది. మిగతా 2లో..



తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న కె. రామకృష్ణారావు



హైదరాబాద్ కావూరి హిల్స్ లో చిత్రకారుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# కేసీఆర్ అభద్రతకులోనై మాట్లాడుతున్నాడు

ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు. 'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు.

### శాంతి చర్చలపై జానా,కేకేలతో
## ముఖ్యమంత్రి భేటి

సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కె కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు

# లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి ప్రమాణస్వీకారం

పలువురు ప్రముఖులు హాజరయ్యారు. జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి ,బి.ఎస్.జగ్జీవన్ కుమార్లు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో అవినీతిని నిరోధించడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా హాజరైన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి నియామకం రాష్ట్ర పాలనలో మరింత పారదర్శకత , జవాబుదారీతనాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణించబడుతోంది. లోకాయుక్త , ఉపలోకాయుక్తల నియామకంతో ప్రజలు తమ సమస్యలను, అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించే ఒక ఉన్నత స్థాయి వేదికను ఆశించవచ్చు.


## మోదీతో రాజ్‌నాథ్ కీలక భేటీ..

ఉగ్రవాదాన్ని వీడేవరకూ ఆ దేశంపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించిన భారత్.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇప్పటికే పాక్ జాతీయులను వారి దేశానికి పంపించింది. మరోవైపు.. నియంత్రణ రేఖ వెంట ఉగ్రవాదులను భారత్‌లోకి పంపించే పాక్.. కొన్నేళ్లుగా రూటు మార్చిందని నిఘా వర్గాలు జాతీయ మీడియాకు వెల్లడించాయి. ఆన్‌లైన్ వేదికగా కశ్మీరీ యువతను ఆకర్షించి, తమ భావజాలం వైపు మొగ్గు చూపిన వారికి సరైన పత్రాలతో వీసాలిచ్చి పాక్‌లోకి తీసుకెళ్తోందని పేర్కొన్నాయి. తీవ్రవాద భావజాలం ఉన్న వ్యక్తులను ఎంపిక చేసుకోవడంతో పాటు ఆయుధాలు వాడగల, దాడులు నిర్వహించగల సామర్థ్యం ఉన్నవారిని తమవైపు ఆకర్షిస్తోందని చెప్పాయి. కొన్నేళ్లలో ఇలా 300 మందికి పైగా కశ్మీర్ యువత అధికారిక ప్రయాణ పత్రాలతో పాక్‌కు ప్రయాణించారని పలు కథనాలు వెల్లడించాయి. వీరిలో పలువురు నిషేధిత ఉగ్రవాద శిబిరాల్లో శిక్షణ పొందుతున్నారు. తర్వాత ఉగ్రసంస్థల్లో చేరి, సరిహద్దు ద్వారా అక్రమంగా చొరబాట్లకు పాల్పడతారు. అనంతరం జమ్మూకశ్మీర్‌లోని పౌరులు, భద్రతా దళాలపై ఉగ్రదాడులు చేస్తారు. అయితే ఇలా చొరబాట్లకు పాల్పడినవారిలో 15 మంది ఎన్‌కౌంటర్లలో హతమయ్యారు. ప్రస్తుతం ఇలా శిక్షణ పొందిన తొమ్మిది మంది క్రియాశీలకంగా ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్నారని సమాచారం. వారిలో కొందరు పాకిస్థాన్‌లో ఉండి, మరికొందరు కశ్మీర్‌లో ఉగ్ర కార్యకలాపాలకు సహకారం అందిస్తున్నారు. పహల్గాం దాడితో సరిహద్దుల్లో అలజడి వాతావరణం నెలకొంది. భారత్ వైపు నుంచి దాడి ఉండొచ్చన్న అంచనాలతో పాక్ ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే సరిహద్దుల్లో అదనపు బలగాలను మోహరించినట్లు వార్తలు వచ్చాయి. తాజాగా టర్కీకి చెందిన పలు సీ-130 హెర్క్యులస్ విమానాలు పాక్‌లో ల్యాండ్ అయ్యాయి. ఈ విమానాల్లో సైన్యానికి అవసరమైన కార్గోను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. దీంతో, భారత్ కూడా అలర్ట్ అయ్యింది.

### పాక్ భారత్ కంటే అరగంట కాదు..
# అరశతాబ్ధం వెనకబడింది

ఎంపీ అసదుద్దీన్ ఆగ్రహం

పాకిస్తాన్‌ను ఆర్థికంగా బలహీన పరిచేందుకు ప్రధాని మోదీ చర్యలు తీసుకోవాలని డిమాండ్



**ఢిల్లీ(జనంసాక్షి):** మీరు మా కంటే (భారత్) అరగంట వెనకబడలేదు.. అర్ధ శతాబ్దం వెనకబడ్డారంటూ ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ పాకిస్తాన్‌పై సెటైర్లు వేశారు. అదే సమయంలో భారత్‌లో పలు టీవీ ఛానెళ్ల యాంకర్లపై మండిపడ్డారు. కాశ్మీరీలకు వ్యతిరేకంగా మాట్లాడటాన్ని తప్పుబట్టారు. ఆదివారం మహారాష్ట్ర పర్భానిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్‌పై దాడి చేసేందుకు తాము అణు ఆయుధాల్ని సిద్ధం చేశామంటూ బాహాటంగా జారీ చేసిన పాక్ నాయకుల హెచ్చరికలపై ఆయన స్పందించారు. 'తమ వద్ద అణు బాంబులు, అణు బాంబులు ఉన్నాయని పాకిస్తాన్ పదే పదే చెబుతోంది. గుర్తుంచుకోండి. మీరు వేరే దేశంలోకి వెళ్లి అమాయక ప్రజలను చంపితే.. ఏ దేశం ఎందుకు మౌనంగా ఉంటుంది. అందుకు గట్టిగానే బదులిస్తోంది అభివృద్ధిలో మా దేశానికి, మీ దేశానికి పోలిక ఎక్కడా? అభివృద్ధిలో మీరు మాకంటే అరగంట కాదు.. అర్ధశతాబ్దం వెనకబడ్డారు. మీ దేశ బడ్జెట్ మా సైనిక బడ్జెట్‌కు కూడా సమానం కాదు' అని గుర్తు చేశారు. పహల్గాంలో పర్యాటకుల ప్రాణాలు తీసే ముందు వారి మతాన్ని అడిగారు. మీరు ఏ మతం గురించి మాట్లాడుతున్నారు? మీరు ఖవారిజ్ (అరబ్ భాషలో తీవ్రవాదులు) కంటే దారుణంగా ఉన్నారు. ఈ చర్య మీరు ఐఎస్ఐఎస్ వారసులని చూపిస్తుంది' అని ఎద్దేవా చేశారు.

**ప్రధాని మోదీకి ఎంపీ అసదుద్దీన్ డిమాండ్**

అంతేకాదు భారత్‌ను లక్ష్యంగా చేసుకుని పాకిస్తాన్ అనేక సంవత్సరాలుగా ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తోందని ఆరోపించారు. అంతర్జాతీయ చట్టం ప్రకారం.. పాకిస్తాన్ వైమానిక దళాన్ని దిగ్బంధించడానికి, హ్యాకర్లను ఉపయోగించి ఆ దేశంలో ఇంటర్నెట్‌ను హ్యాక్ చేసేందుకు భారత్‌కు అనుమతి ఉందని గుర్తు చేశారు. పాకిస్తాన్‌ను ఆర్థికంగా బలహీన పరిచేందుకు ప్రధాని మోదీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలు టీవీ ఛానెళ్లలో పనిచేసే యాంకర్లు కశ్మీరీలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. షేమ్. కశ్మీర్ మన అంతర్భాగం. కాశ్మీరీలు కూడా మనదేశంలో అంతర్భాగమే. అలాంటి వారిని మనం ఎలా అనుమానించగలం? ఉగ్రవాదులతో పోరాడుతున్నప్పుడు తన ప్రాణాలను అర్పించింది ఓ కాశ్మీరీనే. గాయపడిన పిల్లవాడిని తన వీపుపై మోసుకుని 40 నిమిషాలు నడిచింది కూడా ఓ కాశ్మీరీనే అని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఎత్తి చూపారు.

## అతిథులను కాపాడటంలో నేనూ విఫలమయ్యా

**శ్రీనగర్(జనంసాక్షి):** అతిథులను కాపాడటంలో తానూ విఫలమయ్యానని జమ్మూకశ్మీర్‌కు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కానీ, ఆ 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను రాష్ట్రహోదాను డిమాండ్ చేయబోనని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు కాకుండా.. మరేదైనా రోజు లేవనెత్తుతానని చెప్పారు. పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ "ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ, బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పనిచేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరవయ్యాయి""పహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టుకొని రాష్ట్రహోదాను డిమాండ్ చేయాలి. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదు. గతంలో రాష్ట్ర హోదా అడిగాము.. భవిష్యత్తులో కూడా అడుగుతాము. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటు""ప్రజలు మాకు మద్దతు ఇస్తే.. మిలిటెన్సీ, ఉగ్రవాదం అంతమవుతాయి. ఇది దానికి ఆరంభం.

## పహల్గాం దాడి ఘటనపై గీత దాటొద్దు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పహల్గాం దాడి విషయంలో కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత రావడంతో పార్టీ అధిష్ఠానం వారిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. నేతలు గీత దాటొద్దని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. పార్టీ అభిప్రాయాలకు విరుద్ధంగా వ్యాఖ్యలు చేసిన నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. దేశ ప్రతిష్ఠకు వ్యతిరేకంగా ఎవరూ ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని సూచించారు. ఈ మేరకు అధికారికంగా పార్టీ నేతలకు ఆర్డర్లు జారీ చేశారు. పహల్గాం దాడి దేశ ఐక్యత, సమగ్రతపై జరిగిన ప్రత్యక్ష దాడి అని అన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించివేసేందుకు కేంద్రంతో సహకరించేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. పహల్గాం దాడి అనంతరం భారత ప్రభుత్వం పాక్‌పై తీసుకుంటున్న కఠిన చర్యలను కొందరు కాంగ్రెస్ నేతలు తప్పుబట్టడంపై భాజపా ఆగ్రహం వ్యక్తం చేసింది. భారత్‌ను కించపరిచేందుకు అనేక మంది కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను పాకిస్థాన్ తమ మీడియాలో ప్రసారం చేస్తోందని భాజపా ఎంపీ రవిశంకర్ ప్రసాద్ అన్నారు. శత్రువుల ముందు దేశాన్ని తక్కువ చేసేలా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అగ్ర నేత రాహుల్ గాంధీ సొంత పార్టీ నేతలను నియంత్రించలేరా? అని ప్రశ్నించారు. ఉగ్రదాడి తర్వాత ప్రపంచం మొత్తం భారత్‌కు మద్దతుగా నిలిచిందని.. కానీ మన లో ఉన్నవారే మనకు వ్యతిరేకంగా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. జాతీయ ఐక్యతపై కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్న మాటలన్నీ ఉత్తివేనా అని నిలదీశారు.

## కాల్పులు విరమించి.. శాంతి చర్చలకు పిలవండి

కోరింది. శాంతి చర్చలకు తాము సిద్ధమని గత వారం కూడా లేఖ రాసినట్లు పేర్కొంది. శాంతి చర్చలకు అనుకూలమైన వాతావరణం సృష్టించాలని విజ్ఞప్తి చేస్తూ మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట లేఖ విడుదలైంది.

# బీఆర్ఎస్ మరింత పతనం ఖాయం: బండి

**హైదరాబాద్,ఏప్రిల్28(జనంసాక్షి):** బిఆర్ఎస్ వజ్రోత్సవ సభవల్ల దేశానికి, రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మళ్లీ అధికారం÷-లోకి వస్తామని, గెలుస్తామని ప్రకటించడం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడం తప్ప మరోటి లేదన్నారు. కేవలం మభ్య పెట్టే యత్నాల్లో కెసిఆర్ ఉన్నారని విమర్శించారు. బిఆర్ఎస్ తన పాలనలో ఆ పార్టీ ఏం చేసిందో, ఏం చేయలేదో చెప్పుకోలేక పోయిందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజలకే ఏమీ చేయలేని ముఖ్యమంత్రి దేశానికి ఏం చేస్తారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కాకపోతే.. అంతర్జాతీయ రాష్ట్ర సమితి పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తెరాస పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడానికి, భాజపాను విమర్శించడానికి, ప్రజలను తప్పుదోవ పట్టించడానికే వజ్రోత్సవ సభ నిర్వహించిందని సంజయ్ విమర్శించారు. 9ఏళ్ల పాలనలో తెరాస ఏం చేసిందో, భవిష్యత్తులో ఏం చేయబోతుందో చెప్పకుండా భాజపా లక్ష్యంగానే సమావేశాలు నడిచాయని అన్నారు. రాష్ట్రంలో తెరాస పతనం మరింత ప్రారంభమైందని అభిప్రాయపడ్డారు. ఆ తీర్మానాల వల్ల రాష్ట్రానికి, దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదని అభిప్రాయపడ్డారు. మోదీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థపై విమర్శలు చేసిన కేసీయార్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను అప్పులపాలు చేసిందినిజం కాదా అని ప్రశ్నించారు. మోడీ విధానాల్ని ఇతర దేశాల అధినేతలు ప్రశంసించిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఈఎస్ఐ, సహారా కుంభకోణాలు వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. భాజపా మతతత్వ పార్టీ అన్న కేసీఆర్ విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. దేశానికే ఎంఐఎం పార్టీ క్యాన్సర్ లాంటిదని, అలాంటి క్యాన్సర్ గొంతులో వేసుకున్నది కెసిర్ అని ఎదురుదాడికి దిగారు. ఎంఐఎం మతపార్టీ కాదా అని ప్రశ్నించారు.

## పద్మ భూషణ్ అందుకున్న బాలకృష్ణ

దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. దిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏ-కై-క అగ్ర నటు-డిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.

## ఓటీటీలలో అశ్లీలం వద్దు

అయితే తాజాగా అశ్లీల కంటెంట్ ప్రసారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఓటీటీ సంస్థలకే కాకుండా పలు సామాజిక మాధ్యమాల హ్యాండిళ్లకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. అమెజాన్ ప్రైమ్, నెట్‌ఫ్లిక్స్, ఉల్లు, ఆల్ట్‌టీ ఓటీటీతో పాటు ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లకు సుప్రీమ్ కోర్టు నోటీసులిచ్చింది. సామాజిక మాధ్యమాల్లో అశ్లీల కంటెంట్‌ను అడ్డుకోవాలని గతంలో పిల్ దాఖలైన విషయం తెలిసిందే. ఈ అంశంపై తాజాగా న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనల అనంతరం అశ్లీల కంటెంట్‌పై కేంద్రం చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆన్‌లైన్ వేదికల్లో లైంగిక, అశ్లీల కంటెంట్ తీవ్రమైన విషయమని, వెంటనే ఈ అంశంపై విచారణ జరపాలని న్యాయవాది జైన్ విజ్ఞప్తి చేశారు. చట్టం ప్రకారం నిషేధించిన ఏ కంటెంట్‌ను ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో ప్రసారం చేయకుండా ఉండేలా చూడాలని ప్రభుత్వానికి కోర్టు సూచించింది.

## ఉక్రెయిన్‌లో రష్యా తాత్కాలిక కాల్పుల విరమణ

అధ్యక్షుడు పుతిన్ ఈ నిర్ణయం ప్రకటించారు. ఇదిలా ఉంటే.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ మీద దాడులు ఆపాలంటూ రష్యాను కోరిన సంగతి తెలి సిందే. ఉక్రెయిన్‌పై రష్యా బలగాలు జరుపుతున్న భీకరదాడులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారాయన. అదే సమయంలో.. శాంతి ఒప్పందంలో భాగంగా క్రిమియాను వదులుకోవాలంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లోదిమిర్ జెలెన్‌స్కీకి సూచించారు కూడా.

# తెలంగాణకు తీరని అన్యాయం చేసింది కేసీఆరే

'గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తి గా నిర్లక్ష్యం చేసింది. డిండి, ఏదుల ప్రాజెక్టుల ను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎ ల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తిచేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజె క్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠం తో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసే కరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది.

సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోంది" అని ఉత్తమ్ అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అసలు కేసీఆర్ ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదంటూ విమర్శించారు కోమటిరెడ్డి. నల్లగొండ కలెక్టరేట్ లో అదనపు బ్లాక్ కు శంకుస్థాపన చేసిన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. దీనిలో భాగంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'తెలంగాణకు కాంగ్రెస్ విలన్ అని కేసీఆర్ అంటున్నాడు. సోనియా గాంధీ కాలు మొక్కాడు కేసీఆర్. కేసీఆర్ నీది నోరా.. మోరీనా?, తెలంగాణను మొత్తం దోచుకుతిన్నారు. దళితుడిని సీఎం చేస్తానని , మూడెకరాలు ఇస్తానని మోసం చేయలేదా ?, కేసీఆర్.. మేం అనుకుంటే నల్లగొండలో నీకంటే డబుల్ మీటింగ్ పెడతాం. ధరణితో ఏం మోసాలు చేశారో అన్నీ బయటపడతాయి' అని మంత్రి కోమటిరెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ సొంతం కాదనే విషయం తెలుసుకుంటే మంచిదని విమర్శించారు. 'వందల కోట్ల అవినీతి సొమ్ముతో మీటింగ్ పెట్టుకున్నారు. జిల్లాలో



ఉన్న ఇద్దరు మంత్రులు ఉత్తమ్, కొమటిరెడ్డి సీఎం స్థాయి నాయకులు. ప్రజలు కేసీఆర్ ను కోరుకుంటున్నారంటే నవ్వుకుంటున్నారు. నిన్ను ఫాంహౌస్ కు ఎందుకు పరిమితం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదు. దమ్ముంటే రా. మీరు నిర్మించిన ప్రాజెక్టులు ఎందుకు కూలిపోతున్నాయి. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్లు ఎలా దోచుకున్నారో లెక్కలు చెప్తున్నాం. వెయ్యి జన్మలు ఎత్తినా బీఆర్ఎస్ అధికారంలోకి రాదు. బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. పదేళ్లలో జిల్లా అభివృద్ధి కుంటుపడింది. జిల్లాలో రైతులకు మేలు జరగలేదు. బీఆర్ఎస్ ఆగం చేసిన తెలంగాణను కాంగ్రెస్ గాడిలో పెడుతోంది. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో మంచి జరుగుతుంది. కానీ బీఆర్ఎస్ కుటుంబ పాలనలో కాదన్నారు

# చిక్కినట్టే చిక్కి...

కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉంది" అని ఓ సైనిక అధికారి పత్రికల వద్ద వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహసీ్ల వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టుపక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇంటెలిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్‌వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టుపక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టెక్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి.

## గ్రూప్-1 నియామకాలపై టీజీపీఎస్సీ అప్పీలు దాఖలు


మధ్యం తర ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ అప్పీలు దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై సీజే ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టనుంది. గ్రూప్ 1 నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. దీనిపై ఇటీవల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీజే ధర్మాసనంలో టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేసింది. సీజే ధర్మాసనంలో అప్పీలు దాఖలు చేసినట్లు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది సింగిల్ బెంచ్‌కు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇదే అంశంపై ఇవాళ జరగాల్సిన విచారణను జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు బుధవారానికి వాయిదా వేశారు.

## తహవ్వూర్ రాణా ఎన్ఐఏ కస్టడీ పొడిగింపు

కట్టుదిట్టమైన భద్రత నడుమ న్యాయస్థానానికి తీసుకువచ్చారు. ఎన్ఐఏ అదుపులో ఉన్న రాణాను ఇటీవల ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు విచారించారు. ఈ విచారణకు అతడు సహకరించకుండా.. తప్పించుకునే రీతిలో సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. ముంబయి ఉగ్రదాడులతో తనకు ఎలాంటి సంబంధం లేదని విచారణలో భాగంగా రాణా వెల్లడించినట్లు తెలుస్తోంది. తహవ్వూర్ రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి. ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్నాడన్న ఆరోపణలపై 2009లో అరెస్టయ్యాడు. అమెరికా జైల్లో శిక్ష అనుభవించిన అతడిని అప్పగింత ప్రక్రియలో భాగంగా భారత్‌కు తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. 2008 నవంబర్ 26న 10 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా ముంబయికి చేరుకుని.. సీఎస్ఎంటీ, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్ తదితర ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో 18 మంది భద్రత సిబ్బంది సహా 166 మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. హేమంత్ కర్కరే, సందీప్ ఉన్నికృష్ణన్, ముంబయి అదనపు పోలీస్ కమిషనర్ అశోక్ కామ్టే, సీనియర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ విజయ్ సలాస్కర్‌లు అమరులయ్యారు.

## లండన్‌లో తప్పిపోయిన నిజామాబాద్ జిల్లా విద్యార్థి

### స్పందించిన సీఎంఓ





హైదరాబాద్, ఏప్రిల్ 28 (జనంసాక్షి) : లండన్‌లో తప్పిపోయిన తన కుమారుడు నల్ల అనురాగ్ రెడ్డి జాడ వెతికి తెలుసుకుని ఇండియాకు వాపస్ తెప్పించాలని విద్యార్థి తల్లి హరిత ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి, ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రికి సోమవారం వినతిపత్రం పంపారు. నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన అనురాగ్ విద్యార్థి వీసాపై జనవరిలో లండన్ కు వెళ్ళాడు. యూకే లోని కార్డిఫ్ ప్రాంతంలో ఈనెల 25న సాయంత్రం నుంచి తన కుమారుడు జాడ తెలియకుండా పోయాడని హరిత తన వినతిపత్రం లో తెలిపారు. వెంటనే స్పందించిన ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ), జిఎడి ఎన్నారై అధికారులతో మాట్లాడారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఢిల్లీలోని విదేశాంగ శాఖకు, లండన్ లోని ఇండియన్ హై కమీషన్ కు లేఖలు రాశారు.

## పటాన్‌చెరులో రూ.12 కోట్లతో ఇండోర్ సబ్ స్టేషన్

### నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా

### సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన



పటాన్‌చెరు, ఏప్రిల్28 (జనంసాక్షి) : పెరుగుతున్న జనాభాకు అణుగుణంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరువు పట్టణంలో 12 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణం చేస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో 12 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా పటాన్చెరువు పట్టణంలో ఇండోర్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. పాశమైలారం నుండి నేరుగా నూతన సబ్ స్టేషన్ కి ప్రత్యేక లైను వేయడంతో పాటు పటాన్చెరు, రామచంద్రాపురం పట్టణాలకు నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ లో 100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 132 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు ఎంపీడీవో యాదగిరి, విద్యుత్ శాఖ ఏడీఈలు సంజీవ్, నాగరాజు, రవికాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నివర్తి దేవ్, అంతిరెడ్డి, అంజిరెడ్డి, గోపాల్ రెడ్డి, షకీల్, ఐలేష్, హమీద్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలను అడవులనుంచి వెళ్లగొట్టే కుట్ర

- ఆపరేషన్ కగార్‌ను ఆపడంపై కేంద్రంపై రాష్ట్ర సర్కార్ ఒత్తిడి తేవాలి
- మావోయిస్టులతో చర్చలు జరపాలి
- కాళేశ్వరంపై అఖిలపక్షం వేసి చర్చించాలి : బీవీ.రాఘవులు
- వీడీసీ ఆగడాలకు రాష్ట్ర సర్కారు అడ్డుకట్ట వేయాలి : జాన్‌వెస్లీ




హైదరాబాద్, ఏప్రిల్ 28 (జనంసాక్షి) : హైదరాబాద్ – ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వ బలగాలు మావోయిస్టులపై హత్యా కాండ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ, ఆ ఆపరేషన్‌ను వెంటనే ఆపాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మావోయిస్టు పార్టీ ప్రతినిధులను చర్చలకు పిలవాలని సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జ్యోతితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. మావోయిస్టు పార్టీని అంతం చేయాలని ఛత్తీస్‌గఢ్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో బలగాలను మోహరించి వారి తుడిచిపెట్టాలని కేంద్రం ప్రకటించిందనీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా చివరి మావోయిస్టును చంపేదాకా వదిలిపెట్టబోమని మాట్లాడటం ప్రజాస్వామిక దేశంలో అత్యంత అభ్యంతకర విషయం అని తెలిపారు. సైన్యం తమ సొంత ఆస్తిగా ఆయన మాట్లాడటాన్ని ఖండిస్తున్నామన్నారు. చర్చలకు పిలవాలని మావోయిస్టు పార్టీ ప్రతినిధులు అడుగుతుంటే వారిని గౌరవించి పిలువకుండా తుదిముట్టించేదాకా వదలబోమనటం దుర్మార్గమన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఆదివాసీలను నిర్మూలించే పద్ధతిని మోడీ సర్కారు కొనసాగిస్తున్నదన్నారు. సాయుధలైన మావోయిస్టులకు, పోలీసు బలగాలకు మధ్య జరుగున్న యుద్ధంలా అది లేదనీ, బలగాలు అటవీ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేసి వారిని అడవుల నుంచి వెళ్లగొట్టేలా ఉందని చెప్పారు. అక్కడ మానవ, ఆదివాసీ, గిరిజన హక్కులను హరణ జరుగుతున్నదని వాపోయారు. ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలోని విలువైన ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర దాని వెనుక ఉన్నదని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో తెలంగాణలోని రెండు మండలాలు కూడా ఉన్నాయని తెలిపారు. భారత్ సమ్మిట్‌లో సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, ఆదివాసీ, గిరిజన హక్కులపై కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌లు చేస్తే సరిపోదనీ, ఆదివాసీలపై జరుగుతున్నదాడిని ఆపేలా కేంద్రంపై ఒత్తడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్దిష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 370 పేజీల ఎన్‌డీఎస్ ఏ నివేదిక తీవ్రమైన లోపాలను, పలు కీలక అంశాలను ఎత్తిచూపిందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నాసిరకం నిర్మాణం, డీపీఆర్ ఆమోదం లభించకుండానే పనులు చేయడం, మట్టి నమూనా టెస్టులు చేయకపోవడం, డిజైన్లలో మార్పులు, తదితర లోపాలను నివేదిక బయటపెట్టిందన్నారు.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి అందులో దానిపై సమగ్రంగా చర్చించాలని కోరారు. ఆ మూడు బ్యారేజీలు ఎంత వరకు అక్కరకువస్తాయి? మరమ్మతులు చేస్తే అక్కరకు వస్తాయా? సాధ్యాసాధ్యాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. జనాభా ప్రాతిపదిక డీలిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలతో పాటు పంజాబ్, పలు రాష్ట్రాలు నష్టపోయే ప్రమాదం ఉందనీ, అందుకే ఆ ప్రాంతాల్లో దీనిపై వ్యతిరేకత వస్తున్నదన్నారు. జనాభా నియంత్రణను విజయవంతంగా చేపట్టిన రాష్ట్రాలను నేరం చేసినట్టుగా చూపి సీట్లు తగ్గించడం తగదన్నారు. అదే సమయంలో జనాభా విపరీతంగా పెరిగిన బీజేపీ పాలిత యూపీ, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున సీట్లు పెరుగుతాయనీ, డీలిమిటేషన్ వెనుక బీజేపీ రాజకీయ లబ్ది ఉందని విమర్శించారు. ఆయా రాష్ట్రాల్లో ఇప్పుడున్న ఎంపీ సీట్ల నిష్పత్తి ప్రకారం సీట్లు పెంచాలన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. వెనుకబడిన సామాజిక తరగతుల వారిని సామాజిక అణచివేతలకు, సాంఘిక బహిష్కరణకు గురిచేస్తున్న వీడీసీలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాళ్లరాంపూర్‌లో రూ.5 లక్షలు ఇవ్వలేదనే కారణంతో గీతకార్మికులను వీడీసీ గ్రామ బహిష్కరణ చేయడం, దేవాలయంలోకి రాకుండా అడ్డుకోవడం క్షమించరాని నేరమన్నారు. వీడీసీ ముసుగులో తాటివనాన్ని తగులబెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, పెత్తందారులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్పీ, రెవెన్యూ అధికారులు ఈ విషయంలో చర్యలు తీసుకోకపోవడంపై తప్పుబట్టారు. మే ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు మేడే ఉత్సవాలను ఊరూరా చేయాలని ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## గున్గల్‌లో ఉద్రిక్తత

### మృతిచెందిన హోంగార్డు కుటుంబానికి న్యాయం చేయాలని బంధువుల ఆందోళన



యాచారం (జనంసాక్షి) : రంగారెడ్డి జిల్లా యాచారం గున్గల్ గ్రామంలో ఇరుగుపొరుగు దాడిలో మృతిచెందిన కానిస్టేబుల్ వెంకటేష్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వెంకటేష్ బంధువులు గున్గల్ ఎక్స్ రోడ్ వద్ద సోమవారం ఆందోళనకు దిగారు. గ్రామంలో డ్రైనేజీ విషయంలో వెంకటేష్ చాతి భాగంలో ఇరుగుపొరుగు వారు ప్రశాంత్, పవన్.. ఇటుక పెల్లలతో బలంగా కొట్టగా స్పృహ కోల్పోయాడు. దీంతో వెంకటేష్‌ను ఆయన భార్య స్వాతి ఇబ్రహీంపట్నం ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా పరిస్థితి విషమించడంతో మార్గ మధ్యలో మృతి చెందారు. వెంకటేష్ మృతి విషయమై న్యాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి బంధువులు నిరసనలో పాల్గొన్నారు. మృతుని కుటుంబానికి న్యాయం చేసే వరకు ఇక్కడి నుంచి కదవలేది లేదని బంధువులు భీష్మించుకుని కూర్చున్నారు. ధర్నా ఆందోళన నేపథ్యంలో సాగర్ రహదారిపై దాదాపు ఎక్కడికక్కడే 2 గంటలపాటు వాహనాలు స్పందించిపోయి ట్రాఫిక్ జామ్‌తో సమస్యలు తలెత్తాయి. పోలీసుల ఆందోళన కారులను చెదర గొట్టి అరెస్టు చేసారు.

## రాజకీయాల్లో విలన్ మేమే.. హీరోలం మేమే

### తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




హైదరాబాద్, ఏప్రిల్ 28 (జనంసాక్షి) : తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావుపై ఫైరయ్యారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్‌కు లేదని అన్నారు. రాహుల్ గాంధీకి కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ' రాజకీయాల్లో విలన్ మేమే, హీరోలం మేమే. ప్రజల విషయంలో హీరోలుగా ఉంటాం, ప్రతిపక్షాలకు విలన్లుగా ఉంటాం. రేవంత్ రెడ్డికి భయపడే కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లడం లేదు. ఈ వయసులో దిగజారుడు రాజకీయాలు కేసీఆర్‌కు అవసరమా?.. ఇంత అనుభవమున్న కేసీఆర్ ఎందుకు టెంప్ట్ అవుతున్నారు. కేసీఆర్ ఎన్ని రాష్ట్రాలకు ఎన్ని సంచులు మోసాడో తెలియదా?. కేసీఆర్ ఆరేడు రాష్ట్రాలకు సంచులు పంపాడు. రాహుల్ గాంధీ కుటుంబం త్యాగాలకు నిలయం. సోనియా తెలంగాణ ఇవ్వడం వల్లే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. తెలంగాణ ఇచ్చే సమయంలో దేవుళ్ళుగా కనిపించిన సోనియా, రాహుల్ ఇప్పుడు దయ్యాలుగా కనిపిస్తున్నారా?. సోనియా గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా రాహుల్ గాంధీకి చెప్పి చేస్తుంది. రాహుల్ గాంధీ చెప్పిన తర్వాతనే విభజన ప్రక్రియ మొదలైంది. కేసీఆర్ లిమిట్స్ దాటి మాట్లాడారు. ఉనికి కోసమే కేసీఆర్ మాట్లాడారు. కేసీఆర్ గతాన్ని మర్చిపోయి మాట్లాడడం సరైంది కాదు. తెలంగాణ ఉద్యమానికి కాంగ్రెస్ నేతలంతా సహకరించారు. కేసీఆర్ ఓపిక నశించి పడిపోతున్న సమయంలో ఆయన్ని లేపింది కాంగ్రెస్ నేతలే. కేసీఆర్‌కు భరోసా ఇచ్చి నిలబెట్టింది కాంగ్రెస్ నేతలే. కేసీఆర్ నోరు జారి రాహుల్ గాంధీపై విమర్శలు చేశారు. సోనియా గాంధీ అపాయింట్మెంట్ కోసం కేసీఆర్ రోజుల తరబడి ఎదురుచూచారు' అని అన్నారు.

## ఆత్మవిశ్వాసంతో చదివి ఆశ్రమానికి మంచి పేరు తేవాలి

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ సెక్రెటరీ నసీం సుల్తానా




నాగర్ కర్నూల్, ఎప్రిల్ 28(జనంసాక్షి): ఎల్లప్పుడూ ఆత్మవిశ్వాసంతో చదివి ఈ ఆశ్రమానికి సమాజానికి భవిష్యత్తులో మంచి పేరు తేవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ సెక్రెటరీ నసీం సుల్తానా ఆకాంక్షించారు.రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం సోమవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ సెక్రెటరీ నసీం సుల్తానా నాగర్ కర్నూల్ పట్టణంలోని కొల్లాపూర్ క్రాస్ రోడ్ లో ఉన్న జ్ఞానేశ్వర వాత్సల్య మందిరం అనాథాశ్రమాన్ని సందర్శించి అక్కడ ఉన్న మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి చిన్నారితో వ్యక్తిగతంగా మాట్లాడి వారికి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మా సంస్థ దృష్టికి తెస్తే పరిష్కరిస్తాం అని అన్నారు.పిల్లలతో పాటలు పాడించి ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు తమ యొక్క జీవిత లక్ష్యాన్ని ఎన్నుకుని మనం ఏదైతే లక్ష్యం అనుకున్నామో ఆ లక్ష్యం వైపు నడుస్తూ ప్రతిరోజు మన లక్ష్యాన్ని గుర్తు చేసుకుంటూ ఆ లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని అన్నారు. మనం ఎల్లప్పుడూ చదువు మీద శ్రద్ధ పెట్టి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించుకోవాలి మన కాళ్లపైన మనం నిలబడితే ఆర్థికంగా మన స్వశక్తితో మనం సంపాదించుకున్నట్లు అయితే మనకు ధైర్యం ఏర్పడుతుందని అన్నారు. ఈ ఆశ్రమంలో మౌలిక వసతులు సంతృప్తికరంగా ఉన్నాయి అన్నారు ఆహ్లాదకర వాతావరణం ఉంది అన్నారు ఈ ఆశ్రమ నిర్వాహకులను ఇంతటి మౌలిక వసతులు కల్పిస్తున్నందుకు అభినందించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం మధుసూదన్ రావు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పవన శేష సాయి సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.



## అమెరికా చెస్ పోటీల్లో విజేతగా నిలిచిన హైదరాబాదీ



హైదరాబాద్, ఏప్రిల్ 28 (జనంసాక్షి) : అమెరికాలో నిర్వహించిన చెస్ టోర్న మెంట్‌లో హైదరాబాద్ యువకుడు సత్తా చాటాడు. అమెరికాలోని చికాగో ఆంధ్రా అసోసియేషన్ (సీఏఏ) 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించు కుని చెస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో హైదరాబాద్‌లోని మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన మనోజ్ చంద్ర కొంపల్లి పాల్గొన్నాడు. ఈ చెస్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచాడు. కాగా, ఈ చెస్ టోర్నమెంట్‌లో మనోజ్ చంద్ర విజేతగా గెలవడం వరుసగా ఇది రెండోసారి కావడం గమనార్హం. ఈ సందర్భంగా మనోజ్ చంద్రను చికాగా ఆంధ్రా అసోసియేషన్ ప్రతినిధులు, డైరెక్టర్ స్పోర్ట్స్ నరసింహారావు అభినందించారు. అతనికి చెస్ టోర్నమెంట్ ట్రోఫీని అందజేశారు. ఇక సీఏఏ వేడుకల సందర్భంగా చికాగోలోని నేపర్‌విల్లేలో నిర్వహించిన ఈ చెస్ టోర్నమెంట్‌కు పెద్ద సంఖ్యలో తెలుగువాళ్లు హాజరయ్యారు.

### శిల్పా లే ఔట్ రెండో దశ ఫ్లైఓవర్ పనులు మే 15 వరకు పూర్తి

హైదరాబాద్, ఏప్రిల్ 28 (జనంసాక్షి) : ఎస్.ఆర్.డి.పి ద్వారా చేపట్టిన శిల్పా లే ఔట్ రెండో దశ గచ్చిబౌలి నుండి కొండాపూర్ వరకు చేపట్టిన ఫ్లైఓవర్ పనులు వచ్చే నెల మే 15వ తేదీలోగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జీహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబర్తి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

## ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలి

### తక్షణమే మావోయిస్టులను కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలి

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




హైదరాబాద్ (జనంసాక్షి) : మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. తక్షణమే మావోయిస్టులను కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలకు ఆహ్వానించాలని కోరారు. సోమవారం నాడు ఆమె తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించాలని సూచించారు. శాంతి చర్చలకు సిద్ధమని ఇప్పటికే మావోయిస్టులు ప్రకటించిన నేపథ్యంలో కేంద్రం ముందుకు రావాలని అన్నారు. మావోయిస్ట ప్రభావిత రాష్ట్రాల్లోని అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడి ప్రభుత్వం సలహాలు, సూచనలు తీసుకోవాలని, కేవలం చర్చల ద్వారా మాత్రమే శాంతిని నెలకొల్పడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కాల్పులతో మావోయిస్టులను అంతం చేస్తామన్న కేంద్ర ప్రభుత్వపు విధానం సరికాదని సూచించారు. ప్రజాస్వామ్యబద్ధంగా శాంతి చర్చలు నిర్వహించాలని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో అనేక మంది నక్సలైట్లు సరెండర్ అయ్యారని, కేసీఆర్ గారు తీసుకున్న విధానపరమైన నిర్ణయాల వల్ల చత్తీస్ ఘడ్ నుంచి వచ్చి కూడా తెలంగాణలో నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలిశారని గుర్తు చేశారు. కేసీఆర్ గారి విధానాలను ప్రస్తుత ప్రభుత్వం కూడా కొనసాగించాలని, సరెండర్లను ప్రోత్సహించి వారికి జీవనోపాధి కల్పించడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. పోలీసులు, మావోయిస్టుల మధ్య ఆదివాసీలు నలిగిపోతున్నారని, ఎవరు చనిపోయినా కూడా మన దేశ పౌరులే కాబట్టి కేంద్రం చొరువ తీసుకోవాలని తెలిపారు.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



మంథని (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని మండలం సూరయ్య పల్లి గ్రామానికి చెందిన పనటి హిమబిందు కు 4.00 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. హిమ బిందు నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 4.00 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు సోమవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## మానవత్వం చాటిన టీజీఎస్ఆర్టీసీ కండక్టర్

### రూ.13 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు ప్రయాణికుడికి అందజేత

### కండక్టర్‌ని సన్మానించిన టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం




హైదరాబాద్, ఏప్రిల్ 28 (జనంసాక్షి) : టీజీఎస్ఆర్టీసీ కండక్టర్ వెంకటేశ్వర్లు మానవత్వం చాటుకున్నారు. బస్సులో పోగొట్టుకున్న రూ.13 లక్షల విలువగల బంగారు, వెండి ఆభరణాలు, నగదుతో కూడిన బ్యాగును ప్రయాణికుడికి అందజేసి తన నిజాయితీని నిరూపించుకున్నారు. ఉదారత చాటుకున్న అచ్చంపేట డిపోనకు చెందిన వెంకటేశ్వర్లును టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్ లో సోమవారం ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ఆయనను సన్మానించి.. ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అచ్చంపేట–హైదరాబాద్ రూట్ టీజీఎస్ఆర్టీసీ బస్సులో ఈ నెల 26న కండక్టర్ వెంకటేశ్వర్లు విధులు నిర్వహిస్తున్నారు. ఎంజీబీఎస్ కు చేరుకోగానే బస్సులో ఒక బ్యాగ్ ను ప్రయాణికుడు మరచిపోయినట్లు కండక్టర్ గుర్తించారు. బ్యాగును తెరిచి చూడగా అందులో బంగారు, వెండి ఆభరణాలతో, నగదు, పలు సర్టిఫికెట్లు ఉన్నాయి. వెంటనే ఈ విషయాన్ని అచ్చంపేట డీఎం మురళీ దుర్గా ప్రసాద్ కు ఫోన్ లో కండక్టర్ సమాచారం అందించారు. బ్యాగ్ ను ఎంజీబీఎస్ లోని స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో అప్పగించాలని డీఎం సూచించారు. ఇంతలోనే అనిల్ కుమార్ అనే ప్రయాణికుడు డీఎంకి ఫోన్ చేసి బస్సులో బ్యాగును మరచిపోయినట్లు చెప్పారు. కందుకూర్ లో బస్సు ఎక్కి సీబీఎస్ లో దిగి కాచిగూడకు వెళ్లిపోయానని పేర్కొన్నారు. ఎంజీబీఎస్ లోని స్టేషన్ మేనేజర్ కార్యాలయానికి వెళ్లాలని డీఎం సూచించారు. టీజీఎస్ఆర్టీసీ అధికారులు వివరాలను పరిశీలించి.. బ్యాగును ప్రయాణికుడు అనిల్ కుమార్ కు అందజేశారు. అందులో 14 తులాల బంగారం, 10 తులాల వెండి ఆభరణాలతో పాటు రూ.14,800 నగదు, తన కుమారుడి బర్త్ సర్టిఫికెట్, తన విద్యార్హత ధ్రువపత్రాలు ఉన్నాయి. విధి నిర్వహణలో నిజాయితీగా వ్యవహరించి రూ.13 లక్షల విలువైన ఆభరణాలతో కూడిన బ్యాగును ప్రయాణికుడికి అందజేసిన కండక్టర్ వెంకటేశ్వర్లు ను సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ అభినందించారు. సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూనే 'ఎక్స్ట్రా మైల్' దిశగా సమాజంలో ఆర్టీసీ సిబ్బంది ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ముని శేఖర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, అచ్చంపేట డీఎం మురళీ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## అర్హుల జాబితా ప్రదర్శనకు సిద్ధం చేయాలి


ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 28(జనంసాక్షి) : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెరిఫికేషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటివరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండల స్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని అన్నారు. వారి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదు అని, దీనిపై ప్రభుత్వ మార్గదర్శకాలు ఇంకా రాలేదన్నారు. లబ్ధిదారులు బీపీఎల్ అయి ఉంటే చాలునని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

# భారత్‌లో మావోయిస్ట్ సంఘర్షణకు
# శాంతి పిలుపు



మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి "అభయ్" కాల్పుల విరమణకు, శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించినప్పుడు, అది అందరి దృష్టిని ఆకర్షించింది. అభివృద్ధిని కాంక్షించే ఔత్సాహికులు, ప్రజాస్వామ్య వాదులు, సామాన్య పౌరులు ఈ వార్తను హృదయపూర్వకంగా స్వాగతించారు. దశాబ్దాల హింసను అంతం చేసే ఒక మంచి అవకాశంగా చూశారు. ఇప్పుడు, కేంద్ర ప్రభుత్వం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, మావోయిస్టులతో నిజాయితీగా చర్చలు జరిపి శాంతియుత వాతావరణాన్ని సృష్టించాలి. ఇది కేవలం స్థానిక సమస్య కాదు. ఇది జాతీయ సమస్య.కనుక ఈ విషయంలో చిత్తశుద్ధితో ముందడుగు వేయాలి.

మావోయిస్టులు రాజ్య స్వాతంత్ర్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని, దీర్ఘకాల సాయుధ పోరాటమే ఏకైక మార్గమని ప్రకటించారు. అందుకే, వారు హఠాత్తుగా యుద్ధాన్ని నిలిపివేసి చర్చలకు సిద్ధమవడం అందరికీ ఆశ్చర్యకరం.ఆశాజనక ప్రయత్నంగా అందరూ స్వాగతిస్తున్నారు. ఈ ప్రకటన వెనుక హింస పెరిగిన నేపథ్యం ఉంది. ప్రతి రెండు మూడు రోజులకు 20 నుంచి 30 మంది మావోయిస్టులు పోలీసు ఎన్‌కౌంటర్లలో మరణిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లోనే 140 మంది, 2024లో 163 మంది మరణించారు. మావోయిస్టులు కూడా ప్రతీకారంగా ఆదివాసీలను, దళితులను ల్యాండ్‌మైన్లతో హతమారుస్తూ, పోలీసులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా తుదముట్టిస్తామని పదేపదే చెబుతున్నారు. ఈ భయంకర పరిస్థితుల నేపథ్యంలో, కాల్పుల విరమణ ప్రతిపాదన ఒక ఆశాకిరణంలా శాంతి కాముకులందరికీ కనిపిస్తోంది.ఈ విషయంలో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించినప్పటికీ, దీనికి ఢిల్లీ నాయకత్వ అనుమతి ,చొరవ అవసరం ఉంది.

ఈ సంఘర్షణ మానవ గుండెలను పశ్చాత్తాపంతో బరువెక్కేలా చేస్తుంది. వేలాదిమంది మావోయిస్టులు, వందలాదిమంది పోలీసులు ఈ ఎన్ కౌంటర్ల లో మరణించారు. కానీ ,ఆదివాసీలు అడవి బిడ్డలు. అత్యంత అమాయకపు బాధితులు. పోలీసులు వారిని మావోయిస్టుల సహకారులని హతమారుస్తుంటే, మావోయిస్టులు పోలీసులకు సమాచారం ఇచ్చారని శిక్షిస్తున్నారు. దారిద్ర్యంలో మునిగి, ఉపాధి లేక ఇబ్బందులు పడుతూ, ఆదివాసీలు రోజువారీ యుద్ధ వాతావరణంలో గందరగోళంలో, ప్రాణ భయంతో జీవిస్తున్నారు. అడవి సంపదను సేకరించే కష్టం జీవులు. ఈ కాల్పుల వాతావరణంలో వారి జీవనోపాధి నిలిచిపోయింది. ల్యాండ్‌మైన్లు, ఎన్‌కౌంటర్ల భయం వారిని కమ్మేస్తుంది. విద్య, వైద్యం, రోడ్లు వంటి ప్రాథమిక సౌకర్యాలు కూడా అందుబాటులో లేవు. ఈ సౌకర్యాలు కోరితే, ఆంక్షలతో అణచివేతకు గురవుతారు. ఈ పరిస్థితుల నుంచి బయటపడాలని ఆదివాసీలు ఎప్పటినుంచో కోరుకుంటున్నారు. ఈ ప్రాంతాల్లో అభివృద్ధి స్తబ్దంగా ఉంది. అదే సమయంలో, పౌర హక్కుల నాయకులను, మేధావులను "అర్బన్ నక్సలైట్లు" అని ఆరోపిస్తూ ప్రభుత్వాలు వేధిస్తున్నాయి. సమాజం శాంతి కోసం,మావోయిస్టులు అడవులను వీడి బహిరంగ చర్చల్లో పాల్గొనాలని కోరుకుంటోంది.

కేంద్ర హోం మంత్రి అమిత్ షా యొక్క ధోరణి విచారకరం. మావోయిస్టులను, ఆదివాసీ మద్దతుదారులను శత్రువులుగా చిత్రీకరించడం. సరైనది కాదు. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులో ఆపరేషన్ "కాగర్ " వంటి ఆపరేషన్లలో 10,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించడం సమస్యను పూర్తిగా పరిష్కరించలేదు. వారిలో అసంతృప్తిని పెంచింది. మావోయిస్టుల పేరుతో నిర్దోషులైన ఆదివాసీలను చంపడం అన్యాయం.ఈ చర్య ప్రభుత్వ ఇమేజ్‌ను దెబ్బతీస్తోంది. శాంతి చర్చలు మెరుగైన మార్గాన్ని అందిస్తాయి. నేపాల్, లాటిన్ అమెరికా వంటి దేశాల్లో సాయుధ సమూహాలు చర్చలు జరిపి, ఆయుధాలు విడిచిపెట్టి, రాజకీయాల్లో ఘన విజయం సాధించాయి. మావోయిస్ట్ కార్యకర్తలు, తమ జీవితాలను పేద ప్రజలకోసం త్యాగం చేశారు. బీహార్, తెలంగాణలో వామపక్ష పార్టీలు ఎన్నికల్లో గెలిచి ప్రజల్లో తమకు గల ఆదరణను, సత్తాను చాటాయి. ఈ సందర్భంగా లిబరేషన్ పార్టీ పాత్ర గుర్తించదగినది. పోరాట వారసత్వం ఉన్న తెలంగాణలో ఇలాంటి పోరాటానికి చారిత్రక ప్రాధాన్యంత కూడా ఉంది.

ప్రస్తుతం, తెలంగాణలో జస్టిస్ చంద్రకుమార్ నేతృత్వంలోని శాంతి సంగం కమిటీ కాల్పుల విరమణ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్తున్నందుకు ప్రశంసలు అందుకుంటోంది. కానీ ఈ సమస్య తెలంగాణ లేదా ఛత్తీస్‌గఢ్‌కు మాత్రమే పరిమితం కాదు. ఇది ముఖ్యమైన జాతీయ సమస్య. ఈ శాంతి చర్చల అవశ్యకత విషయం సోషల్ మీడియా, వార్తా మాధ్యమాల్లో చర్చలు ...యి. కొందరు మావోయిస్టుల ఆఫర్‌ను రాజీ చర్యగా, మరికొందరు తాత్కాలిక వ్యూహంగా చూస్తున్నారు. బూర్జువా ప్రభుత్వంతో చర్చలు విఫలమవుతాయని, వారు ఆయుధాలను వదులుకోరని సంశయవాదులు కామెంట్స్ పెడుతున్నారు. ఈ వాదనలు అర్థమయ్యేలా ఉన్నప్పటికీ, అవి పురోగతిని అడ్డుకునే ప్రమాదం ఉంది. చర్చలు షరతులు లేకుండా ప్రారంభం కావాలి. జాగ్రత్తగా సన్నాహాలు జరగాలి. తొందరపాటు వైఫల్యానికి దారితీస్తుంది. 300 మందికి పైగా పౌర సమాజ స్వరాలు శాంతిని కోరుతున్న ఈ కమిటీ ఈ సంక్లిష్టతలను దృష్టిలో ఉంచుకోవాలి.

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈ చారిత్రక అవకాశాన్ని కలిగి ఉంది.చర్చల ద్వారా ఈ సమస్యను పరిష్కరిస్తే చరిత్రలో నిలిచిపోతుంది.ఆదివాసీల బాధలను గౌరవించవచ్చు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయవచ్చు. తిరుగుబాటుపై భారతదేశ విధానాన్ని పునర్నిర్వచించవచ్చు. కాల్పుల విరమణ, చర్చలు, బహుశా ఎన్నికల్లో పాల్గొనడం మావోయిస్ట్ ఉద్యమాన్ని ప్రజాస్వామిక శక్తిగా మార్చ గలగుతుంది. ప్రత్యామ్నాయం మరింత రక్తపాతం, మరిన్ని నష్టాలు ఎవరికీ ప్రయోజనం చేకూర్చదు. జ్ఞానం ప్రబలి, మధ్య భారతదేశ అడవులు శాంతితో పరిఢవిల్లాలని కోరుకుందాం.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.



యవ్వనంలో మనిషి ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. యవ్వనంలో ఎంత శ్రద్ధ తీసుకున్న క్రీడాకారులు ఇతర బాక్సింగ్ కుస్తీ లాంటి క్రీడల్లో ఉన్న వారికి కూడా ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ ఉంటుంది అయితే వారి పౌష్టిక పుష్టికరమైన ఆరోగ్యం కోసం తీసుకునే ఆహారం కూడా ఒక్కోసారి ఆరోగ్యానికి కారణం అవుతుంది రామగుండం లాంటి పారిశ్రామిక ప్రాంతాల్లో ఉండే వారికి చాలా మందికి క్యాన్సర్ ఊపిరితిత్తులుకు సంబంధించిన గుండెకు సంబంధించిన కూడా వస్తున్నాయి హార్ట్ ఎటాక్‌లు చిన్న పిల్లలకు వస్తున్నాయి వృద్ధులకు యవ్వనంలో తీసుకొని జాగ్రత్తగా వాళ్ళ వృద్ధాప్యంలో 60 తర్వాత తీవ్రమైన ఆరోగ్యకరమైన వ్యాధులు వస్తున్నాయి అందుకు వారితో పాటు వారి కుటుంబ సభ్యులు ఎన్నో ఆర్థిక మానసిక అనారోగ్యానికి గురికావాల్సి వస్తున్నది


# యవ్వనంలో ఆరోగ్యంపై
# శ్రద్ధ అవసరం

హైదరాబాదులోని చాలా పెద్ద పెద్ద ఆసుపత్రులను వీరి సంఖ్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి వీరి సంఖ్య వందల సంఖ్యలోనే నేను ప్రాక్టికల్‌గా చూస్తున్నాను అనుభవంతోనే చెబుతున్నాను దీనివల్ల వారు పడుతున్న బాధలు మాటలతో చెబితే అర్థం కాదు ఇందులో పొల్యూషన్ ప్రధాన పాత్రను వహిస్తున్నది పొల్యూషన్ వల్ల తరతరాలు దెబ్బతింటున్నాయి అయితే ఇదే పరిధిలో జాగ్రత్తలు కూడా తీసుకునే అవకాశం భోజనాలు రకరకాలైన అలవాట్లను వయోవ వయస్సు దాటినంక ఒకసారి ఆస్పత్రి పాలైన తర్వాత తీసుకుంటే ప్రయోజనం లేదు యవ్వన దశలోనే ఇలాంటి వాటిపై కంట్రోల్ ఉండాల్సిన అవసరం ఉంది ఎలాంటి వ్యసనాలు అలవాట్లు లేని వారికి ఈ వ్యాధులు సంక్రమిస్తున్న కాలము ఇది కాబట్టి జాగ్రత్తలు స్వయంగా తీసుకోవాలి ఎవరో చెబితే డాక్టర్ మందులు ఇస్తే ప్రయోజనం లేదు సమయం వయస్సు దాటిన తర్వాత జాగ్రత్తలు ఏం లాభం కాబట్టి బాలుడిగా బాలికగా యవ్వన దశకు ఎదుగుతున్న సమయంలోనే కంట్రోల్ అవసరం ఒక వ్యక్తికి కాదు కుటుంబం అంతా దీనిపై శ్రద్ధ తీసుకోవాలి ఫంక్షన్లకు వెళ్లినప్పుడు ప్రాణం కోసం ఆరోగ్యం కాపాడుకోవడానికి నాలుగు కాలాలు బతకడానికి జాగ్రత్తలు అదుపు అవసరం ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది కరీంనగర్ మంచిర్యాల హైదరాబాద్ ఎక్కడ చూసినా పారిశ్రామిక ప్రాంతం వ్యాధిగ్రస్తులే ఆసుపత్రులు కనిపిస్తారు ఇక హైదరాబాద్ లాంటి ప్రాంతం లో వ్యాధులకు కొరతలేదు ఎందుకంటే ఇక్కడ ఏమాత్రం అభివృద్ధి తప్ప ఆరోగ్యం పై శ్రద్ధ ఉండదు లక్షల్లో పొల్యూషన్ కారణంగా తీవ్రమైన పిల్లలతో సహా బాధపడుతున్నారు అభివృద్ధి మీద ఉన్న శ్రద్ధ ప్రభుత్వాలకు ఆరోగ్యం పై లేదు అందుకే ఆస్పత్రులకు గిరాకీ పెరిగింది కోట్ల రూపాయల బిజినెస్ అయిపోయింది ఆస్పత్రుల ద్వారా డాక్టర్లు కానీ వారు కూడా పెట్టుబడులు పెట్టి సంపాదించుకుంటారు ఇది మొత్తంగా నా యొక్క ప్రాక్టికల్ సర్వే అంటే అతిశయోక్తి కాదు నిజం అనేది ఎవరికి ఆమోదం కాదు ఇది పక్కాగా నేల వీధి నిజం లక్షల కుటుంబాల రోధనలు ప్రభుత్వా లు అర్థం చేసుకోవాలి.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,



### శూద్ర దృక్పథంతో భారతీయ చరిత్ర అధ్యయనం
# బి.ఎస్. రాములు మహత్తర చేర్పు




తెలుగు సాహిత్యంలో, ముఖ్యంగా తెలంగాణలో, తాత్విక రచనలు చేసినవారు చాలా తక్కువ. చరిత్ర రచనా శాస్త్రంపై మౌలిక రచనలు చేసినవారు అయితే మరీ అరుదు. ఈ సందర్భంలో బి.ఎస్. రాములు గారు ఒక మినహాయింపు. ఆయన తన పలు తాత్విక గ్రంథాల ద్వారా సామాజిక, సాంస్కృతిక, భావజాల రంగాలను సమూలంగా ప్రభావితం చేశారు.

బాల్యం నుంచి ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా పనిచేసిన రాములు, కులవ్యవస్థ ఈ దేశంలోని అన్ని సమస్యలకు మూలకారణమని గుర్తించి, హిందూ మతాన్ని పోషిస్తున్న ఆర్ఎస్ఎస్‌ను విడిచిపెట్టారు. నక్సలిజం వైపు మొగ్గిన ఆయన, ఉద్యోగాన్ని వదిలి పూర్తికాల ఉద్యమ కార్యకర్తగా మారారు. అయితే, నక్సల్ ఉద్యమంలో కూడా కులవ్యవస్థ ఆధిపత్యం చెలాయిస్తోందని తెలుసుకొని, ఆ ఉద్యమం నుంచి బయటపడి తిరిగి ఉద్యోగంలో చేరారు. చివరకు, బహుజనులకు రాజ్యాధికారమే ఈ సమస్యలకు పరిష్కారమని నమ్మి, ఆ దిశగా తన రచనలను కొనసాగించారు. ఈ అనుభవాలు, అధ్యయనాల సారాంశమే ఆయన రచించిన **'భారతీయ చరిత్ర: శూద్ర దృక్పథం'** గ్రంథం.

రాములు ఆర్ఎస్ఎస్ దృక్పథంతో రాసిన గ్రంథాలతో పాటు, వామపక్ష, కార్మిక దృక్పథాల నుంచి వచ్చిన వందలాది పుస్తకాలను అధ్యయనం చేశారు. బహుజన దృక్పథంతో 'మనపత్రిక'లో వరుసగా రాసిన వ్యాసాలు, జస్టిస్ బి.ఎస్.ఎ. స్వామి, కె. జితేందర్ బాబు, ఈమని శివనాగిరెడ్డి, ఆచార్య బొబ్బిలి సంపాదకత్వంలో 2008లో పుస్తక రూపంలో వెలువడ్డాయి. తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటూనే, 2005లో 'తెలంగాణ చరిత్ర' పుస్తకాన్ని ప్రచురించిన రాములు, 'భారతీయ చరిత్ర: శూద్ర దృక్పథం' గ్రంథం ద్వారా చరిత్రపై నూతన దృష్టిని అందించారు.

2008లో మొదటిసారి ప్రచురితమైన ఈ పుస్తకాన్ని సంపాదకుల్లో ఒకరైన కె. జితేందర్ బాబుతో కలిసి రాములు గారి ఇంట్లో కలిసినప్పుడు, ఆయన స్వయంగా ఒక ప్రతిని అందజేశారు. అప్పటికే ఆర్.ఎస్. శర్మ రచించిన 'శూద్రాస్ ఇన్ ఏన్షియంట్ ఇండియా' మరియు 'ద స్టేట్ అండ్ వర్ణ ఫార్మేషన్స్ ఇన్ ద మిడ్-గంగా ప్లెయిన్స్' వంటి పుస్తకాలను చదివిన నేను, రాములు రచనలో కొత్తదనం ఏముంటుందని సంశయించాను. అయితే, అగ్రవర్ణ రచయిత అయిన ఆర్.ఎస్. శర్మ రచనలకు, శూద్రుడైన రాములు రచనకు మధ్య ఉన్న తేడాలను అర్థం చేసుకోవాలని చదివాను. అప్పుడు తెలిసిందిచరిత్రను అర్థం చేసుకోవడంలో ఎన్నో దృక్పథాలు ఉన్నాయని, అయితే అవన్నీ ఎక్కువగా అగ్రవర్ణ రచయితల నుంచే వచ్చాయని. రాములు తమ గ్రంథంలో 63 రకాల చారిత్రక దృక్పథాలను గుర్తించి, వీటిని ఎక్కువగా అగ్రవర్ణ రచయితలే ప్రతిపాదించారని స్పష్టం చేశారు. ఆయన ఇలా రాశారు: "పనితో సంబంధం లేని తాత్విక చర్చలు విశ్రాంతి వర్గాల పరాన్నజీవుల వాగుడే. ప్రపంచ తత్వశాస్త్రాల్లో, పాలక వర్గ చరిత్రలో ఈ వాగుడు విస్తృతంగా కనిపిస్తుంది. నిజమైన శాస్త్రీయ ఆలోచన, కళలు, సైన్స్‌ను భారతదేశంలో లోహ యుగం నుంచి పనిలో ఆనందం పొందే శ్రామిక కులాలు రూపొందించాయి. జనపదాలు, గణతెగలు కళలకు, శాస్త్రాలకు పుట్టినిల్లు. వీటిని కొనసాగించి, అభివృద్ధి చేసి, తరం నుంచి తరానికి అందించిన శాస్త్రవేత్తలు, కళాకారులు, ఇంజనీర్లు శ్రామిక కులాలవారే. శూద్రుల నుంచి తీసుకున్న కళలను వర్ణవాదులు, పాలక వర్గాలు 'లలిత కళలు'గా కుదించారు. సమస్త కళలు, శాస్త్రాలు శూద్రులు ఉత్పత్తిలో, సామాజిక సంబంధాలలో, యుద్ధాలలో ఆచరించారు. అయితే, పాలక వర్గాలు శూద్రుల చరిత్రను తమ చరిత్రగా రాసుకున్నాయి."

శూద్రులు ఎవరు? ఈ ప్రశ్నకు రాములు స్పష్టమైన సమాధానం ఇచ్చారు: "పనిచేసే వారంతా శూద్రులు. స్త్రీలంతా శూద్రులే. పని చేయనివారే అగ్రవర్ణాలు, దోపిడీ కులాలు. హిందూ సమాజంలో మెజారిటీ శూద్రులు, అతిశూద్రులే. స్వయంపోషక గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కులవ్యవస్థ పునాదులపై నిర్మితమైంది. ఆ పునాది శూద్రులే. శూద్రులు లేకపోతే భారతీయ సమాజం లేదు. శూద్రులే నిజమైన హిందువులు. దళితులు అంటరానివారిగా, పంచములుగా, అవర్ణులుగా హిందూ సమాజంలో చివరి అంచుల్లో చిత్రించబడ్డారు. భారతీయుల్లో 75% శూద్రులు, అతిశూద్రులు, 7% ఆదివాసులు, 13% ముస్లిములు, క్రైస్తవులు, బౌద్ధులు, సిక్కులు."

శతాబ్దాల అణచివేత, దోపిడీ వల్ల శూద్రులు వెనుకబడ్డారని, వారికి తాత్విక, చారిత్రక ఆలోచన అవసరమని రాములు నొక్కిచెప్పారు. దీనిని ఆయన 'శూద్రయిజం' అని, అంటే భారతీయ చారిత్రక భౌతికవాదంగా పేర్కొన్నారు. ప్రస్తుతం దీనిని 'బీసీ వాదం'గా పిలుస్తున్నారు. ఈ గ్రంథం భారత రాజ్యాంగం ఆధారంగా వర్ణ, వర్గ, కుల, మత, ప్రాంత వివక్షలకు వ్యతిరేకంగా సమానత్వాన్ని ప్రతిపాదిస్తుంది. శూద్రుల చారిత్రక వైశిష్ట్యం: "పనిచేసేవారంతా శూద్రులు" అనే ఒక్క వాక్యంతో రాములు శూద్రుల స్థానాన్ని స్పష్టం చేసి, 300 పేజీల్లో దీనిని వివరించారు. శూద్రుల పని విప్లవం వల్లే కులాలు స్థిరీకరించబడ్డాయని, ఈ ఉత్పత్తి శక్తులను వర్ణ సిద్ధాంతం వక్రీకరించిందని ఆయన వివరించారు. మధ్యయుగాల్లో భక్తి ఉద్యమాలు, పారిశ్రామిక విప్లవం కూడా శూద్రుల విప్లవాలేనని ఆయన నొక్కిచెప్పారు. 'చతుష్షష్టి కళలు' శూద్రుల ఉత్పత్తి పనులకు సంబంధించినవని, అగ్రవర్ణాలు వాటిని 'లలిత కళలు'గా మార్చాయని ఆయన విమర్శించారు.

అయినప్పటికీ, శూద్రులే భారతీయ చరిత్ర నిర్మాతలని, వారి చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ గ్రంథం ఎందుకు ముఖ్యం? ఈ పుస్తకం భారతీయ చరిత్రను శూద్ర దృక్పథంతో అర్థం చేసుకోవడానికి ఒక ప్రత్యామ్నాయ అధ్యయనం. శూద్రుల చరిత్ర లేనిదే భారతీయ చరిత్ర అసంపూర్ణమని, ఈ గ్రంథం బీసీలు, శూద్రుల చరిత్రకు తొలి ఆకరంగా నిలుస్తుందని సంపాదకులు పేర్కొన్నారు.

**డా. ద్యావనపల్లి సత్యనారాయణ,**
తెలంగాణ చరిత్రకారుడు, హైదరాబాద్
సంప్రదించండి: 9490957078

# ఆపరేషన్ కగార్ హత్యాకాండపై బిఆర్ఎస్ ప్రకటనను స్వాగతిస్తున్నాం



గత 16 నెలలుగా చత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్, 52 ఎన్‌కౌంటర్లలో 500 మందికి పైగా ఆదివాసీలు, ఉద్యమకారు లను హతమార్చింది. ఈ నేపథ్యంలో, కేంద్ర, చత్తీస్‌ఘడ్ ప్రభుత్వా లు ఈ ఆపరేషన్‌ను నిలిపివేయాలని, శాంతి చర్చల కోసం మావో యిస్ట్ పార్టీతో సంప్రదింపులు జరపాలని ఎల్కతుర్తి బహిరంగ సభలో బీఆర్ఎస్ నేత కేసిఆర్ చేసిన పిలుపును పౌరహక్కుల సంఘం స్వాగతిస్తోంది. కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి ఈ హత్యా కాండను ఆపాలని కేసిఆర్ చేసిన ప్రకటన బాధ్యతాయుత చర్యగా గుర్తించబడుతోంది.

తెలంగాణలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా, కేసిఆర్ ఈ మారణకాండకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించాలి. మావోయిస్ట్ పార్టీ చర్చలకు సంసిద్ధత వ్యక్తం చేసిన నేపథ్యంలో, కేంద్రం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పారదర్శకంగా సమాచారం అందించాలని సంఘం డిమాండ్ చేస్తోంది. తెలంగాణ ఉద్యమంలో సబ్బండ వర్గాలు ఐక్యంగా రాష్ట్రాన్ని సాధించినట్లే, ఆదివాసీల హక్కుల కోసం బిఆర్ఎస్ చొరవ తీసుకోవాలి. 1996 పేసా చట్టం, గ్రామసభ తీర్మాణాలను అమలు చేయించడం ద్వారా ఆదివాసీల జీవన హక్కును కాపాడాలి.

**ఆపరేషన్ కగార్: ఆదివాసీల అణచివేత**

చత్తీస్‌ఘడ్‌లోని నారాయణపూర్, బీజాపూర్, దంతెవాడ జిల్లాల్లో 4,000 చ.కి.మీ. అటవీ ప్రాంతంలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ఇక్కడ 35,000 మంది గోండు, మోరియా, అబూజ్, హల్వా ఆదివాసీలు నివసిస్తున్నారు. ఈ ప్రాంతంలో 70 కోట్ల టన్నుల ఖనిజ సంపద ఉంది, దీనిని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పేందుకు 2005 నుంచి 104 ఒప్పందాలు జరిగాయి. ఆదివాసీలు తమ జల్, జంగిల్, జమీన్‌పై హక్కు కోసం పోరాడుతున్నారు. పేసా చట్టం, 1997 సమతా తీర్పు వారి హక్కులను గుర్తిస్తున్నాయి. అయినప్పటికీ, 650 పోలీసు క్యాంపులు, 7 లక్షల మంది బలగాలు, డ్రోన్లు, హెలికాప్టర్లతో అణచివేత కొనసాగుతోంది.

2024 జనవరి 1న ఆరు నెలల పాప మంగ్లీ సోడి హత్యతో ఈ హత్యాకాండ ప్రారంభమై, గత ఏడాది 350 మంది, ఈ ఏడాది మూడు నెలల్లో 103 మంది మరణించారు. జస్టిస్ అగర్వాల్ కమిషన్ ఈ ఎన్‌కౌంటర్లు నకిలీవని స్పష్టం చేసింది. 2005 సల్వాజుడుంలో 950 మంది, 1.5 లక్షల మంది విస్తాపనకు గురయ్యారు. 2011లో సుప్రీంకోర్టు దీనిని రద్దు చేసినప్పటికీ, ఆపరేషన్ గ్రీన్ హంట్, సమాధాన్ ద్వారా హత్యలు కొనసాగాయి.

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బిఆర్ఎస్ ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమాన్ని నిర్మించాలి. 40 ప్రజాసంఘాలతో ఐక్యంగా పోరాడాలి. ఆందోల్ మాజీ ఎంఎల్ఏ క్రాంతికిరణ్, సీపీఐ ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, న్యూ డెమోక్రసీ నేత గోవర్ధన్ వంటివారు ఈ హత్యాకాండను ఖండిస్తున్నారు. బిఆర్ఎస్ కూడా ఈ పోరాటంలో చురుకుగా పాల్గొనాలి.

**కార్పొరేట్ ఆసక్తులు :** చత్తీస్‌ఘడ్ ఖనిజ సంపద కార్పొరేట్ లక్ష్యంగా మారింది. ఈ సంపదను కాపాడుతున్న ఆదివాసీలను అణచివేయడానికే ఆపరేషన్ కగార్ రూపొందింది. సల్వాజుడుం నుంచి ఈ ఆపరేషన్ వరకు, కార్పొరేట్ లాభాల కోసం ఆదివాసీల హత్యలు, విస్తాపనలు జరుగుతున్నాయి. సుప్రీంకోర్టు "రిపబ్లిక్ తన పిల్లలను చంపుకుంటోంది" అని వ్యాఖ్యానించింది.

ప్రజాస్వామ్యంలో ప్రజలకు పోరాడే హక్కు ఉంది. అయితే, ప్రభుత్వాలు ఉద్యమాలను అణచివేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నాయి. 50 ఏళ్లలో 20,000 ఎన్‌కౌంటర్లలో ఆదివాసీలు హత్యకు గురయ్యారు. ఆపరేషన్ కగార్ ఆదివాసీ నిర్మూలన యుద్ధంగా మారుతోంది. తెలంగాణలో చెంచు జాతి, చత్తీస్‌ఘడ్‌లో గోండు తెగలు అంతరించే ప్రమాదంలో ఉన్నాయి. బిఆర్ఎస్ ఈ హత్యాకాండను నిలువరించడానికి, కార్పొరేట్ ఆసక్తులను బహిర్గతం చేయడానికి ప్రజలను చైతన్యపరచాలి. ప్రజాస్వామిక విలువలు కాపాడే పాలనలు చరిత్రలో నిలిచిపోతాయి.

పౌరహక్కుల సంఘం బిఆర్ఎస్‌తో పాటు అన్ని పార్టీలను, ఉద్యమ సంఘాలను ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయడానికి, ఆదివాసీల హక్కులను కాపాడడానికి ఐక్యంగా పోరాడాలని కోరుతోంది.

ఎన్. నారాయణ రావు
ప్రధాన కార్యదర్శి
పౌరహక్కుల సంఘం



# మోడీ యుద్ధ విధానం మనకు నిజంగా సహాయపడుతుందా?



మోడీ ప్రభుత్వం హిందువులపై "ఉగ్రవాద" దాడులకు ప్రతీకారం తీర్చుకునే పేరుతో దూకుడు విధానాలు అనుసరిస్తోంది. ఇండస్ నది నీటిని అడ్డుకోవడం ద్వారా పాకిస్థాన్ రైతు కుటుంబాలను బాధపెట్టడం వల్ల భారతీయ హిందువులకు ఏమైనా ప్రయోజనం కలుగుతుందా? లేక ఈ యుద్ధసదృశ విధానాలకు హిందువులే ప్రధాన బాధితులవుతారా?

కాశ్మీర్‌లో తీర్థయాత్రకు వెళ్లిన హిందూ భక్తుల మరణాలకు కేంద్ర ప్రభుత్వ తప్పక భాధ్యత వహించాలి. ఈ విషయంలో ముందుగానే ఇంటిలిజెన్స్ డిపార్ట్మెంట్ భద్రతా దళాలకు సమాచారం ఇచ్చి, హెచ్చరికలు జారీ చేసినా, ఆ సమాచారాన్ని సీరియస్ గా తీసుకోకుండా రొటీన్ హెచ్చరికగా భావించి 2000 టూరిస్టు లు సందర్శించే ప్రాంతంలో కనీసం ఒక,రిద్దరు బీట్ కానిస్టేబుళ్లు కూడా లేకపోవడం భద్రతా వైఫల్యం కాదా? నిజాన్ని ఒప్పుకోవడానికి కూడా ధైర్యం కావాలి.కేంద్ర ప్రభుత్వం తమ భాధ్యతా వైఫల్యాన్ని ఒప్పుకోకపోగా బుకాయించటం దేనికి ? బదులుగా ఈ కీలక సమయంలో, మన ప్రధాని మోడీ మౌనంగా ఉన్నారు. బాధ్యతాయుత ప్రభుత్వం తన తప్పులను ఒప్పుకొని లోపాలను సవరించుకోవాలి. ఇతరులను నిందించడం వల్ల భద్రతా బాధ్యతను నిర్లక్ష్యం చేసిన తప్పు తొలిగిపోదు.

ఇప్పటికే దాడి జరిగి ఆరు రోజులు గడుస్తున్నా మోడీ ప్రభుత్వం తమ భద్రతా వైఫల్యంపై బాదితులకూ,దేశ ప్రజలకు కించిత్తు విచారం వ్యక్తం చేయలేదు. బాధ్యతాయుత నాయకుడు పహల్గామ్ లో జరిగిన దాడి కారణాలను విచారించి ప్రజలకు వివరాలు తెలపాలి. బదులుగా," ఇండస్ నది నీటిని నిలిపివేస్తాం- పాకిస్థాన్ రైతులను నాశనం చేస్తాం" అనే ప్రకటనల వల్ల ఇరుదేశాల ప్రజలు మధ్య భావోద్వేగాలు పెరగటం, టీవీల్లో, సోషల్ మీడియాలో అదుపు తప్పే చర్చలు,వాదనలు తప్ప ఏలాంటి ప్రయోజనం లేదు. సింధూ జలాలను పాకిస్తాన్ కు చేరకుండా చేయగలమా?

నదీ జలాల విషయంలో భారత్, పాకిస్తాన్ లు అంతర్జాతీయ ఒప్పందాలు, అంతర్జాతీయ చట్టాల ఆధారంగా చేసుకున్నారు.ఇరు పక్షాలు ఈ ఒప్పందంలో నియమాలకు లోబడి ఉండాలి.ఏకపక్ష నిర్ణయాలు ఆచరణలో చెల్లవు. వివాదాల్లో ఏక పక్షంగా ఉల్లంఘన జరగదు. వీటికి అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు అవసరం ఉంటుంది. పైగా సింధూ నది పరీవాహక ప్రాంతంలో సుమారు 5 వేల టీఎంసీల నీరు ఉంటుంది. ఈ నీరు హిమాలయాల్లో మంచు కరగటం వల్ల నిరంతరం ప్రవహిస్తూంది. ఒక్క వేసవిలో కొద్దిగా ప్రవాహం తగ్గుతుంది.పైగా అంత నీరు నిలువచేసే ఆనకట్టలు, గుట్టల్లో, రాళ్ళల్లో, లోయల్లో నిర్మించటానికి కనీసంగా 10-15 ఏళ్ళు సమయం పడుతుంది.కనీసం 30 చిన్న, చిన్న డ్యాములు నిర్మించాలి.అనేక జల విద్యుత్ ప్రాజెక్టులు అక్కడ నిర్మించాలి. ఆ పర్వతాలను తవ్వి నదులను మళ్ళించే అనేక సొరంగాలు కూడా నిర్మించాల్సి ఉంటుందని సైనిక ఇంజనీరింగ్ నిపుణుల అభిప్రాయం. పైగా వీటి నిర్మాణ, నిర్వహణకు అపార ధనరాసులు కావాలి. ఇప్పుడు ఉన్న అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో ప్రపంచ బ్యాంకు నిధులు ఇచ్చే పరిస్థితులు లేవు. భారత ఆర్థిక పరిస్థితులు పైకి చెప్పుకున్నంత ఆశాజనకంగా లేదు అని ఇటీవల ఆర్బీఐ నివేదిక వెల్లడించింది. ఇలాంటి ప్రాజెక్ట్‌లకు లక్షల కోట్లు కావాలి సాధ్యమేనా? ఇంత చేసినా సింధూ నది పరీవాహక ప్రాంతం ప్రాంతాలు భూకంపం వచ్చే జోనులో ఉన్నాయట. ఏదైనా ప్రమాదం జరిగితే ముంపుకు గురయ్యే ప్రాంతాలు లక్ష చదరపు కిలోమీటర్లు వ్యాపించి ఉంటుందట.ఇంత భారం భారత్ భరించ గలదా? ప్రాణ నష్టం కూడా ఊహించలేము.

పహల్గామ్ దాడి వెనుక పాకిస్థాన్ ఉంటే, ఐక్యరాష్ట్ర సమితిలో ఆధారాలు సమర్పించి ప్రపంచానికి నిరూపించాలి. ఒంటరిగా చర్యలు తీసుకోవడం అంతర్జాతీయ నదీజల చట్టాలను ఉల్లంఘించడం సాధ్యమా? ఇది చైనాకు బ్రహ్మపుత్ర నదితో ఆటలాడే అవకాశం ఇస్తుంది. ఏకపక్ష చర్యలు "బలమే న్యాయం" అనే విధానం, సరైనది కాదు.పైగా అన్యాయం కూడా.

ఇండస్ నీటిని నిలిపివేస్తే, పాకిస్థాన్ రైతుల పంటలు ఎండిపోతాయి, వారిని ఉగ్రవాద సమూహాల వైపు నెట్టవచ్చు. ఇది పాకిస్థాన్ పార్లమెంటరీ వ్యవస్థను కూల్చి, ఉగ్రవాద కేంద్రంగా మార్చవచ్చు. ఇది భారత్ కోరుకునేదా? ఆర్ఎస్ఎస్ ప్రభావంలోని మోడీ ప్రభుత్వం అసహనంతో ఉంది. 100 సంవత్సరాల ఆర్ఎస్ఎస్ హిందూ రాష్ట్ర లక్ష్యాన్ని సాధించలేదు. పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు పెంచి, దేశంలో కఠిన విధానాలకు సాకు చూపవచ్చు. పాకిస్థాన్ ఉగ్రవాద రాష్ట్రమైతే, భారత్ హిందుత్వ రాష్ట్రంగా మారవచ్చు. ఇది హిందువులకు మంచిదా?

యుద్ధం రెండు దేశాల ప్రజలను నష్టపరుస్తుంది. పాకిస్థాన్‌లో యుద్ధం ప్రభుత్వాన్ని బలపరచవచ్చు లేదా ఉగ్రవాదులను అధికారంలోకి తెచ్చవచ్చు. భారత్‌లో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, వ్యవసాయ సంక్షోభం వంటి సమస్యల నుండి దృష్టిని మరల్చవచ్చు. 370, 35A రద్దు తర్వాత కాశ్మీర్ లోయ పూర్తిగా అదుపులోకి రాలేదు. అడవి భూముల ఆక్రమణకు వ్యతిరేకంగా నిరసనలు పెరుగుతున్నాయి. బీహార్, బెంగాల్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. యుద్ధ వాతావరణం నిరసనలను అణచివేసి, ఎన్.ఆర్.సీ,సీఏఏ వంటి విభజన చట్టాలను అమలు చేయవచ్చు.

ట్రంప్ నేతృత్వంలోని వాణిజ్య యుద్ధం భారత రైతులనూ, పరిశ్రమలను దెబ్బతీస్తోంది. కృత్రిమ మేధస్సు భారీ నిరుద్యోగ సంక్షోభాన్ని తెచ్చే అవకాశం ఉంది. యుద్ధం ఈ సమస్యల నుండి దృష్టిని మరల్చవచ్చు. ఇరుదేశాల మధ్య యుద్ధం సంభవిస్తే వేలాది సైనికులు, లక్షలాది ప్రజలు మరణించవచ్చు. హిందువులు, బహుళ సంఖ్యలో ఉండి, ఎక్కువ నష్టపోతారు. ఇండస్ నీటిని నిలిపివేస్తే, గల్ఫ్ దేశాలు భారత కార్మికులను బహిష్కరించవచ్చు, ఓపీఈసీ (ఒపెక్) పెట్రోల్, డీజిల్ తదితర ఇతర ఆధారిత అమ్మకాలను నిలిపివేయవచ్చు, హిందువులు ఎక్కువ ఉద్యోగాలు కోల్పోతారు.

మోడీ ప్రభుత్వం ప్రపంచ ఒత్తిళ్లకు లొంగి, ఈ వైఫల్యాలను కప్పిపుచ్చడానికి యుద్ధం కోరుతోంది. హిందువులు ఈ యుద్ధోన్మాదాన్ని తిరస్కరించి, భద్రతా వైఫల్యాలకు ప్రభుత్వాన్ని బాధ్యత వహించాలని డిమాండ్ చేయాలి. అన్ని వర్గాల ప్రజలు ఏకమై, భారత్‌ను యుద్ధం వైపు నడిపిస్తున్న మోడీ విధానాలను వ్యతిరేకించాలి. హిందువులు శాంతి, బాధ్యతల కోసం నాయకత్వం వహించాలి. దేశ ప్రజలు ఈ బాధ్యతను నిర్వర్తిస్తారని ఆశిద్దాం.

**డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

# భూ బాధితులకు ఆశాకిరణం భూభారతి

- పెద్దేముల్‌లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు



**పెద్దేముల్, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'భూభారతి' చట్టాలపై అవగాహన సదస్సులో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన భూభారతి అవగాహన సదస్సులో పాల్గొని వారు మాట్లాడుతూ, తెలంగాణలో గ్రామ స్థాయిలోనూ రెవెన్యూ వ్యవస్థను బలోపేతంచేసి, రైతులకు, ప్రజలకు రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కొత్తగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని పలు రాష్ట్రంలో అధ్యయనం చేసి ఈ భూభారతి తీసుకు వచ్చారని తెలిపారు. గ్రామాలలో భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం న్నూతన భూచట్టంగా ఆర్వోఆర్ 2025ను తెచ్చింది. భూమి హక్కుల రికార్డు-2025 భూభారతి అందుబాటులోకి వచ్చింది. ఇవే కాకుండా అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ, ఇనాం భూములకు ఓఆర్సీ పొందిన, వారసత్వంగా వచ్చిన భూములకు సైతం ధరణిలో చేర్చే అవకాశం లేదు. భూభారతిలో ఇలాంటి అన్ని రకాల సమస్యలకు పరిష్కారం లభించనుంది. జూన్ 2, 2014 కంటే ముందు సాదాబైనామా పద్ధతిలో కొనుగోలు చేసి 12 ఏళ్లుగా అనుభవంలో ఉంటూ 2020లో సాదాబైనామా క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్నవారికి ఆర్డీఓ స్థాయిలో విచారణ చేసి పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వబడతాయని అన్నారు.అలాగే వారసత్వంగా లేదా వీలునామా ద్వారా వచ్చిన భూములను తహసీల్దార్ స్థాయిలోనే విచారణ చేసి హక్కుల రికార్డులో మ్యుటేషన్ చేయనున్నారు. ఇదే తరహాలో హక్కుల రికార్డులో తప్పుల సవరణకు కూడా ఆర్డీఓ, జిల్లా కలెక్టర్లకు,అ అధికారం ఇచ్చామన్నారు. గ్రామాలలో అత్యధికంగా భూ లావాదేవీలు సాదా బైనామా పద్ధతిలోనే జరిగేది. అంటే ప్రస్తుతం జరుగుతున్న దస్తావేజులు, రిజిస్ట్రేషన్ వంటి వాటికి దూరంగానే ఉండేవారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు గత ప్రభుత్వం సాదా బైనామాలను క్రమబద్ధీకరిస్తామనడంతో గత పది సంవత్సరాలలో చాలా దరఖాస్తులొచ్చాయి. కానీ, ధరణి చట్టంలో సాదా బైనామాల క్రమబద్ధీకరణకు ఎలాంటి అవకాశం లేకుండాపోయింది. ఇప్పుడు రైతులకు ప్రజలందరికీ భూభారతి చట్టం ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. అనంతరం మండలానికి సంబంధించిన 24మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపించేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. టి పి సి సి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్. మండల తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్. ఇన్చార్జ్ ఎంపీడీవో రతన్ సింగ్. ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మేడేను, మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్



**హయత్‌నగర్, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** వనస్థలిపురం రైతు బజార్ చిరు వ్యాపారుల, తోపుడు బండ్ల సంఘం ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ను భారతమ్మ అధ్యక్షతన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మికులంతా ఏకం కావాల్సిన సందర్భం వచ్చిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. మే 1న జరిగే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక, ఉద్యోగ, పోరాడే ప్రజలందరికీ సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ శుభాకాంక్షలు తెలియజేశారు. మేడేను ఒక పండుగలాగా కాకుండా దీక్ష దినంగా జరపాలని వారు పిలుపు నిచ్చారు. మేడే పోరాట స్ఫూర్తితో, పెట్టుబడుదారుల, కార్పోరేట్ మతోన్మాద దోపిడి దారుల అణచివేతలు, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ వర్గ ఐక్యతను సాధించి ఒక పోరాటంలో ఉధృతం చేయాలని కార్మికులకు వారు పిలుపునిచ్చారు. మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం. కార్మిక వర్గం విజయనికి చిహ్నం, కార్మిక వర్గం ప్రతిఘటన వలన 8 గంటల పని దినం చట్టం చేసిందని అన్నారు. అమెరికా లోని చికాగో నగరంలో 1886 మే 1న జరిగిన సమ్మె ఆనాటి పాలకుల కుట్రలు, కుతంత్రాల తో హింసాత్మకంగా మారింది అని అన్నారు. ఆ హింసాత్మక ఘటన లో నలుగురు కార్మికులు మరణించారు, అనేకమంది రక్తం చింతించిన ఫలితంగా 1989లో రెండవ ఇంటర్నేషనల్ సమావేశం హే మార్కెట్ గతంలో మరణించిన వారి స్ఫూర్తిని అంతర్జాతీయంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మెరుగైన పని, పరిస్థితులు కొరకు పోరాడిన దినంగా మేడే ను మే 1వ తేదీని చూడాలని చెప్పి కార్మికులకు తెలియజేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత 44 చట్టాలను, నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకొచ్చి కార్మికులను, ఉద్యోగులను బానిసలుగా చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మే 20 వ తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చెయ్యాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చెయ్యాలని, ఎనిమిది గంటల పని అమలు కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుందాం, కార్మిక హక్కులను నాంది పనికిన మేడేను జయప్రదం చేద్దాం, కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి, ఇతర సదుపాయాలు అమలుకై పోరాడుదాం, ఎనిమిది గంటల పని కొనసాగిద్దాం, వారానికి ఐదు రోజుల పని దినం కోసం కార్మికులందరం ఐక్యమవుదాం, కార్మికుల హక్కుల కోసం, కార్మికుల ఐక్యంగా పోరాడి హక్కులను నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, పాండు, రమేష్, ఋషి, చంద్రయ్య, కాశమ్మ, స్వరూప, సైదమ్మ, బిర్యాని గుండారెడ్డి, కుటుంబరావు, రాజు, స్వామి, జయమ్మ, మైవెల్లి బాబా, సుబ్బారావు, చాయ్, శరత్, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడులు



**నారాయణపేట, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయిన్పల్లి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా టాస్కోర్స్, నారాయణపేట రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 6 సెల్ ఫోన్లు, నాలుగు బైకులు, 3450/- రూపాయలు పేక ముక్కలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని రూరల్ ఎస్ఐ రాముడు తెలిపారు.

# కోడిగుడ్డుపై "రాజా రవి వర్మ" చిత్రాన్ని గీసిన కళాకారుడు

- నేడు రాజా రవి వర్మ జయంతి యాదిలో..
- చిత్రలేఖనంతో ఘన నివాళి అర్పించిన కళాకారుడు అశోక్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని యాంకి గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ సున్నపు అశోక్ చిత్రకళ సూక్ష్మ చిత్రకలలో మంచి నేర్పరి నేడు ప్రఖ్యాత భారతీయ చిత్రకారుడు "రాజా రవి వర్మ" 178వ జయంతి యాదిలో కోడిగుడ్డు పెంకుపై రాజా రవి వర్మ బొమ్మని గీసి చిత్రకళతో ఘన నివాళులు అర్పించారు. భారతదేశంలో కేరళలోని తిరుపనంత పురానికి 25 మైళ్ళ దూరంలో కిలిమానూరు, రాజ ప్రాసాదంలో ఉమాంబ తాంపురాట్టి, నీలకంఠన్ భట్టారిపాడ్ దంపతులకు 1948 ఏప్రిల్ 29న రాజా రవి వర్మ జన్మించారు. భారతీయ చిత్రకళ భూమిలో రాజా రవివర్మ స్థానం చెరిగిపోనిది అతను రామాయణ, మహాభారతం లోని ఘట్టాలను చిత్రాలుగా మలచి మంచి గుర్తింపు పొందాడు. భారతీయ సాంప్రదాయిక, పాశ్చాత్య చిత్రకళా మెళకువల సంగమానికి అతని చిత్రాలు చక్కని మచ్చుతునకలు. చీరకట్టుకున్న స్త్రీలను అందంగా, చక్కని వంపు సొంపులతో చిత్రించడంలో అతనికి అతనే సాటి. 1873లో జరిగిన వియన్నా కళా ప్రదర్శనలో మొదటి బహుమతిని గెలుచుకున్నప్పుడు ఆయన గురించి ప్రపంచానికి తెలిసింది. భారతీయ చిత్రకళా చరిత్రలో గొప్ప చిత్రకారునిగా గుర్తింపు పొందిన రాజా రవి వర్మ.1906 లో 58సంవత్సరాల వయస్సులో మధుమోహంతో మరణించారు. తను మరణించిన తన కళ ఇప్పటికి సజీవంగా జీవించే ఉంది తన కృషి భారతీయ చిత్రకళ భూమిలో నేటి తరం చిత్రకారులకు ఒక మలుపు ఇప్పటికీ ఎందరో చిత్రకారులు రాజా రవి వర్మ వేసిన పెయింటింగ్ ని అనుకరిస్తూ కళలో నైపుణ్యాన్ని సాధిస్తున్నారు అతడి కృషి నేటి సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నయి.అని కళాకారుడు అశోక్ అభిప్రాయపడ్డారు.

# ప్రజావాణికి 25 ఫిర్యాదులు



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీఓ శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను ఆర్డీవోతో పాటు ఏవో నరేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీవో అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేరెంట్ పెట్‌ఫుడ్‌ను విడుదల చేసిన న్యూట్రిషన్ ఎన్‌ఎక్స్‌టీ



**ఖైరతాబాద్, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** పెంపుడు జంతువుల సంరక్షణ కోసం సమగ్ర పరిష్కారాలను అందించే స్టార్టప్ అయిన న్యూట్రిషన్ ఎన్‌ఎక్స్‌టీ, పెంపుడు జంతువులకు వాటి వయసుకు తగ్గ నిర్దిష్టమైన ఆరోగ్యకరమైన పోషణను అందించే 'పేరెంట్' పెంపుడు జంతువుల ఆహారాన్ని విడు దల చేసినట్లు న్యూట్రిషన్ ఎన్.ఎక్స్.టీ వ్యవస్థా పకులు, సీఈఓ ప్రహర్ష చెరుకురి సోమవారం నగ రంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. ఆయన మాట్లాడుతూ పెంపుడు జంతువుల పోషణ, ఆరోగ్యం, సంరక్షణను ముందుకు తీసుకె ళ్లడంలో ఒక ముఖ్యమైన ముందడుగును ఈ ఆవిష్కరణ సూచిస్తుందన్నారు. భారత దేశంలో పెరుగుతున్న పెంపుడు జంతువుల సంరక్షణ పరి శ్రమలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి న్యూట్రి షన్ ఎన్.ఎక్స్.టీ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటి స్తుందని అన్నారు.

# ఇంకుడుగుంతలను పరిశీలించిన జలశక్తి బృందం



**మాగనూర్, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సోమవారం జలశక్తి అభియాన్ కేంద్ర బృందం ఇంకుడు గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిసిడబ్ల్యుబి టీం సభ్యులు యాదయ్య ను ఎంపీడీవో రహమతుద్దీన్ పంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. వారితో పాటు ఎంపీడీవో రామతుద్దీన్, ఏపీవో మన్యం, టిఏ పంచాయతీ కార్యదర్శి నరసింహారెడ్డి, డిఆర్‌డిఓ కార్యాలయ అధికారి సరఫరాజ్, ఈసీ ప్రసన్నకుమార్ తదితరులు ఉన్నారు.

# తడిసిన వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలన చేసిన ఎమ్మెల్యే



**గద్వాల్ రూరల్, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లాలోని కేటీదొడ్డి,ధరూర్ మండలంలోని వరి కొనుగోలు కేంద్రాలను రాలిన మామిడి తోటలను గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు. పరిశీలన అనంతరం మీడియాతో మాట్లాడుతూ అకాల వర్షాలకు భారీ ఈదరు గాలులకు రైతులు తీవ్రంగా నష్టపోయారని,నష్టపోయిన రైతులకు ప్రభుత్వపరంగా ఆదుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికీ తీసుకువెళ్తానని అలాగే నష్టపోయిన రైతుల నివేదికలను స్థానిక వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సేకరణ చేసి వారికి తగు న్యాయం జరిగేల చూస్తానని రైతులకు భరోసా ఇచ్చారు.సుమారుగా ఒక రైతు లక్షల్లో నష్టపోయారని వారి బాధ తీర్చలేనిదన్నారు.త్వరలోనే నష్టపోయిన రైతులకు అందరికి న్యాయం జరిగేల చూస్తానాని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు.

# యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న పట్లోళ్ల నర్సింలు



**తాండూరు, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** యాదాద్రి శ్రీలక్ష్మీ నర్సింహా స్వామి క్షేత్రాన్ని తాండూరు బీఆర్ఎస్ నాయకులు సందర్శించారు. సోమవారం దేవాలయంలో వెలసిన స్వామి వారిని బీఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, మాజీ కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డితో కలిసి దర్శించుకున్నారు. స్వామి దర్శనం అనంతరం వారు మాట్లాడుతూ తాండూరు ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిపూర్ కాలనీ ప్రజలు, భక్తులు ఉన్నారు.

# ఇసుక అనుమతులను వెంటనే రద్దు చేయాలి

- బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

**ఉర్కొండ, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** పట్టా భూముల పేరుతో పర్మిషన్ తెచ్చుకున్నామని ప్రభుత్వ భూములలో దుందుభి వాగులో ప్రతిరోజు రాత్రులు పగుళ్లు అనే తేడా లేకుండా నిత్యం హిటాచిలతో టిప్పర్లతో మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా అక్రమ ఇసుక నడిపించి ఈ ప్రాంతని ఎడారిగా మారుస్తున్నారు అని బిజెపి సీనియర్ నేత ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలో రైతులు చేస్తున్న దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. కొత్తపల్లి గ్రామ రైతులు మా పట్టా భూముల నుండి టిప్పర్లను తీసుకపోవద్దు. మా ప్రభుత్వ భూములలో ఇసుకను తవ్వొద్దు అని ప్రశ్నిస్తే వారిని ఇసుక మాఫియా గుండాలు తుపాకిలతో కాలుస్తామని బెదిరించడం వారిని వెంబడించడం రైతులను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుందని ఈ విషయాలన్నీ ఇక్కడ ఉన్నటువంటి పోలీస్ అధికారులకు రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వాళ్లు అదేవిధంగా చేస్తారు మీరు అక్కడికి వెళ్ళనీకే మీకు అవసరం లేదని పోలీసు వారు కూడా మమ్మల్ని బెదిరిస్తూ మీ పైన కేసులు కడతామని మమ్మల్ని టార్చర్ చేస్తున్నారు అని రైతులు చెప్పడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని జనార్దన్ రెడ్డి హెచ్చరించారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడొద్దు మీ వెంబడి మేమున్నాం ఇసుక అనుమతులు రద్దు చేసే వరకు మీ పక్షాన ఉంటాం స్థానిక ఎమ్మెల్యే గతంలో మీరు చెప్పిన మాట ఈ ప్రాంతం నుండి ఇసుకను తరలించను అని రైతులకు మాట చెప్పింద్రు రైతులకు మాట చెప్పిన విధంగా రైతుల పక్షాన నిలబడతారా లేదా ఇసుక మాఫియా పక్షాన నిలబడతారా మీరే తెలుసుకోవాలని అదేవిధంగా మీరు ఇచ్చిన హామీల పైన దృష్టి పెట్టి ప్రజల కు బాసటగా నిలవాలని ఇలాంటి మాఫియాకు వత్తాసు పలకొద్దని అన్నారు. పోలీస్ రెవెన్యూ అధికారులు రైతుల కోసం పనిచేయలి తప్ప దళారుల పక్షాన ఇసుక మాఫియా పక్షాన రౌడీల పక్షాన కాదని రైతుల పక్షాన నిలిచి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాజేశ్వర్ ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, కొత్తపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య,రైతులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య, రాగుల పాండు, నరేష్ ,వేణు ,రాములు ,విష్ణు, గణేష్ , రఘు, రాజు, రాఘవేందర్, శ్రీను,బిజెపి నాయకులు వెంకటయ్య విష్ణు నాయక్ బుచ్చయ్య పట్నం జంగయ్య బీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

- ప్రజావాణికి 43 ఫిర్యాదులు

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. ఐసిసి జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్‌తో పాటు, డిఆర్ఓ పద్మజ రాణిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
29 ఏప్రిల్ 2025

# భూ భారతితో ప్రతీ రైతుకు భరోసా, భద్రత

- రైతులు కొత్త చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మాగనూర్, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** భూభారతి చట్టంతో రైతుకు ప్రభుత్వం భరోసా భద్రత కల్పిస్తున్నదనీ నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంబిగా అమలు లోకి తీసుకువచ్చిన భూ భారతి చట్టంపై మాగనూర్ మండల కేంద్రంలోనీ రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు కలెక్టర్ ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో ఉన్న అనేక లోటు పాట్లు, అస్పష్టత గల మ్యాడుల్స్ వల్ల రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కానీ భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన 5 అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారికి భూధార్ కార్డును ఇవ్వడంజరుగుతుందన్నారు. ధరణిలో అధికారులకు అధికారాలను తొలగించడం వల్ల భూ సమస్యల పరిష్కారం నిమిత్తం రైతులు, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూ భారతిలో అలాంటి అవసరం లేదని తెలిపారు. కింది స్థాయి అధికారుల వద్ద పొరపాట్లు జరిగితే లేదా పని కాకపోయినా పై స్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం భూ భారతిలో ఉందన్నారు. ధరణిలో సాదా బైనామాల పరిష్కారానికి ప్రొవిజన్ లేకపోయిందని, కానీ కొత్త చట్టం లో సాదా బైనామా లకు కూడా పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అంతేకాక భూ భారతిలో ప్రతి సంవత్సరం రికార్డులను అప్డేట్ చేయడమే కాకుండా, భద్రపరచడం జరుగుతుందన్నారు. అధికారులు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అలాగే రైతులు సైతం భూ భారతి చట్టం అమలులో అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రైతుకు తన జీవితంలో తనకు తెలియకుండా ముడిపడిన అంశము తన భూమి అని, ఆ భూమి ఎంత ఉందో తెలిపేది పాసు బుక్ అని గతంలో ఆ పాస్ బుక్ కి రైతుకి మధ్య బంధాన్ని తెంచేసి ఆ దరిద్రానికి పార్ట్ బి అని పేరు పెట్టి ఎందరో రైతుల ఉసురు పోసుకున్నారనీ గత ప్రభుత్వాన్ని విమర్శించారు. గతంలో ఎవరైనా రైతులు గత పాలకులకు అడ్డుపడితే వారి భూములను ధరణి పార్ట్ బిలో పెట్టించి వారి భూములను అడ్డికి పావు సెరులా కొట్టేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయనీ ఆరోపించారు. పీసీసీ అధ్యక్షులుగా ఉన్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు పాదయాత్ర చేస్తున్న సమయంలో భూ సమస్యల గురించే రైతులు ఎక్కువ వినతులు ఇవ్వడంతో రైతుల భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని రూపొందించారని ఆయన తెలిపారు. ఒక్కప్పుడు రైతులే తహాసిల్దార్ వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ ఇప్పుడు తహాసిల్దార్, మిగతా రెవెన్యూ అధికారులే రైతుల వద్దకే వచ్చి సమస్యలపై దరఖాస్తులు తీసుకుంటారని ఆయన తెలిపారు. ఏదో సమస్యల దరఖాస్తులు తీసుకుని తర్వాత చేద్దాం, చూద్దాం అని అధికారులు దాట వేయటానికి ఈ చట్టంలో ఆస్కారమే లేదని, 30 రోజుల్లోపు సమస్యకు పరిష్కారం చూపకపోతే పోర్టల్ లోనే సమస్య కు పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. చదువుకున్న యువత తమ తమ గ్రామాలలో రచ్చబండ వద్ద రైతులను కూర్చోబెట్టుకుని వారికి కొత్త చట్టం గురించి క్లుప్తంగా వివరించి చెప్పాలని ఎమ్మెల్యే కోరారు. ధరణి భూతాన్ని బంగాళ ఖాతంలో కలిపి కొత్త భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ఆర్డిఓ రామచంద్రనాయక్ తహసిల్దార్ సురేష్ కుమార్. ఎంపీడీవో రహమతుద్దీన్. వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ లింగం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ నాయకులు నరసింహారెడ్డి ముష్టి లక్ష్మన్న, వాకిటి శ్రీనివాస్, మాజీ సర్పంచులు అశోక్ గౌడ్, రవీందర్, వేణు గోపాల్ , గడ్డం నరేష్ ,దండు ఆనంద్, వేణు గౌడ్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, పంచాయతీ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉజ్వలమైన భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలి

- రెసిడెన్షియల్ కళాశాలలో రూ. కోటితో భోజనశాల నిర్మాణం
- అటవీ, దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** విద్యార్థులు ఉజ్వలమైన భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అటవీ, దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం హత్నూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ రెసిడెన్షియల్ కళాశాలలో ఒక కోటి రూపాయలతో నిర్మించిన భోజనశాలకు, 60.50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లకు,ఎంపీ రఘు నందన్ రావు, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ లో మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. విద్యార్థులు తమ భవిష్యత్తుకు ఉత్తమ పునాది వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో రాష్ట్రంలోనే ఉత్తమ ర్యాంకులు సాధించిన 25 మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శాలువాతో సత్కరించి మొమెంటులో అందజేశారు. విద్యార్థులు సంప్రదాయ పద్ధతిలో కాకుండా ఉజ్వలమైన భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ... విద్యార్థులు ఆకాశమే హద్దుగా ఉన్నత స్థాయిలోలో స్థిరపడాలన్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మించబడుతుందని స్వామి వివేకానంద చెప్పారని గుర్తు చేశారు. విద్యార్థులకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకోవాలన్నారు. తల్లితండ్రుల ఇష్ట ఇష్టాలు పిల్లలమీద రుద్దవద్దని సూచించారు.గతంలో చాలా పేదరికం నుంచి మాలవత్ పూర్ణ, లిఖిత్ జరీన్ లను ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ఈ కళాశాలల్లో ఐఐటి, జేఈఈ లకు శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నామని, విద్యార్థులకు అన్ని విధాలుగా అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉత్తమ భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. అంతకు ముందు హత్నూర మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ప్రాంగణంలో చేసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మెదక్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి,అదనపు కలెక్టర్ మాధురి, ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి, తాసిల్దార్ పర్వీన్ షేక్, కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్, కళాశాల అధ్యాపకులు, ప్రజా ప్రతినిధులు,తల్లితండ్రుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోండి

**సిద్ధిపేట, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకునే వాళ్ళే ఉన్నత స్థాయికి చేరుకుంటారని మాజీ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి అన్నారు. ఎజాస్ అహ్మద్ నిర్వహిస్తున్న చేతిరాత వేసవి శిక్షణ శిబిరాన్ని సోమవారం కీ.శే. కూర భూపతి రెడ్డి చిత్రపటాని పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ చదువు, జ్ఞానం, తెలివి ఎంత ఉన్నా వాటిని పరీక్షల్లో, నోట్ బుక్ లలో చేతిరాత రూపంలోనే వ్యక్తపరుస్తారని తెలిపారు. ప్రాముఖ్యత గల చేతిరాతను చాలా వరకు విద్యార్థులు నిర్లక్ష్యం చేస్తారని, అది తగదన్నారు. ప్రస్తుత పిల్లలను మొబైల్ గేమ్స్, టీవీ, ట్యాబ్, కంప్యూటర్ లకి బానిస కాకుండా కొత్త విషయాలు నేర్చుకోవడంలో దృష్టి సారించాలని తెలిపారు. ఈ శిబిరంలో పన్నెండు రోజుల చేతిరాత, చిత్రలేఖనం, నీతి కథలు, పద్యాలు, దేశభక్తి గేయాలతో వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవచ్చని తెలియజేశారు. వేసవి శిబిరంలో తమ పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులకు అభినందలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎజాస్ అహ్మద్, స్కైలాబ్, శ్రవణ్ కుమార్, జగదీశ్వర్, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే, కలెక్టర్ ఎదుట రైతుల ఆవేదన

**మాగనూర్, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం జరిగిన భుభారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,కలెక్టర్ సిక్తా పట్నాయక్, ముందు అకాల వర్షానికి తమ వరి ధాన్యం మొత్తం తడిసిపోయిందని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సకాలంలో గన్ని బ్యాగులు ఇవ్వక సరిపడా లారీలు ఏర్పాటు చేయక పోవడం వల్లే ధాన్యం తడిసి తీవ్రంగా నష్టపోయామని అన్నారు.రైతులంతా ఒకేసారి వేదిక దగ్గరకు వచ్చి నిన్న వచ్చిన అకాల వర్షానికి ధాన్యం తడిసిపోయిందని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కనుగోలు చేయాలని వెంటనే గన్ని బస్తాలు అందించి లారీలు సంఖ్య పెంచి ధాన్యాన్ని రైతుల నుండి త్వరగా కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జిల్లాకు 23 లక్షల గన్ని బ్యాగులు వస్తే మక్తల్ నియోజకవర్గానికి 15 లక్షల గన్ని బ్యాగులు రైతులకు సరఫరా చేయడం జరిగిందని అధికారుల లెక్కల్లో 8 లక్షలు మాత్రమే చూయిస్తున్నారని మిగతా ఏడు లక్షల గన్ని బ్యాగులు ఏమయ్యా అని సివిల్ సప్లై అధికారులతో చర్చించి ప్రతిరోజు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ప్రతి రోజూ ధాన్యం సేకరణ కోసం 67 లారీలు అందుబాటులో ఉన్నాయని అదనంగా లారిల సంఖ్య పెంచుతామని తెలిపారు. మహబూబ్నగర్ వనపర్తి జిల్లాల నుండి ఏడు లక్షల గన్ని బ్యాగులు వస్తున్నాయని వెంటనే పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు.



# సమగ్ర క్రీడా పాలసీలు తెచ్చేందుకు కృషి

- పుల్లెల గోపీచంద్

**మల్కాజిగిరి, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో సమగ్రమైన బ్యాడ్మింటన్ క్రీడా పాలసీలు వచ్చేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, భారత బ్యాట్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ అన్నారు. గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి, ఉపాధ్యక్షులు చాముండేశ్వరి నాథ్, వెంకటేశ్వర్ రావు,రమేష్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు రవికుమార్, మనోజ్ కుమార్, యువిఎన్ బాబు ఈవెంట్స్ అండ్ ప్రోటోకాల్, కోశాధికారి వంశిధర్, మెంబర్లు పిసిఎస్ రావు, రామ్మోహన్, రంగారావు, ఏఎన్ సూరి, రంగారెడ్డి జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, పి సుధాకర్, నాగమణిలతో పాటు రాష్ట్రంలోని 19 జిల్లాల నుంచి బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శిలు హాజరయ్యారు.అనంతరం పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బ్యాట్మెంటన్ క్రీడలు అభివృద్ధి చేసేందుకు అవసరమైన కార్యక్రమాలు రూపొందిస్తున్నామని అందులో భాగంగానే నేడు తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వెబ్ సైట్ ను ప్రారంభించినట్లు చెప్పారు. అనంతరం బ్యాట్ సలహాదారునిగా లక్ష్మణ్,బ్యాట్ మీడియా కోఆర్డినేటర్ గా వెంకటరమణారెడ్డిని నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి హర్ష, పెద్దపల్లి వైస్ ప్రెసిడెంట్ రమణారెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎండి గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# భగత్‌సింగ్ విగ్రహావిష్కరణలో మహిళలు పాల్గొనాలి

- పివోడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి

**మక్తల్, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** మే 5వ తేదీన మక్తల్ పట్టణ కేంద్రంలో జరిగే షహీద్ భగత్ సింగ్ విగ్రహావిష్కరణ సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘం ఆధ్వర్యంలో మక్తల్ పట్టణ కేంద్రంలోని అతిథి గృహం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటిష్ బానిస సంఖ్యల నుండి దేశాన్ని విముక్తి చేయాలని దానికి పోరాటమే మార్గమని భావించిన భగత్ సింగ్ బ్రిటిష్ దొరలను గడగడ వనికించే విధంగా ఉద్యమాన్ని ఉధృతం చేశారు. సామ్రాజ్య వాద వ్యతిరేకత నిజమైన దేశభక్తిని తాటిచెప్పి దేశంలో స్త్రీ పురుషులు సమానత్వంగా ఉండాలని స్త్రీల యొక్క హక్కులను కాలరాయకుండా వారికే కల్పించాలని నినాదించిన గొప్ప వ్యక్తి అన్ని అన్నారు. మక్తల్ పట్టణ కేంద్రంలో జరిగే సైడ్ భగత్ సింగ్ విగ్రహావిష్కరణ సభలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## వికలాంగులకు సామూహిక భవనం నిర్మించాలని కలెక్టర్‌కు వినతి

**చేర్యాల, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** వికలాంగులకు సామూహిక భవనం నిర్మించాలని కోరుతూ నాలుగు మండలాల వికలాంగులు సిద్దిపేట కలెక్టర్ కు వినతి సోమవారం ప్రజావాణి లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలుగు మండలాలలో వికలాంగులు అత్యధిక సంఖ్యలో ఉన్నారని ప్రతినెల చేర్యాలలో వికలాంగుల సమావేశాలు జరుపుకుంటున్నామని తెలిపారు. చేర్యాల పరిధిలో వికలాంగులకు సామూహిక భవనాన్ని నిర్మించమని ప్రభుత్వంను కోరామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల వేదిక గౌరవ అధ్యక్షుడు పర్వతం మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్, మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి అనిల్ కుమార్, ఎన్‌పిఆర్‌డి ఇండియా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల నరసింహులు, చేర్యాల మండల అధ్యక్షురాలు మేకల అండాలు, విహెచ్ పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు మోటం గణేష్,మోటం శ్యామల,ఎన్ పిఆర్డి ఇండియా సభ్యుడు సింగారపు యాదగిరి,టీవీవి సంఘం సభ్యులు మాచర్ల రాజు, ఎం.మమత, ఆలేటి రాజు తదితరులు పాల్గొన్నారు.




# డ్రగ్స్, గంజాయి మత్తులో జీవితం నాశనం చేసుకోవద్దు

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- మాదకద్రవ్యాలు, గంజాయి,డ్రగ్స్ నిర్మూలన అవగాహన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరణ

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** డ్రగ్స్, గంజాయి మత్తులో జీవితం నాశనం చేసుకోవద్దని,వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసుకార్యాలయంలో వనపర్తి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ వాడకాన్ని నిషేధిస్తూ డ్రగ్స్ నిర్మూలనలో బాగంగా ఏర్పాటు చేసిన అవగాహన పోస్టర్‌ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి, వల్ల సమాజంలో యువ శక్తి విచ్ఛిన్నం అవుతుంది అని డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయి అని అన్నారు. ప్రజలు డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. యువత, విద్యార్థులు దేశ సంపద, దేశభవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలి అన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుందని మంచి భవిష్యత్తును కోల్పోతారు అదోవ్యసనంగా మారుతుందని తెలిపారు. వీటిని వినియోగించే వారికి సమాజంలో చెడ్డపేరు వస్తుంది అని అన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాల వల్ల అన్ని కోల్పోతారు అన్నారు, ఇది మన దేశ యువ శక్తిని నిర్వీర్యం చేస్తుంది అన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, సరఫరా చేయడం తీవ్రమైన నేరం అన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వారి గురించి సమాచారం ఇవ్వండి వీరికి కౌన్సిలింగ్ ఇస్తాము వీరిలో మార్పునకు కృషి చేస్తాము అని అన్నారు. వనపర్తి జిల్లాలో డ్రగ్స్ లేకుండా నిర్మూలించడం మన అందరి బాధ్యత అన్నారు. అలాగే మత్తు పదార్థాలైన డ్రగ్స్ గంజాయి నిర్మూలన కోసం సంయుక్తంగా ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీరాములు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, డా .ఏ. శ్రీనివాసులు, వనపర్తి సీఐ, కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, అమర్, పాలకవర్గ సభ్యులు, అహమద్, రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్, ఆర్.రాజేందర్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూపర్వైజర్, మహేష్,రెడ్ క్రాస్ సభ్యులు, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.



# గన్ని బ్యాగుల కోసం రోడ్డెక్కిన రైతులు



**మక్తల్, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** ధాన్యం అమ్మకాలు చేసేందుకు గన్ని బ్యాగుల కోసం నిత్యం సింగిల్ విండో కార్యాలయానికి తిరుగుతున్నా గన్ని బ్యాగులు లభించక కడుపు మండిన రైతన్నలు రోడ్డెక్కారు. గంటసేపు జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టడంతో రోడ్డుకు ఇరువైపులా వందలాది వాహనాలు నిలిచిపోయి జాతీయ రహదారి స్తంభించిపోయింది. సింగిల్ విండో కార్యాలయం వద్ద గన్ని బ్యాగుల కోసం వారం రోజులుగా రైతులు రోజు తిరుగుతున్నా గన్ని బ్యాగుల కొరతతో లభించడం లేదని రైతులు తెలిపారు. వారం రోజులుగా పనీ పాట వదులుకొని రోజూ తిరుగుతున్నా ఎందుకు ఇవ్వరని వారు అధికారులను నిలదీశారు. బ్యాగులు తక్కువగా వస్తుండడం వల్లే సమస్య ఏర్పడినట్లు సిబ్బంది తెలిపారు. బ్యాగులు దొరక్క ఆగ్రహించిన రైతులు ఇవాళ సింగిల్ విండో కార్యాలయం ఎదురుగా 167వ జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. దీంతో రోడ్డుకి ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న స్థానిక సీఐ రామ్ లాల్ సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. సిఐ ఎంతగా నచ్చజెప్పినా రైతులు వినిపించుకోకుండా ఆందోళన కొనసాగించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి గన్ని బ్యాగుల కొరత తీర్చే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. రైతులు ఆందోళన విరమించిన అరగంట తర్వాత ఒక లారీ గన్ని బ్యాగులు మక్తల్ చేరుకున్నాయి. దీంతో గన్ని బ్యాగుల కోసం రైతులు ఎగబడడం కనిపించింది. అవసరానికి సరిపడా గన్ని బ్యాగులు అందడం లేదని పలువురు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి గన్ని బ్యాగుల కొరతను తీర్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల ఆందోళనకు బీజేపీ జిల్లా నాయకులు జి.బలరాం రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బెల్లం శ్రీనివాస్ రెడ్డి, బండారి ఆనంద్ మద్దతు తెలిపి రాస్తారోకోలో పాల్గొన్నారు.

# రైతుల కష్టాలు తీర్చడానికే మామిడి మార్కెట్

## బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి, ఏప్రిల్ 28, (జనంసాక్షి)**

మామిడి రైతుల కష్టాలు తీర్చడానికే నియోజకవర్గ కేంద్రంలో మామిడి మార్కెట్ ఏర్పాటు చేసినట్లు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద ఆయన కోటి డెబ్బై లక్షల వ్యయంతో నిర్మించిన మామిడి మార్కెట్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గంలో మామిడి తోటలు ఎక్కువగా ఉన్నాయని ఇక్కడి మామిడి రైతులు తమ పంటను అమ్ముకోవడానికి హైదరాబాద్, నిజామాబాద్, మహారాష్ట్రలోని నాగపూర్, చంద్రాపూర్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, ఈక్రమంలో రైతులు రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని, మార్కెట్లో దళారుల బెడదతో వారు చెప్పిన ధరకే అమ్ముకునే పరిస్థితులు నెలకొనడంతో కొన్ని సార్లు రైతులకు కనీసం వాహన ఖర్చులు కుడా వచ్చేవి కావని అన్నారు. మామిడి రైతుల సమస్యలు ఎన్నికల ప్రచారంలో పర్యటించినపుడు రైతులు తన ద్రుష్టికి తీసుకువస్తే ఎన్నికల్లో గెలిస్తే మామిడి మార్కెట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చానని, ఇచ్చిన హామీ మేరకు మామిడి మార్కెట్ ప్రారంభించానని అన్నారు. ఫ్రూటేక్స్ కంపెనీ సహకారంతో మామిడి పంట కొనుగోలు సిద్ధం అయ్యాయని అన్నారు. పంటను అమ్మదలిచిన రైతులు ముందుగా స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుందని, స్లాట్ బుక్ చేసుకున్న రైతుల పంటను కొనుగోలు చేయనున్నారని వివరించారు. పదివేల టన్నుల సామర్థ్యం ఉన్న షెడ్లు ఉన్నాయని, వీటికి అనుబంధంగా కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులు కోరారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి పట్టణాధ్యక్షుడు ముచర్ల మల్లయ్య, నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్, చాకెపల్లి మాజీ ఎంపీటీసీ మహేందర్, ఉత్తమ మామిడి రైతు మెండే నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# మా గ్రామాన్ని తరలించండి

## పరుశురాంపల్లి గ్రామస్తుల వినతి



**గణపురం ,ఏప్రిల్ 28 (జనం సాక్షి):**

ఓసి త్రీ నిర్వాసిత గ్రామమైన పరుష రాం పల్లె గ్రామాన్ని తరలించి గ్రామస్తులను ఆదుకోవాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో పరుశరామ్ పల్లె గ్రామస్తులు వినతి సమర్పించారు. గ్రామస్తులు మాట్లాడుతూ 2002, 2003 సంవత్సరం అండర్ గ్రౌండ్ ద్వారా బొగ్గు సేకరించడం కోసం మా పరశు రాంపల్లి గ్రామ పరిధిలో సింగరేణి ప్రారంభమయింది. అప్పుడు కూడ మా ఊరికి పునరావాసం బాధితులకు జాబ్స్, ఉపాధి కల్పిస్తాంఅని సింగరేణి సంస్థ వారు అన్నారు. తదుపరి క్రమక్రమంగా మా యొక్క ఊరిలోని వ్యవసాయ భూమిని ఈ రోజు వరకు 99% వరకు పరిహారాన్ని ఇచ్చి సింగరేణి సంస్థ ఓసి త్రీ ప్రాజెక్టు కోసం స్వాధీనపరచకోవడం జరిగింది. ఈ ఓసి త్రీ ద్వార మా పరుశురాంపల్లి గ్రామం దుమ్ము వలన ఉన్న భూములలో పంటలు రాక మనుషులకు శ్వాస కోస వ్యాధులు వచ్చి హాస్పటల్ పాలై కొంతమంది చనిపోవడం కూడా జరిగిందని రైతులు ఆవేదన చెందారు. ఊర్లో ఉన్న జనాలు చాలామంది అనారోగ్యంతో బాధపడుతున్నారని ని రంతరం భారీ వాహనాలు తిరగడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. బాంబు బ్లాస్టింగ్ వలన ఇల్లు పగుళ్లు వచ్చి కొన్ని ఇల్లు కూలడానికి కూడా సిద్ధంగా ఉన్నాయి. కూలిపోవడం కూడా జరిగింది. గ్రామస్తు లము అందరం కలిసి ఎమ్మెల్యేకి సింగరేణి సంస్థకు చాలాసార్లు రాత రూపకంగా గ్రామస్తులు అందరం వెళ్లి విన్నవించుకోవడం జరిగింది. నిరసనలు కూడా తెలియజేయడం జరిగింది. దీనికి పరిష్కారం మార్గము మా ఊరిని తరలించి పునరావాసం కల్పించి మాకు తగిన పరిహారాన్ని చెల్లించవలసిందిగా సింగరేణి సంస్థను వేడుకున్నాము కానీ వారు మమ్మల్ని మభ్యపెడుతూ వచ్చినారు. మా గ్రామం కంటే వెనుక ప్రపోజల్ వచ్చిన గ్రామాలకు పునరావాసం, ప్యాకేజీ కల్పించారు. మాకెందుకు కల్పించలేదని మా బాధలు చూసి మాకు న్యాయం చేయగలరని విన్నవించుకున్నారు.

# రబీ సీజన్‌లో సీఎంఆర్ ధాన్యం దించుకోలేం

**ధాన్యం దించుకోవాలని అధికారుల ఒత్తిడి**
**అధికారుల ఒత్తిడితో దించుకుంటే నష్టాలు తప్పవు**
**గ్రీవెన్స్ లో కలెక్టర్ కు విన్నవించిన రైస్ మిల్లర్లు**




**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 28(జనంసాక్షి)**

రబీ సీజన్లో సీఎంఆర్ ధాన్యం దించు కోలేమని, ఒకవేళ దించుకుంటే పూర్తిస్థా యిలో నష్టపోయే పరిస్థితి ఉందని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో సోమవారం ములుగు గ్రీవెన్స్ లో కలెక్టర్ కు వినతిపత్రం అందజేయజేశారు. రబి సీజన్ కు సంబంధించిన ధాన్యం నుండి కేవలం ఎప్పుడైనా బాయిల్డ్ బియ్యం మాత్రమే ఇచ్చే వాళ్ళం కానీ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పేద ప్రజలకు ఇవ్వాలనే మంచి ఉద్దేశంతో ఈ కాలంలో వచ్చే సన్నధాన్యం నుండి సన్న బియ్యం ఇవ్వాలని మిల్లర్లు కూడా రా రైస్ ఇవ్వాలని నిబంధనలు పెట్టింది. కానీ ఈ కాలంలో వచ్చేటువంటి ఇక్కడ పండించే ప్రతి రైతుకు బాయిల్డ్ బియ్యం అవుతాయి రా రైస్ కావు అని ప్రతి ఒక్కరికి తెలుసు అయినను సివిల్ సప్లై అధికారులు మిల్లర్లపై ఒత్తిడి చేసి దిగుమతి చేసుకొని రా బియ్యం పెట్టాల్సిందే అని ఇబ్బందులకు గురి చేస్తున్న క్రమంలో ఈరోజు ములుగు జిల్లా కలెక్టర్ ని కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ లో జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్క రైస్ మిల్లర్ వచ్చి ఇప్పుడు వచ్చే దాన్యం నుండి రా రైస్ బియ్యం ఇవ్వలేము అని అధికారుల ఒత్తిడి మేరకు ధాన్యం దించుకుంటే పూర్తిగా దివాలా తీసే పరిస్థితి ఉందని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, కార్యదర్శి సహోదరు రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అక్కల రగోతం, సహాయ కార్యదర్శి దేగల భద్రయ్య, వియన్ రెడ్డి మరియు జిల్లాలోని సీనియర్ రైస్ మిల్లర్లు అందరూ పాల్గొన్నారు.

# అన్నివర్గాల్లో ఉత్సాహం నింపిన కేసీఆర్ స్పీచ్

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**మంథని, (జనంసాక్షి)**

తెలంగాణ సాధన కోసం ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించిన రజతోత్సవ సభలో మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ స్పీచ్ ప్రజల్లో ఉత్సాహం నింపిందని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు రజతోత్సవ సభకు ఎన్ని అడ్డంకులు పెట్టిన మంథని నియోజకవర్గం లోని కమాన్ పూర్, రామగిరి, ముత్తారం, మంథని, మల్హార్, కాటారం, మహాముత్తారం, మహదేవ్ పూర్, పలిమేల మండలాల నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆటో డ్రైవర్లు, వివిధ వర్గాలకు చెందిన వారు స్వచ్ఛందంగా తరలివచ్చి సక్సెస్ చేసినందుకు ఆయన ధన్యవాదములు తెలియ జేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలను కార్యకర్తలను అభిమాను లను సభకు తీసుకువెళ్లి సభా సక్సెస్ కు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రజతోత్సవ సభలో కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాటను అర్థం చేసుకోవాలని ఆయన స్ఫూర్తితోనే ముందడుగు వేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.
వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగిన భీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివచ్చిన కార్మికులు కర్షకులు మేధావులు పార్టీ శ్రేణులు అన్ని వర్గాల ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# డిగ్రీ వరకు తెలుగు ప్రధాన భాషగా బోధించాలి

## ప్రముఖ కవి శంకరమంచి శ్యాంప్రసాద్

**పాలకుర్తి, ఏప్రిల్ 28(జనంసాక్షి)**



ఒకటవ తరగతి నుంచి డిగ్రీ వరకు తెలుగును ప్రధాన భాషగా బోధించాలని ప్రముఖ కవి, సాహితీ వేత్త డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో తెలుగు స్థానంలో సంస్కృతాన్ని ప్రవేశపెట్టాలని యోచనను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. బాష పట్ల భక్తితో కాకుండా మార్కుల పట్ల భక్తితో కార్పోరేట్ కళాశాలల్లో సంస్కృతాన్ని బోధిస్తున్నారని అన్నారు. సంస్కృతాన్ని దేవనగరి లిపిలో కాకుండా తెలుగు, ఇంగ్లీష్ బాషలో రాసే సంప్రదాయాన్ని నిలువరించాలన్నారు. తెలుగును తెలుగులో, ఇంగ్లీషు ఇంగ్లీష్, హిందీని హిందీలో రాస్తున్నప్పుడు సంస్కృతాన్ని దేవనగరి లిపిలో కాకుండా ఇతర భాషలలో రాయకూడదన్నారు. విద్యారంగంలో క్రమంగా తెలుగు కనుమరుగైతే భవిష్యత్తులో జాతికి చరిత్రకు, సంస్కృతితికి సాహిత్యానికి స్థానముండదని అన్నారు. ప్రజల వ్యవహార భాషలయినా తెలుగును పటిష్టంగా అమలు పరిచేందుకు తెలుగు పండిత శిక్షణ కళాశాలలను చరిత్రకు,
సంస్కృతికి సాహిత్యానికి స్థానముండదని అన్నారు. ప్రజల వ్యవహార
భాషలయినా తెలుగును పటిష్టంగా అమలు పరిచేందుకు తెలుగు పండిత శిక్షణ కళాశాలలను ప్రాచ్య కళాశాలను పునరుద్ధరించాలన్నారు. ప్రతి ప్రాథమిక స్థాయి పాఠశాలలో తెలుగు బాషోపా ధ్యాయుల నియామకం జరగాలన్నారు.

# హైడ్రాకు అభినందనలు



దారి చూపారంటూ కమిషనర్‌కు సత్కారం

**హైదరాబాద్, ఏప్రిల్ 28 (జనంసాక్షి)**

: 7 కాలనీలకు దారి చూపిన ఘనత హైడ్రాదని ఆయా కాలనీవాసులు అభినందించారు. ప్రధాన రహదారి మూత పడడంతో అంబులెన్సులు, స్కూల్ బస్సులు రాలేని పరిస్థితుల్లో 20 ఏళ్లుగా అవస్థలు పడ్డామని... ఇప్పుడు హైడ్రా చర్యలతో ఉపశమ నం లభించిందని పేర్కొ న్నారు. ఫిర్యాదు చేసిన వెంటనే సమస్యను పరిష్కరి ంచారని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఉన్న హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారిని అభినందించారు. రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ గ్రామంలోని శ్రీ రంగాపురం కాలనీలో 45 అడుగుల ప్రధాన రహదారిపై అడ్డంగా కట్టిన ప్రహరీని హైడ్రా ఈ నెల 19న తొలగించిన విషయం విధితమే. యాపిల్ ఎవెన్యూ, శ్రీరంగాపురం, సాయినాథ్‌కాలనీ, సుందరయ్య కాలనీ, శ్రీ శ్రీనివాస కాలనీ, ఇందిరమ్మ కాలనీ 1, ఇందిరమ్మ కాలనీ 2 నివాసితులు హైడ్రా కమిషనర్‌ను కలసిన
వారిలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందుచూపుతో హైడ్రాను ఏర్పాటు చేసిందని కొనియాడారు. సామాన్యులకు అండగా ఉంటున్న ప్రభుత్వానికి, హైడ్రాకు దన్యవాదాలు తెలిపారు.

# జనగామ తైక్వాండో స్టూడెంట్స్‌కు మెడల్స్

## ఇండో- నేపాల్ ఓపెన్ ఇంటర్నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్

**జనగామ ప్రతినిధి, ఏప్రిల్ 28 (జనంసాక్షి):**



హైదరాబాద్లో నిర్వహించిన ఇండో– నేపాల్ ఓపెన్ ఇంటర్నే షనల్ టైక్వాండో ఛాంపియ న్షిప్లో జనగాం జిల్లాకు చెందిన అబ్బాస్ టైక్వాండో అకాడమీ స్టూడెంట్స్ పాల్గొని మెడల్స్ సాధించారు. ముఖ్యఅతిథిగా 30 టైమ్స్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, టైక్వాండో గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. జనగాం జిల్లా టైక్వాండో గౌరవ అధ్యక్షులు చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లాకు చెందిన టైక్వాండో స్టూడెంట్స్ మెడల్ సాధించినందుకు కంగ్రాట్యులేషన్ తెలియజేశారు. ఇంకా మంచి మెడల్ సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని తెలియజేశారు. మాస్టర్ ఎండి.అబ్బాస్ మాట్లాడుతూ ఓపెన్ ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ లో సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారని, గోల్డ్ మెడల్ గెలుపొందిన విద్యార్థులు: బానోతు సంతోష్, శివాని, రుద్ర. సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులు: మన్విత్, సుప్రియ, వైవిజ్ఞ. బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థులు : దేవాన్ష్, రోహిత్. టైక్వాండో కోచ్లు మెరుగు క్రాంతి, సిహెచ్ అనూష, సిహెచ్ అఖిల, చిన్నాల మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

**-సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్**

**నస్పూర్, ఏప్రిల్ 28, (జనంసాక్షి):**



సింగరేణి ఉద్యోగులకు,వారి కుటుంబ సభ్యులకు వైద్య సిబ్బంది ఎల్లప్పుడు అందుబా టులో ఉండాలని సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ అన్నారు. సోమవారం శ్రీరాంపూర్ ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జిఎం శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. చీఫ్ మెడికల్ అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా శ్రీరాంపూర్ ఏరియా కు వచ్చిన సందర్భంగా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ ని ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఏరియాలో ఉన్న వైద్య సదుపాయాలపై కూలంకషంగా చర్చించారు. అనంతరం చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్కే 8,నస్పూర్ డిస్పెన్సరీలను సందర్శించారు. డిస్పెన్సరీలలో ఉన్న సదుపాయాల గురించి డివై సీఎమ్ఓ డాక్టర్ పి రమేష్ బాబు ని అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలం దృష్ట్యా డిస్పెన్స రీలలో మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సేవల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఫైనాన్స్ బీభత్స,ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి,డీజీఎం పర్సనల్ అరవిందరావు,ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, పర్చేస్ అధికారి చంద్రశేఖర్,డాక్టర్లు వేదవ్యాస్, మురళీధర్, లోకనాథ్ రెడ్డి, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి,ఐఈడిఎస్ఈ కిరణ్ కుమార్, ఎన్విరాన్మెంట్ అధికారి హనుమాన్ గౌడ్,ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్,లా అధికారి ప్రబందిత,ఫారెస్ట్ అధికారి మేఘన తదితరులు పాల్గొన్నారు.

# మాయిశ్చర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

## కొనుగోళ్లలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటాం : కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 28 (జనంసాక్షి)**



: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం గా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమ వారం ధాన్యం కొనుగోలు కేంద్రాల తీరును పర్యవేక్షించేందుకు భువనగిరి మండలం నందనం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోళ్లు సెంటర్, వలిగొండ మండలంలోని సంగెం గ్రామం లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చౌటుప్పల్ మండలం నక్కలగూడెం గ్రామంలో పిఏసిఎస్, పెద్దకొండూరు గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని పరిశీలిస్తూ రైతులతో మాట్లాడారు. వసతుల కల్పనపై రైతులను అడిగి తెలుసుకుంటూ, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలన్నారు. రైతులు అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా ముందస్తుగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు. అధికారులతో మాట్లాడుతూ రైతుల తెచ్చిన ధాన్యాన్ని ప్రతిరోజు తేమశాతాన్ని పరిశీలించి రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. రిజిస్టర్ లో రైతు పేరు ధాన్యం వివరాలు సెల్ నెంబరు తప్పనిసరిగా ఉండి తీరాలన్నారు.

# గ్రేటర్ పరిధిలో పేదలకు 100 గజాల ఇంటి స్థలం కేటాయించాలి : ఆర్ కృష్ణయ్య

**హైదరాబాద్ ఏప్రిల్ 28, (జనంసాక్షి):**



గ్రేటర్ పరిధిలో అర్హులైన పేదలకు వంద గజాల ఇంటి స్థలం కేటాయిం చి, ఇంటి పట్టాలు మంజూరు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇంటిని నిర్మించుకోవడానికి నిధులు మంజూరు చేస్తామని ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో చేర్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకుండా ప్రభుత్వ స్థలాలను అమ్మేందుకు ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలంలోని కాచగాని సింగారం, నట్టిఅన్నారం, ఆర్.కె.నగర్ గ్రామాల్లో 2003 నుంచి 2004 వరకు ఇచ్చిన మూడు వేల పట్టాలకు సర్వే నెంబర్ 68లో వంద గజాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గుడిసెవాసుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాకి రవి అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, ఎమ్మార్పీఎస్ దక్షిణాది రాష్ట్రాల చైర్మన్ బి.ఎన్.రమేశ్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. కాచగాని సింగారం, నట్టి అన్నారం, ఆర్.కె.నగర్ తదితర ప్రాంతాలలో గుడిసె వాసులకు ఇళ్ళ పట్టాలు ఇచ్చి మూడు వేల మందికి ఇళ్ళ స్థలాలు ఇవ్వకుండా మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించకపోవడం దారుణమని మండిపడ్డారు.
వందల కోట్ల రూపాయలకు ప్రభుత్వ స్థలాలను వేలం వేస్తూ అమ్మకానికి పెడుతున్నారని విమర్శించారు. ఇళ్లు లేని పేదలకు పంచాల్సిన ప్రభుత్వ స్థలాలను వేలం వేసి అమ్మే హక్కు ప్రభుత్వానికి ఎక్కడిదని నిలదీశారు. ప్రజా పాలన పేరుతో ప్రభుత్వ భూములను అమ్ముకుంటూ పాలకులు ప్రజలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అర్హులైన గుడిసె వాసులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# పట్టపగలే నాలుగు ఇళ్లలో చోరీ

**హైదరాబాద్ ఏప్రిల్ 28, (జనంసాక్షి):**



నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలు ప్రజలను బెంబేలెత్తిస్తు న్నాయి. గత కొద్దిరోజులుగా నార్సింగి పరిధిలో వరుస దొంగతనాలు జరుగుతు న్నాయి. తాజాగా సోమవారం నాడు బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో హైదర్ షాకోట్ విలేజ్, శాంతినగర్ లో దొంగలు రెచ్చిపోయారు. ఒకేసారి నాలుగు ఇళ్లల్లో చోరీలు చేసి విలువైన ఆభరణాలు సామాగ్రిని ఎత్తుకెళ్లిపోయారు. దీంతో నార్సింగి పరిధిలో ప్రజలు భయాం దోళనకు గురవుతున్నారు. సోమవారం నాడు హైదర్‌షాకోట్, శాంతినగర్‌లో ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలను దొంగలు అపహరిం చుకెళ్లారు. ఆ కాలనీలో నివాసం ఉండే రాజేశ్ ఇటీవల తన కుటుంబసభ్యులతో కలిసి బంధువుల ఇంట్లో పెళ్లికి వెళ్లాడు. అతను ఇవాళ తిరిగొచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. దీంతో కంగారుపడిన రాజేశ్ నార్సింగి పోలీసులను ఆశ్రయించాడు. తన ఇంట్లోని 9.5 తులాల నెక్లెస్, మంగళసూత్రాలు కాజేశారని ఫిర్యాదు చేశారు. కాగా, అప్పటికే దొంగలు చుట్టుపక్కల ఉన్న మరో మూడు ఇండ్లలోనూ చోరీ చేశారు. రాజేశ్ పక్కింట్లో ఉన్న కోమలి ఇంటి తాళాలను పగులగొట్టి బంగారు ఆభరణా లను దోచుకెళ్లారు. ఇక అదే కాలనీలో ఉండే పట్నం రమేష్ ఇంట్లోని తులం బంగారు ఆభరణాలు చోరీ చేయగా, పక్కింట్లో ఉన్న చంద్రారెడ్డి ఇంట్లోని రెండు తులాల బంగారు ఉంగరాలు, రెండు చెవి దిద్దులు, ఓ వెండి గొలుసు చోరీ చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నార్సింగి పరిధిలో ఇలా వరుస దొంగతనాలు జరగడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
29 ఏప్రిల్ 2025

# కందనెల్లిలో అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ



**పెద్దేముల్, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ప్రజా కవి జయరాజ్, ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారీ విగ్రహానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు చీఫ్ విప్ మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,దళిత నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పూలదండలు వేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ సభలో పలువురు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు.దేశానికి రాజ్యాంగాన్ని రచించి దిశా దశ సూచించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.మన దేశానికి భారత రాజ్యాంగాన్ని రచించి అందరికీ దిశా నిర్దేశం చేసినటువంటిమహోన్నతమైనటువంటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,అయితే ఈ సమాజం అంతటి మహోన్నతమైన వ్యక్తిని ఒక వర్గానికి చెందిన వ్యక్తిగా ముద్రిస్తున్నారు, భారతదేశంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అలాగే మన దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో కొనియాడుతున్న వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.ఆరోజులో అణచివేత, చిన్నచూపునకు గురైనా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉన్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొందారన్నారు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని, నిరంతరం జ్ఞానం కోసం శ్రమిస్తూ తాము తక్కువ కాదనే దృక్పధంలో ఉండాలన్నారు. ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఒక వర్గం, కులానికి కాదని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు.అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ అనిఅన్నారు అలాగే ఈరోజు ఈ పరిస్థితుల్లో ఉన్నానంటే ఆయన రాసినటువంటి రాజ్యాంగఫలం ద్వారానే ఇంతటి కీర్తి ప్రతిష్టలు పొందుతున్నానని అలాగే ఈ గ్రామంలోని ప్రజలందరూ రాజ్యాంగ విలువలు కాపాడి రిజర్వేషన్ ఫలాలు పొంది ప్రతి ఒక్కరూ ప్రగతి పథంలో ముందుకు నడవాలని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి యొక్క కీర్తి ప్రతిష్టలు గ్రామ గ్రామాన తెలియపరిచి వారి మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కందనెల్లి అంబేద్కర్ యువజన సంఘం, నాయకులు అలాగే వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ జర్నలిస్టులు స్వచ్ఛందంగా క్రికెట్ నిర్వహించుకోవడం అభినందనీయం



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** విధి నిర్వహణలో జర్నలిస్టుల పాత్ర కత్తి మీద సాము వంటిదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన నివాసంలో రాజేంద్రనగర్ జర్నలిస్ట్స్ క్రికెట్ టోర్నమెంట్ 2025 కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని కలిసి ఆయన చేతుల మీదుగా నూతన డ్రస్సులను ప్రారంభించారు. అలాగే మంగళవారం జరగనున్న రాజేంద్రనగర్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేయాలని ప్రత్యేక ఆహ్వానంగా విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛందంగా జర్నలిస్టులే నిర్వహించుకుంటున్న క్రికెట్ టోర్నమెంట్కు జర్నలిస్టులందరికి ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు తీవ్ర ఒత్తిడి అలసటతో విధులు నిర్వహిస్తూ కుటుంబ సభ్యులకు కూడా సమయం కేటాయించక జీవితంలో ఒడిదుడుకులకు లోనవుతారని, జర్నలిస్టులు ఐక్య మతంగా క్రికెట్ టోర్నమెంటును నిర్వహించుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ కమిటీ అధ్యక్షులు పి. వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పి. సూర్య కిరణ్, కోశాధికారి పి. వెంకటేష్తో పాటు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడే వాల్పోస్టర్ విడుదల



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** మే 1న 139వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను దీక్ష దినంగా జరిపించాలని గండిపేట మండల మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు.మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసు ఇవ్వడంపై మున్సిపల్ వర్కర్స్తో కలిసి వాల్పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. గండిపేట మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మే 1న జరిగే 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను ఒక పండుగల కాకుండా దీక్ష దినంగా జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో రమ.మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## మైనర్లకు బైక్ ఇస్తే పేరెంట్స్పై కేసులు

- లైసెన్స్ లేకుండానే హైస్పీడ్ బైకులు.. పట్టుబడిన 31 మంది మైనర్లు
- వారంలో 266 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు
- ఈ ఏడాది మూడు నెలలలో 243 రోడ్డు ప్రమాదాలు
- 84 మంది మృతి... 686 మందికి తీవ్రమైన గాయాలు
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా పోలీసు యంత్రాంగం స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏడు రోజుల్లో దాదాపు 31 మంది మైనర్ డ్రైవింగ్, 266 డ్రంకన్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులు, వెహికల్ ఓనర్లపై ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోను వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. మైనర్లు యాక్సిడెంట్ చేసి ఎదుటి వ్యక్తి చనిపోతే, అతడికి బైక్ ఇచ్చిన యజమానికి 3 ఏండ్ల జైలు శిక్ష, జరిమానా తప్పదని హెచ్చరించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వెహికల్స్ నడిపితే ఉపేక్షించే ప్రసక్తి లేదని, లైసెన్సు లేనివారికి వాహనాలు ఇవ్వవద్దని యజమానులకు సూచించారు. మైనర్లు బైకులు నడిపి దొరికితే న్యాయస్థానంలో శిక్ష / జరిమానా తప్పదని అన్నారు. మైనర్లకు వాహనాలిచ్చే తల్లిదండ్రులపై సైతం కేసులు నమోదు చేస్తామని, మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి వుంటుందని పెర్కొన్నారు. ముఖ్యంగా లక్షలు ఖర్చుచేసి కొనుగోలు చేస్తున్న యువత దానిని నడపడానికి అవసరమైన డ్రైవింగ్ లైసెన్స్ మాత్రం తీసుకోవడం లేదని, హై స్పీడుతో బైకులు నడుతున్నవారిలో మైనర్లే అధికం వున్నారని, ఉత్సాహంగా పరుగులు పెట్టే క్రమంలో యాక్సిడెంట్లకు కారణమవుతున్నారని, ఇలాంటి విషయాల్లో పిల్లలకు మంచిచెడు చెప్పాల్సిన భాధ్యత తల్లిదండ్రులపై వుందని అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని అన్నారు. ఈ ఏడాది మూడు నెలలలో 243 రోడ్డు ప్రమాదాలు జరిగితే ..84 మంది మృతి చెందారని,మరో 686 మందికి తీవ్రమైన గాయాలు అయ్యాయని పెర్కొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

- నిషేధిత గంజాయిపై ఉక్కుపాదం
- విలేకరుల సమావేశంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్



**మంథని, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** ప్రభుత్వ నిషేధిత గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు గోదావరిఖని ఏసీపి మడత రమేష్ తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ శివారులోని రాజేందర్ నగర వద్ద ముగ్గురు వ్యక్తులు రెండు కిలోల గంజాయి తరలింపుకు సిద్ధంగా ఉన్న వారిని పక్క సమాచారం మేరకు కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ దాడి చేసి పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని చింతూరు మండల కేంద్రం చెందిన సవలం మల్లేష్ జగిత్యాల జిల్లా గుడిసెలపేట చెందిన అలక సందీప్, మద్దెల హరీష్ లు ద్విచక్ర వాహనంపై రెండు కిలోల గంజాయిని ఓపెన్ ప్లాట్స్ వద్ద తరలించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో పక్క సమాచారంతో ఎస్సై కొట్టే ప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి ముగ్గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద రెండు కిలోల గంజాయి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు. అలాగే తమ తల్లిదండ్రులు పిల్లలను గంజాయికి మత్తుకు బానిస కాకుండా చూసుకునే బాధ్యత వారి కుటుంబ సభ్యులపై ఉందని ఏసీపి రమేష్ అన్నారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో నిషేధిత గంజాయి పై ఉక్కు పాదం మోపడం జరుగుతోందని ఎప్పటికప్పుడు బస్టాండ్లలో రైల్వేస్టేషన్లో నిఘా పెట్టి అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేయడం జరుగుతుందని ఎసిపి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి అమ్మితే తమకు సమాచారం ఇస్తే తమ పేర్లను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాద్ రావు, కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, ఏఎస్సై బాలాజీ నాయక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## దమ్మపేట పోలీస్ స్టేషన్ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**దమ్మపేట, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** దమ్మపేట పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. కోడిపందాలు, పేకాట, బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా మండల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ నాగరాజు రెడ్డి,దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## భూ భారతితో రైతులకు మేలు

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**శంషాబాద్, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** శంషాబాద్ మండలం కాచ్లేగూడ .గ్రామంలోని ఎమ్ఎమ్ గార్డెన్లో తెలంగాణ భూ భారతి ఆర్ ఓ ఆర్ కొత్త చట్టంపై రైతులకు అవగాహన సదస్సును ఆర్డిఓ వెంకట్ రెడ్డి, ఎమ్మార్వో రవీందర్ దత్, సోమవారం నిర్వహించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భూభారతి చట్టంపై రైతులకు మేలు జరుగుతుంది పెండింగ్లో ఉన్న భూ సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయి. భూ భారతి చట్టం ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ ఓ ఆర్ చట్టం రైతులకు ప్రజలకు మేలు జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మునీ, రెవెన్యూ మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరటి రాజు, ప్రభు సాగర్, శేఖర్ యాదవ్, సత్తయ్య, గ్రామ రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**వీణవంక, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** వీణవంక మండలంలోని చల్లూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం రోజున సందర్శించారు.ఆరోగ్య కేంద్రంలో ఓపి రికార్డును తనిఖీ చేశారు.వచ్చిన అటువంటి రోగులతో మాట్లాడి ఆస్పత్రికి వచ్చిన కారణాన్ని తెలుసుకున్నారు.ఫిమేల్ వార్డు సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న గర్భిణీతో మాట్లాడారు. సాధారణ ప్రసవం గురించి అవగాహన కల్పించారు.గర్భిణీ ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల ఆధార్, ఫోన్ నెంబర్ సేకరించి ఆయుష్మాన్ భారత్ లో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని అన్నారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మాత్రలు నిరంతరం అందుబాటులో ఉంచాలని అన్నారు.మహిళలకు మల్టీ విటమిన్ టాబ్లెట్లు,క్యాల్షియం ఐరన్ మాత్రలు ఇవ్వాలని సూచించారు.టెలివిజన్లో అవగాహన కార్యక్రమాలు ప్రదర్శించాలని సూచించారు.కలెక్టర్ పమేలా సత్పతి వారి వెంట పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ సుచిత్ర తోపాటు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

- భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత..
- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటు
- మనిషికి ఆధార్ కార్డు లాగానే భూమికి భూధార్..




**అశ్వరావుపేట/దమ్మపేట, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** అశ్వరావుపేట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ నందు నూతన రెవెన్యూ చట్టం భూభారతి పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి,స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,ఆర్డీవో డి మధు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భూమి హక్కులను రక్షించడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని తెలంగాణ భూభారతి చట్టం ద్వార భూమి రిజిస్ట్రేషన్ రికార్డుల నిర్వహణను పూర్తిగా పారదర్శకంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనానికి అనుగుణంగా తీర్చిదిద్దామన్నారు.ఇకపై భూవివాదాలకు స్థానం లేకుండా భద్రమైన భూమి హక్కులు అందరికీ కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరం దమ్మపేట మండలం మల్లారం రైతు వేదిక నందు భూభారతి కార్యక్రమంపై స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించి,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన రెవెన్యూ చట్టంలోని అంశాలపై వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల స్థాయి అధికారులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

- రైతులకు శాశ్వత భూ సమస్యల పరిష్కారానికై భూభారతి చట్టం
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**హుజూర్నగర్, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** ధరణిలో భూ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో రోజులు ఎదురు చూడాల్సి వచ్చిందని, రైతుల సందేహాలను నివృత్తికి రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమలు పరిచారని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ నందు రైతులకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తెజస్ మాట్లాడుతూ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని వాటి నియమాలను కూడా తెలిపిందని ఈ విధానం ద్వారా సులువుగా భూ సమస్యల పరిష్కార మార్గం చూపేలా భూభారతి చట్టం ఉందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికె నాలుగు జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి భూభారతి చట్టాన్ని అమలు చేస్తూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూభారతిచట్టంపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికె ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. భుములకు సంబంధించిన ప్రతి సమస్యను భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి కమతానికి భూధార్ కార్డును కేటాయించి దీనిలో హద్దులుతో కూడిన మ్యాప్ పొందుపరిచనున్నట్లు తెలిపారు. అలాగే భవతి చేసేటప్పుడు కుటుంబంలోని ప్రతి ఒక్కరికి నోటీసులు ఇచ్చి ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గతంలో జరిగిన కమిటేషన్ల పై అప్పీల్ చేసుకునేందుకు ధరణిలో అవకాశం లేదని కానీ భూభారతిలో ముటేషన్ల పై అభ్యంతరాలు ఉంటే రెండు అంచెలుగా అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కల్పించిందని అన్నారు. త్వరలో జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకుని పరిశీలించిన పిదప జిల్లాలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు తీసుకొని అక్కడికక్కడే కొన్ని సమస్యలు పరిష్కారం చేసి మిగిలిన వాటిని భూభారత్ ద్వారా పరిష్కరించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. భూభారత్ చట్టంపై రెవెన్యూ అధికారులకు శిక్షణ ఇచ్చి పూర్తిగా అవగాహన కల్పించామన్నారు. ముందుగా ఆర్డిఓ శ్రీనివాసులు భూభారతిలోని ఒక్కొక్క అంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు వివరించారు. అనంతరం తెలంగాణ గీతంతో కార్యక్రమం ప్రారంభించారు. సమావేశం పూర్తి అయిన తరువాత రైతులు తమ సమస్యలను తెలిపే నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేశ్ముఖ రాధికఅరుణ్ కుమార్, డిసిసిబి డైరెక్టర్ డి. వెంకటేశ్వర్లు, డిఎఒ రాజేందర్ రెడ్డి, ఏడిఏ రవి, ఇన్చార్జి తాసిల్దార్ నాగేందర్, ఎంపీడీవో లావణ్య, పిఎసిఎస్ చైర్మన్లు శౌర రెడ్డి, జి నాగేందర్, గోపాలరావు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.




## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 4.15 | ₹ 4.17 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 89,400 (22 క్యారెట్లు) | ₹ 97,530 (24 క్యారెట్లు) |
|---|---|

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,11,000

## వడ్డీ రేట్ల తగ్గింపు..
# లాభామా? నష్టమా?

న్యూఢిల్లీ:భారతీయ బ్యాంకులు ఇటీవల పొదుపు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించాయి. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించడంతో ఈమేరకు బ్యాంకులు కూడా కీలక వడ్డీ రేట్లను కుదించాయి .ప్రపంచ ఉద్రిక్తతలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఆర్థిక అనిశ్చితుల మధ్య వృద్ధిని ఉత్తేజపరచడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే వడ్డీ రేట్ల తగ్గింపు వల్ల ప్రయోజనాలు ఉన్నప్పటికీ, ఆర్థిక వ్యవస్థలోని కొన్ని అంశాలపై ప్రతికూల ప్రభావం కూడా ఉన్నట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.తక్కువ వడ్డీ రేట్లు వ్యక్తులు, వ్యాపారాలకు రుణాలు చౌకగా అందేలా చేస్తాయి. ఇది మౌలిక సదుపాయాలు, తయారీ, ఇతర రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది. ఉద్యోగాల సృష్టికి ఊతం ఇస్తుంది. ఆర్థిక విస్తరణకు దారితీస్తుంది. తగ్గిన రుణ ఈఎం ఐలు డిస్పోజబుల్ ఆదాయాన్ని(నెలవారీ ఖర్చులు పోను మిగిలిన డబ్బు) పెంచుతాయి. వినియోగదారుల వ్యయాన్ని అధికం చేస్తాయి.మరోవైపు పొదుపు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు తగ్గుతుండడంతో సంప్రదాయ పొదుపు తగ్గిపోతుంది. దాంతో ఖాతాదారులు మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్ లేదా రియల్ ఎస్టేట్ వంటి ప్రత్యామ్నాయ పెట్టుబడులవైపు మొగ్గు చూపే అవకాశం ఉంటుంది.

# పెట్టుబడికి ప్రాథమిక సూత్రం.. రిస్క్..

**మీరు అనుకున్నంత స్థాయిలో రిస్కులను ఎదుర్కొనేంత సన్నద్ధత మీకు లేదేమోనని.ఇదిగో, పెట్టుబడులకు కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. చాలా మంది ఇన్వెస్టర్లకు తాము చాలా రిస్కు తీసుకోగలమనో లేదా ఒక మోస్తరుగా తీసుకోగలమనో తమ తమ రిస్కు సామర్థ్యాల విషయంలో ఒక భావన ఉంటుంది. కానీ వాస్తవ ప్రపంచంలో పరిస్థితులు వేరుగా ఉంటాయి. ఈ ధీమాను విపరీతంగా పరీక్షిస్తాయి.**

మీరో రోడ్ ట్రిప్‌కు బైల్దేరారు. కారు విండోలు కిందికి దించి, స్వేచ్ఛగా, ఝామ్మంటూ, జోరుగా దూసుకెళ్తున్నారు. దారిలో ఏ అడ్డంకి వచ్చినా దాటేయగలను అనే ఆత్మవిశ్వాసంతో వెళ్తున్నారు.కానీ, ఇంతలోనే వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. కుండపోతగా వాన మొదలైంది. ముందేమీ సరిగ్గా కనిపించడం లేదు. కారు పట్టు తప్పిపోతోంది. అప్పటిదాకా థ్రిల్లింగ్ అనిపించిన జర్నీ కాస్తా, ఒక్కసారిగా గందరగోళంగా మారిపోయింది. అప్పుడు అనిపిస్తుంది. మీరు అనుకున్నంత స్థాయిలో రిస్కులను ఎదుర్కొనేంత సన్నద్ధత మీకు లేదేమోనని.ఇదిగో, పెట్టుబడులకు కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. చాలా మంది ఇన్వెస్టర్లకు తాము చాలా రిస్కు తీసుకోగలమనో లేదా ఒక మోస్తరుగా తీసుకోగలమనో తమ తమ రిస్కు సామర్థ్యాల విషయంలో ఒక భావన ఉంటుంది. కానీ వాస్తవ ప్రపంచంలో పరిస్థితులు వేరుగా ఉంటాయి. ఈ ధీమాను విపరీతంగా పరీక్షిస్తాయి. మార్కెట్లో ఒడిదుడుకులను ఆచరణలో ఎదుర్కొనడమనేది థియరీలో చెప్పినంత సులువైన వ్యవహారం కాదు. ఇలా, మనకు ఉన్నాయనుకునే రిస్కు సామర్థ్యాలకు, వాస్తవంగా ఉన్న సామర్థ్యాలకు మధ్య వైరుధ్యం నెలకొన్నప్పుడు, భావోద్వేగాలకు లోనై, నిర్ణయాలు తీసుకుంటాం.కంగారుపడిపోయి, ముందుగానే తప్పుకుంటాం లేదా సామర్థ్యానికి మించి మరింత రిస్కు తీసుకుంటాం. ఊహించుకుంటున్న సామర్థ్యాలకు, వాస్తవ సామర్థ్యాలకు మధ్య వ్యత్యాసాన్ని ముందుగానే గుర్తించి, క్రియాశీలకంగా చక్కదిద్దుకుంటే సంపద సృష్టికి దోహదపడుతుంది. లేకపోతే సంపద నాశనానికి దారితీస్తుంది. మరికొందరు ఇన్వెస్టర్లు, మరింత ఎక్కువగా రిస్కులు తీసుకోగలిగినప్పటికీ, తమకు అంత సామర్థ్యం లేదని భావిస్తుంటారు. ఇలా మరీ మెతక వైఖరి వల్ల వృద్ధి అవకాశాలను కోల్పోతుంటారు.రిస్కు సామర్థ్యం అనేది ఆర్థిక లక్ష్యాలు, పెట్టుబడుల వ్యవధి, వ్యక్తిత్వాన్ని బట్టి ఇన్వెస్టరు ఏ స్థాయిలో రిస్కును తీసుకోగలుగుతారనేది చూచాయగా తెలియజేస్తుంది. ఇక రిస్క్ సహనశీలత అనేది, మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నప్పుడు ఇన్వెస్టరు వాస్తవంగా – ఇటు భావోద్వేగాలపరంగా అటు ఆర్థికంగా – ఎంత వరకు రిస్కు తీసుకుంటారనేది తెలియజేస్తుంది. ఉదాహరణకు ఈక్విటీల విషయంలో తాను ఎంతైనా రిస్కు తీసుకోగలనని ఓ ఇన్వెస్టరు అనుకోవచ్చు. కానీ మార్కెట్లు పతనమవుతున్నప్పుడు కంగారుపడిపోయి, అమ్మేయొచ్చు. అంటే, తాము రిస్కుల విషయంలో ముందుగా ఊహించుకున్న దానికన్నా సహనశీలత చాలా తక్కువగా ఉందని అర్థం. ఇలా ఊహించుకునే దానికి, వాస్తవానికి మధ్య ఉండే వ్యత్యాసం




వల్ల భావోద్వేగాలకు లోనై నిర్ణయాలు తీసుకోవడంతో ఆర్థిక ప్రణాళికలు తల్లకిందులవుతాయి. మనం ఊహించుకునే రిస్కు సామర్థ్యాలకు, వాస్తవ పరిస్థితికి మధ్య వ్యత్యాసాలకు చాలా కారణాలే ఉంటాయి:మార్కెట్ పరిస్థితులు: బుల్ మార్కెట్లు మనకు ఆత్మవిశ్వాసం ఉన్నట్లు భ్రమింపచేస్తాయి. మరోవైపు, మార్కెట్లు పతనమైనప్పుడు తీవ్రమైన భయం వేస్తుంది. దీంతో ఇన్వెస్టర్లు, ముందూ వెనుకా ఆలోచించకుండా తమ రిస్కు సామర్థ్యాలను పక్కనపెట్టి అప్పటికప్పుడు నిర్ణయాలు తీసేసుకుంటూ ఉంటారు.

### అనుభవం

మొదటిసారిగా ఇన్వెస్ట్ చేస్తున్నవారు, మార్కెట్ల పతనాన్ని తొలిసారి చవిచూసే వరకు తాము ఎలాంటి రిస్కులనైనా ఎదుర్కొనగలమనే భావనలో ఉండొచ్చు. కానీ అనుభవజ్ఞులైన ఇన్వెస్టర్లకు మాత్రమే వాస్తవిక దృక్కోణం ఉంటుంది. భావోద్వేగాలపరమైన పక్షపాత ధోరణులు: నష్టాన్ని అస్సలు ఇష్టపడకపోయే ధోరణి ఉంటే, లాభాలు ఎంత వచ్చినా గానీ కాస్తంత నష్టం వస్తే చాలా కష్టంగా అనిపించేలా చేస్తుంది. అలాగే, ఇటీవలి కాలంలో కనిపించిన ధోరణుల వైపు మొగ్గు చూపే ఆలోచన విధానం ఉంటే, మార్కెట్లు స్వల్పకాలిక ఒడిదుడుకులకు లోనైనా ఇన్వెస్టర్లు భావోద్వేగంతో నిర్ణయాలు తీసుకునే పరిస్థితి తలెత్తుతుంది. గుంపును అనుసరించి ముందుకెళ్లే ధోరణి, ఇన్వెస్టర్లు తమకు అనువు కాని రిస్కులను తీసుకునేలా ప్రేరేపిస్తుంది. జీవితంలో మార్పులు: యువ ప్రొఫెషనల్స్‌కు కాస్తంత రిస్కులు తీసుకునే సామర్థ్యాలు ఎక్కువే ఉండొచ్చు. కానీ పెళ్లి, పిల్లలు, రిటైర్మెంట్‌కు దగ్గరవుతుండటంలాంటి పరిస్థితుల కారణంగా ప్రాధాన్యతలు మారొచ్చు. దానికి అనుగుణంగానే రిస్క్ సామర్థ్యాలూ మారొచ్చు. పెట్టుబడులు మొదలెట్టినప్పుడు తమకు బోలెడంత సమయం ఉందని ఇన్వెస్టర్లు భావిస్తుంటారు. కానీ స్వల్పకాలికంగా నష్టాలు ఎదురైనప్పుడు, అసలు సమయమే లేదనే రీతిలో తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటూ ఉంటారు.

### సామర్థ్యాలకు తగ్గట్లుగా పెట్టుబడులు..

ఇన్వెస్టర్లు తమ వాస్తవిక రిస్కు సామర్థ్యాల గురించి అర్థం చేసుకున్న తర్వాత, తదనుగుణంగా పోర్ట్‌ఫోలియోను సరి చేసుకోవడం చాలా కీలకం. ఈక్విటీలు, ఫిక్స్‌డ్ ఇన్‌కం, ప్రత్యామ్నాయ పెట్టుబడి సాధనాలతో పోర్ట్‌ఫోలియోలో వైవిధ్యాన్ని పాటిస్తే, రిస్కులను సమర్థంగా ఎదుర్కొనేందుకు వీలవుతుంది. పెట్టుబడులను దీర్ఘకాలికంగా కొనసాగించడం ద్వారా ఒడిదుడుకులను ఎదుర్కొనేందుకు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు (సిప్) ఉపయోగపడతాయి. జీవితంలోని దశలు, మార్కెట్ పరిస్థితులను బట్టి రిస్క్ సామర్థ్యాలు మారిపోతుంటాయి కాబట్టి, మధ్యమధ్యలో పోర్ట్‌ఫోలియోను సమీక్షించుకుంటూ ఉండాలి. క్రమం తప్పకుండా రీబ్యాలెన్స్ చేసుకుంటూ ఉంటే రిస్కులకు తగ్గట్లుగా మెరుగైన రాబడులను పొందేందుకు సాధ్యపడుతుంది. ప్రొఫెషనల్ సలహాలను తీసుకుంటే మనకు అనువైన వ్యూహాలను అమలు చేసేందుకు వీలవుతుంది. పెట్టుబడులు విజయవంతం కావాలంటే మనపై మనకు అవగాహన ఉండటం ముఖ్యం. తప్పుగా అంచనా వేసుకుంటే, భావోద్వేగాలపరమైన నిర్ణయాలతో అంతిమంగా ఆర్థిక ప్రణాళికలు పట్టాలు తప్పుతాయి. క్రమం తప్పకుండా సమీక్షించుకుంటూ ఉండటం, క్రమశిక్షణతో పెట్టుబడులు, సమతుల్యమైన వ్యూహాలు వంటి అంశాలు లక్ష్యాల సాధన దిశగా ముందుకెళ్లేందుకు ఉపయోగపడతాయి.

### ఎలా గుర్తించాలి..

వాస్తవిక రిస్క్ సామర్థ్యాలను అర్థం చేసుకోవాలంటే గతంలో చేసిన పెట్టుబడుల ధోరణులను ఒకసారి విశ్లేషించుకోవాలి. మార్కెట్లు పతనమైనప్పుడు కూడా పెట్టుబడులను కొనసాగించారా లేదా కంగారు పడిపోయి, నిష్క్రమించారా? అనే అంశాన్ని పరిశీలించుకోవాలి. ఆదాయ స్థిరత్వం, పెట్టుబడుల కాలవ్యవధి, ఒడిదుడుకుల విషయంలో భావోద్వేగాలపరమైన స్పందన తదితర అంశాలను పరిగణనలోకి తీసుకునే రిస్క్ ప్రొఫైలింగ్ సాధనాలు ఇందులో కాస్త సహాయపడగలవు. ఇక అసెట్లకు జరిపే కేటాయింపులు కూడా మనం ఎంతవరకు రిస్కులను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉంటామనే విషయాన్ని తెలియజేస్తుంది.ఉదాహరణకు పెట్టుబడుల విషయంలో చాలా దూకుడుగా, చురుగ్గా ఉంటాననుకునే వ్యక్తి ఎక్కువగా ఫిక్సిడ్ ఇన్‌కం అసెట్స్‌వైపే మొగ్గు చూపుతున్నారంటే, తాము ఊహించుకుంటున్న దానికన్నా వారి రిస్క్ సామర్థ్యాలు తక్కువగా ఉన్నట్లు భావించవచ్చు.



# గోల్డ్ డౌన్..

## నగల బంగారం రూ.90 వేల దిగువకు..

దేశంలో భారీగా పెరిగి తారాస్థాయికి చేరిన బంగారం ధరలు దిగివస్తున్నాయి. వరుసగా ఆరో రోజూ తగ్గుముఖం పట్టాయి. నేడు (ఏప్రిల్ 28) పసిడి ధరలు భారీగా తగ్గాయి.ఇటీవల మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ.లక్ష దిగువకు వచ్చేసిన సంగతి తెలిసిందే. అలాగే ఈరోజు తగ్గుదలతో 22 క్యారెట్ల నగల బంగారం రూ.90 వేల దిగువకు వచ్చేసింది.అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు, డాలర్‌తో రూపాయి మారకం రేటు, స్థానిక డిమాండ్ వంటి అంశాలు భారత్‌లో పసిడి ధరలపై ప్రభావం చూపుతున్నాయి. ఏప్రిల్ 28 నాటికి దేశంలోని ప్రధాన నగరాల్లో 24 క్యారెట్, 22 క్యారెట్ బంగారం ధరలు ఈ విధంగా ఉన్నాయి..

**ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాల్లో..**

- 24 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.97,530
- 22 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.89,400

హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో బంగారం ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ, స్థానిక జ్యువెలరీ షాపుల్లో మేకింగ్ ఛార్జీలు,జీఎస్టీ కారణంగా కొంత వ్యత్యాసం కనిపిస్తుంది. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు వరుసగా రూ.680, రూ.620 చొప్పున తగ్గాయి.

**చెన్నైలో..**

- 24 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.97,530
- 22 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.89,400

చెన్నైలో బంగారం ధరలు ఇతర నగరాలతో పోలిస్తే కొంచెం ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ పోర్ట్ సౌకర్యాలు, డిమాండ్ ఈ ధరలను ప్రభావితం చేస్తున్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు వరుసగా రూ.680, రూ.620 చొప్పున తగ్గాయి.

**ఢిల్లీలో..**

- 24 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.97,680
- 22 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.89,550

ఢిల్లీలో బంగారం ధరలు రవాణా ఖర్చులు, స్థానిక ట్యాక్స్‌ల కారణంగా కొంత ఎక్కువగా ఉన్నాయి. అయితే ఈ నగరంలో బంగారం కొనుగోలుదారులు హాల్‌మార్క్ ఆభరణాలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు వరుసగా రూ.630, రూ.620 చొప్పున తగ్గాయి.



## భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు..
# దాయాదితో టచ్‌లోకి చైనా

**ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ, పాక్ మంత్రితో మంతనాలు**

**ఇస్లామాబాద్:** పహల్గాం ఉగ్రదాడి ఘటన భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలను పెంచింది. ఇందులో భాగంగా పాకిస్తాన్ విషయంలో భారత్ పలు చర్యలు చేపట్టింది.ఈ నేపథ్యంలో పొరుగు దేశం చైనా ఆచితూచి అడుగులు వేస్తోంది. తాజాగా ప్రస్తుత పరిస్థితుల్లో భారత్- పాకిస్థాన్‌లు సంయమనం పాటించాలని చైనా భావిస్తోంది అంటూ ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి చెప్పుకొచ్చారు.తాజాగా చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ, పాకిస్తాన్ విదేశాంగ మంత్రితో మాట్లాడారు. ఈ క్రమంలో వాంగ్ యీ మాట్లాడుతూ..'పాకిస్తాన్, భారత్ మధ్య పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాం. ఉగ్రదాడిపై నిష్పక్షపాత దర్యాప్తునకు మద్దతు ఇస్తాం. ప్రస్తుత పరిస్థితుల్లో రెండు దేశాలు సంయమనం పాటించాలని బీజింగ్ భావిస్తోంది. పరస్పరం ముందుకు సాగాలని, ఉద్రిక్తతలను తగ్గించేందుకు కృషి చేయాలని ఆశిస్తోంది' అని చెప్పినట్లు చైనా మీడియా ఓ ప్రకటనలో పేర్కొంది. ఉగ్రవాదంపై పోరాటం అన్ని దేశాల ఉమ్మడి బాధ్యత అని స్పష్టం చేసినట్లు వెల్లడించింది.ఇదిలా ఉండగా.. పహల్గాం ఉగ్రదాడి దర్యాప్తు వ్యవహారంలో రష్యా, చైనాలు జోక్యం చేసుకోవాలని పాకిస్థాన్ కోరుకుంటున్నట్లు కథనాలు వెలువడ్డాయి. 'ఈ ఘటన దర్యాప్తు విషయంలో రష్యా, చైనా లేదా పశ్చిమ దేశాలు సానుకూల పాత్ర పోషించగలవు. భారత్, మోదీ అబద్ధం చెబుతున్నారా? లేదా.. పాకిస్తాన్ నిజం చెబుతుందా? అనేది వెలికితీసేందుకు దర్యాప్తు బృందాన్ని కూడా ఏర్పాటు చేయవచ్చు' అని కథనాలు వెలువడ్డాయి. మరోవైపు.. పహల్గాంలో ఉగ్ర దాడిని అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాశ్ పటేల్ ఖండించారు. ఈ విషయంలో భారత్‌కు పూర్తి మద్దతుగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఉగ్రవాదం నుంచి ప్రపంచం ఎదుర్కొంటున్న బెదిరింపులను ఈ దాడి గుర్తు చేసిందని పేర్కొన్నారు. దాడి అనంతరం భద్రతా దళాలు స్పందించిన తీరును ప్రశంసించారు. 'కశ్మీర్‌లో ఇటీవల జరిగిన దాడిలో మరణించిన వారికి ఎఫ్‌బీఐ సంతాపం తెలుపుతోంది.

## భారత్‌లో చిన్న టపాసు పేలినా
# పాక్‌నే నిందిస్తున్నారు

- కాశ్మీర్‌లో అంతమంది సైన్యమున్న ప్రజలకు రక్షణ కల్పించలేకపోయారు
- అంటే మీరంతా పనికిరాని వాళ్లనేగా అర్థం
- దమ్ముంటే ఆధారాలతో నిరూపించండి
- షాహిద్ అఫ్రిది వివాదాస్పద వ్యాఖ్యలు



**జనంసాక్షి:**పాకిస్తాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత ఆర్మీని కించపరిచే విధంగా మాట్లాడాడు.తమ సైన్యం వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు భారత్ పాకిస్తాన్‌పై నిందలు వేస్తోందని ఆరోపించాడు. భారత్‌లో చిన్న టపాసు పేలినా పాక్‌నే నిందిస్తున్నారని.. దమ్ముంటే ఆధారాలతో నిరూపించాలంటూ ఓ షోలో అఫ్రిది అతి చేశాడు. కాగా అందమైన కశ్మీరంలో ఉగ్రవాదులు ఇటీవల కల్లోలం సృష్టించిన విషయం విదితమే. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో గల ప్రశాంత బైసరన్ లోయలో కాల్పులకు తెగబడి.. 26 మంది పర్యాటకులను చంపేశారు.ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌కు భారత్ గట్టి షాకులు ఇచ్చింది. సింధు జలాల ఒప్పందం సహా పలు విషయాల్లో పాక్‌ను కోలుకోలేని దెబ్బకొట్టేలా ముందుకు సాగుతోంది. ఆ దేశ ట్విటర్, సినిమాలపై నిషేధం విధించింది. అంతేకాదు.. తాజాగా పాక్‌కు చెందిన 16 యూట్యూబ్ చానెళ్లను బ్యాన్ చేసింది. ఈ క్రమంలో షాహిద్ అఫ్రిది స్పందిస్తూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. "భారత్‌లో చిన్న పటాకా పేలినా వాళ్లు పాకిస్తాన్‌నే నిందిస్తారు. కశ్మీర్‌లో 8 లక్షల మందితో కూడిన పటిష్టమైన సైన్యం ఉంది. అయినా సరే ఇదెలా జరిగింది?.. మీరంతా పనికిరాని వాళ్లనేగా దీని అర్థం.ప్రజలకు కనీస భద్రత కల్పించడం కూడా మీకు చేతకావడం లేదు. ఘటన జరిగిన గంటలోపే మీడియా మొత్తం బాలీవుడ్ వైపే గురిపెట్టింది. వారి మాట తీరు నాకు ఆశ్చర్యం కలిగించింది.తమకు తాము విద్యావంతులమని చెప్పుకొంటారు. కానీ వారి ఆలోచనా విధానం ఇంత వరకే పరిమితం. ఇండియాలో ఇద్దరు టాప్ క్రికెటర్లు ఉన్నారు. భారత క్రికెట్‌కు అంబాసిడర్లుగా కొనసాగారు. కానీ వాళ్లు కూడా నేరుగా పాకిస్తాన్ వైపే వేలు చూపిస్తూ నిందిస్తున్నారు. దమ్ముంటే ఆధారాలతో నిరూపించాలి" అని షాహిద్ అఫ్రిది రెచ్చగొట్టే విధంగా మాట్లాడాడు.ఇదిలా ఉంటే.. పాక్ మాజీ స్పిన్నర్ డానిష్ కనేరియా మాత్రం పహల్గామ్ ఘటన నేపథ్యంలో తమ దేశ నాయకత్వ తీరుపై మండిపడ్డాడు. ఉగ్రదాడిని వెంటనే ఖండించకపోవడం అనుమానాలకు తావిచ్చిందని పేర్కొన్నాడు.ఇక పాక్ ఉప ప్రధాని ఉగ్రవాదులను స్వాతంత్ర్య సమరయోధులతో పోల్చడాన్ని తీవ్రంగా తప్పుబట్టాడు. డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ తన వ్యాఖ్యల ద్వారా ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నది తామేనని నేరుగానే అంగీకరించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు.ఇక పహల్గామ్ ఉగ్రదాడిని భారత క్రీడాలోకం ముక్తకంఠంతో ఖండించిన విషయం తెలిసిందే. టీమిండియా దిగ్గజ క్రికెటర్లు సచిన్ టెండుల్కర్, విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ తదితరులు బాధితులకు, వారి కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అదే విధంగా.. మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. పాక్ క్రికెట్‌తో సంబంధాలన్నీ తెంచుకోవాలని బీసీసీఐకి సూచించాడు. ప్రతి ఏడాది ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం ఉగ్రవాదులకు అలవాటై పోయిందని.. ప్రభుత్వం కఠిన చర్యలతో ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టేయాలని కోరాడు.

# గడువు దాటితే మూల్యం తప్పదు

**– మూడేళ్ల జైలు, రూ.3 లక్షల జరిమానా**

**జనంసాక్షి:**జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఇప్పటికే సంబంధాలు దెబ్బతిన్నాయి.'మినీ స్విట్జర్లాండ్' లాంటి పహల్గామ్‌లో ఏప్రిల్ 22న 26 మందిని దారుణంగా కాల్చి చంపిన ఘటన తరువాత కేంద్రం చాలా సీరియస్‌గా స్పందిస్తోంది. ముఖ్యంగా అట్టారి-వాఘా సరిహద్దు మూసివేత, పాకిస్తానీల వీసాల రద్దుతో సహా అనేక ఆంక్షలను భారత ప్రభుత్వం విధించింది. దాదాపు అన్ని రకాల వీసాలను రద్దు చేసి 72 గంటల్లోగా స్వదేశానికి వెళ్లిపోవాలంటూ గడువు విధించింది. లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు దేశాన్ని వీడకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. లేకపోతే అరెస్టు చేసి, విచారణకు ఆదేశించవచ్చు ,3 సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా గరిష్టంగా రూ.3 లక్షల జరిమానా లేదా రెండూ విధించవచ్చు.

# క్రిమియాపై జెలెన్‌స్కీ మనసుమార్చుకుంటాడు: ట్రంప్

**వాషింగ్టన్(జనంసాక్షి):**ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ముగింపు పలకాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆకాంక్షిస్తున్నారు. ఈ చర్చల నేపథ్యంలో రష్యా స్వాధీనంలో ఉన్న క్రిమియా అంశంపై ఇటీవల తీవ్రస్థాయిలో చర్చలు జరుగుతున్నాయి.ఈ ద్వీపంపై ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతి ఒప్పందంలో భాగంగా క్రిమియాను రష్యాకు ఇచ్చేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియల నేపథ్యంలో జెలెన్‌స్కీ, ట్రంప్‌లు భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ భేటీపై ట్రంప్ మాట్లాడుతూ.. సమావేశం సానుకూలంగా జరిగిందన్నారు. క్రిమియా అంశాన్ని చాలా క్లుప్తంగా చర్చించినట్లు తెలిపారు.

# జాతీయం అంతర్జాతీయం

## ఈ-అంబులెన్స్‌ల తయారీలో మరింత జాప్యం



**జనంసాక్షి:**ఎలక్ట్రిక్ మొబిలిటీని ప్రోత్సహించడానికి ఉద్దేశించిన ప్రధానమంత్రి ఎలక్ట్రిక్ డ్రైవ్ రివల్యూషన్ ఇన్ ఇన్నోవేటివ్ వెహికల్ ఎన్‌హాన్స్‌మెంట్(పీఎం ఈ-డ్రైవ్) పథకంలో భాగంగా ఈ-అంబులెన్స్‌లు రోడెక్కేందుకు మరింత సమయం పట్టనుంది. 2024 సెప్టెంబర్‌లో ఈ-అంబులెన్స్‌ల కోసం రూ.500 కోట్ల కేటాయించారు. ఈ-డ్రైవ్ పథకంలో భాగంగా వీటిని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ ఇది ఇప్పటికీ స్పష్టమైన ఫలితాలను ఇవ్వలేదు. పీఎం ఈ-డ్రైవ్ కోసం మొత్తం రూ.10,900 కోట్ల వ్యయం చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఈ-అంబులెన్స్ విభాగంలో ఫోర్స్ మోటార్స్, మారుతీ సుజుకి ఇండియా, టాటా మోటార్స్ వంటి కొన్ని కంపెనీలు మాత్రమే వీటి తయారీకి ఆసక్తి కనబరిచాయి. పరిమిత తయారీదారుల భాగస్వామ్యం వల్ల ఇప్పటి వరకు తయారీలో పురోగతి లేదనే వాదనలున్నాయి. 2025 మార్చి నాటికి ఈ-అంబులెన్స్‌లను ప్రారంభిస్తామని ఈ ప్రాజెక్టుకు కట్టుబడిన మొదటి కంపెనీ ఫోర్స్ మోటార్స్ హామీ ఇచ్చింది. కానీ ఇప్పటికీ వాహనాలను పంపిణీ చేయలేదు. మారుతీ సుజుకి ఇండియా తయారీని ప్రారంభించినట్లు తెలిపింది. కానీ సంస్థ ఎండీ హిసాషి టకేచి వాహనాల కచ్చితమైన డెలివరీ సమయాన్ని మాత్రం తెలియజేయలేదు.ఏఆర్ఏఐ లేదా ఐసీఏటీ వంటి ఏజెన్సీలు వాహనాలకు హోమోలొగేషన్ లేకపోవడం వల్ల ఎంహెచ్ఐ సబ్సిడీల మార్గదర్శకాలను జారీ చేయలేదు. ఇప్పటివరకు భారత్‌లో సర్టిఫైడ్ ఈ-అంబులెన్స్‌లు లేకపోవడం కూడా భద్రతా మార్గదర్శకాల అమలుకు నిరోధకంగా మారింది.తక్షణ అవసరాలను తీర్చడానికి పీఎం ఈ-డ్రైవ్ పథకం హైబ్రిడ్ అంబులెన్సులకు ప్రోత్సాహకాలు అందిస్తుంది. కంపెనీలకు సబ్సిడీలు ఇస్తుంది. ఈ హైబ్రిడ్ అంబులెన్స్‌లను వినియోగించేందుకు అన్ని విధాలా సహకరిస్తుంది. అయినప్పటికీ, హైబ్రిడ్ నమూనాలు ఇంకా అభివృద్ధి దశలోనే ఉన్నాయి. పీఎం ఈ-డ్రైవ్ ఎలక్ట్రిక్ మొబిలిటీలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## మున్ముందు వారానికి
# రెండు రోజులే పని

**ఆ రోజులొస్తాయ్: మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్**

విపరీతమైన పని గంటలు, వర్క్-లైఫ్ బ్యాలెన్స్ వంటి అంశాలపై ఇటీవల చర్చ ఎక్కువగా జరుగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా మానవ ఉద్యోగాలకు ముప్పు తప్పదన్న ఆందోళనలూ మరోవైపు ఉన్నాయి.ఇలాంటి పరిస్థితిలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఆసక్తికరమైన అంచనాను వెల్లడించారు.వారానికి ఐదు.. ఆరు రోజులు పని, 9 టు 5 జాబ్.. ఈ



సంప్రదాయ భావనలకు కాలం చెల్లిపోనుందా? ఈ పరిస్థితి మరీ అంత ఎక్కువ దూరంలో ఏమీ ఉండకపోవచ్చు. కృత్రిమ మేధస్సు ప్రపంచ శ్రామిక శక్తిని పునర్నిర్మించగలదని, వచ్చే దశాబ్దంలో ప్రామాణిక పని వారాన్ని కేవలం రెండు రోజుల కు తగ్గించగలదని బిల్ గేట్స్ చెప్పారు.జిమ్మీ ఫాలన్ ది టునైట్ షోలో ఇటీవల కనిపించిన గేట్స్, ప్రస్తుతం మానవులు చేస్తున్న చాలా పను లను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ త్వరలో నిర్వ హిస్తుందని జోస్యం చెప్పారు. తత్ఫలితంగా, సాంప్రదాయ ఐదు రోజుల పని వారం అంటే వారంలో పనిచేసే రోజులు తగ్గిపోతాయని, విశ్రాంతి, సృజనాత్మకత, వ్యక్తిగత సంతృప్తి కోసం ఉద్యోగులకు ఎక్కువ సమయం లభిస్తుందని చెప్పుకొచ్చారు. దైనందిన జీవితంలో అపారమైన మార్పులను తీసుకురావడంతో పాటు వైద్యులు, మానసిక ఆరోగ్య నిపుణుల కొరత వంటి ప్రధాన సమస్యలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిష్కరిం చగలదని గేట్స్ పేర్కొన్నారు.వారానికి ఐదు రోజులు, 40 పని గంటల విధానం దశాబ్దాలుగా ఆధునిక సమాజంలో లోతుగా పాతుకుపోయింది. కానీ ఇది నాటకీయంగా మారుతుందని గేట్స్ భావిస్తున్నారు. తయారీ, లాజిస్టిక్స్ దగ్గర నుండి విద్య, ఆరోగ్య సంరక్షణ వరకు అన్నింటా కృత్రిమ మేధ (ఏఐ) సహాయం చేయడమే కాదు.. మనుషులు చేసే పనిని కూడా భర్తీ చేస్తుందని ఆయన ఊహిస్తున్నారు. ఈ మార్పు ఉద్యోగం అర్థాన్నే పునర్నిర్వచించగలదని గేట్స్ సూచిస్తున్నారు. వారంలో రెండు లేదా మూడు రోజులే పనిచేసే రోజులొస్తాయంటున్నారు. సృజనాత్మకత పెంపు, సంక్లిష్ట సమస్యల పరిష్కారంలో ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్? (ఏజీఐ) సామర్థ్యం గురించి గేట్స్ ఆశాజనకంగా ఉన్నప్పటికీ, ఇది కలిగించే సామాజిక, ఆర్థిక అంతరాయాల గురించి కూడా ఆయన హెచ్చరిస్తున్నారు. తయారీ, రవాణా, వ్యవసాయం వంటి కార్యకలాపాల్లో యంత్రాలు ఆధిపత్యం చెలాయిస్తున్నప్పటికీ, సాంస్కృతిక, భావోద్వేగ కారణాల వల్ల సమాజం కొన్ని మానవ కేంద్రీకృత కార్యకలాపాలను సంరక్షిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# భూ భారతి చట్టం రైతులకు చట్టం

**భీమదేవరపల్లి, ఏప్రిల్ 28 (జనంసాక్షి)**

: భీమదేవరపల్లి మండలం ములకనూరు గ్రామంలో కొత్త అర్ఓఅర్ చట్టం భూ భారతి పై అవగాహన సదస్సు శ్రీ గార్డెన్స్ లో సోమవారం భూ భారతి అవగాహన సదస్సు ఎర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ అనంతరం ఆర్డీవో రమేష్ రాథోడ్ మాట్లాడుతూ భూ సమస్యల గురించి గతంలో ధోరణిలో రైతులు ఇబ్బందులు పడిన అంశాల పై రైతుల సందేహాలను ప్రశ్నలనకు పలు సందేహాలను వివరించారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ భూమి రికార్డులు పై సమస్యలు ఉంటే తాహశీల్దార్ కార్యాలయంలో అప్లికేషన్ పెట్టాలన్నారు. రైతులకు ఎలాంటి వివాదాలు నిజమైన హక్కుదారుడికి భూమి పట్ట పాసు బుక్కు కల్పిస్తామన్నారు. సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భూమి అంటే ఆత్మగౌరవం విశ్వాసం, అ భూమికి సంబంధించిన సమస్యవస్తె పడే తిప్పలు రైతులు,ఎవరు ఇబ్బందులు పడవద్దని భూ భారతి చట్టంలో కొత్త నిబంధనలు తీసుకురావడం జరిగిం దన్నారు. కాకతీయ కాలం నుంచి అనేక భూ సంస్కరణలు ఉన్నాయి. ఈ వంగర బిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసిం హారావు ఆనాడు ఎన్నో భూ సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు .గతంలో గ్రామంలో భూమి ఎవరిది అంటే అన్నాడు చెప్పే పరిస్థితి నోటి మాట మీద ఉండేది అని అన్నారు. తరువాత సాధాబైనామాలు వచ్చాయి,రిజిస్ట్రేషన్ లు వచ్చాయి.ఒక్క భూమి ఇద్దరు రిజిస్ట్రేషన్ చేసుకునే పరిస్థితి వచ్చింది. ధరణి వచ్చిన తరువాత భూ సమస్యలు వచ్చాయి,ఒకరి భూమి మరొకరికి వచ్చింది అన్నారు. ఎమ్మార్వోలు పరిష్కారం చేసే పరిస్థితి లేకుండే ఉండేవి అందుకు రైతులకు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయి, ఎమ్మార్వోల మీద కూడా హత్యలు జరిగాయి దీనికి కారణం ధరణి సమస్య అన్నారు. ఇప్పుడు భూమి రికార్డులకు సంబంధించిన అన్ని రకాల భూమి సమస్యల హక్కులు ఎమ్మార్వో,ఆర్డీవో, కలెక్టర్ ఇచ్చారని తెలిపారు. గతంలో భూమి కొంటే పదానికి అడిగేది. 2014 తరువాత పహానికి లేదు ధరణితో అనేక సమస్యలు వచ్చాయి. 30 ఏళ్ల క్రితం భూమి అమ్మిన భూస్వామి ధరణి తరువాత అదే భూమి అమ్మిన ఆయన పేరు మీద వచ్చాయి చెప్పారు. ధరణి వచ్చిన తరువాత రాష్ట్రంలో 40 లక్షల భూ సమస్యలు వచ్చాయి అన్నారు. ఈ అవకాశాన్ని ఉపయ్యోగించుకొని భూ పంచాయతీలు లేకుండా చూసుకోవాలి



అన్నారు. ధరణి భూమి విషయంలో అనేక పొరపాట్లు చేశారు. అనేక వేధింపులు జరిగాయి .అత్మ హత్యలు చేసుకున్నా చేసుకు న్నారని న్నారు. గ్రామాల్లో భూమి గురించి తెలిసిన వాళ్లను అడిగి చేస్తాం, భూ భారతి చట్టం రైతులకు చట్టం, భూ సమస్యలు రాకుండా మీ శాసన సభ్యుడిగా మీ గౌరవాని కాపాడతానని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ కింద ఈడే రెండు మంది లబ్ధిదారులకు చిరు వ్యాపారుల కోసం వంద శాతం సబ్సిడీతో 50 వేల రూపాయల చెక్కులు మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఆర్డిఓ రమేష్ రాథోడ్, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, నయాబ్ తాహశీల్దారు సూర్య, ఆర్ఐలు శ్రీధర్,రాజు, కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి కొలుగూరి రాజు, రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు చర్యలు

## కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం

## కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో పోలీస్ అవుట్‌పోస్ట్ ప్రారంభం

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :**

వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, కరీంనగర్ బస్టాండ్‌లో చోటుచేసుకునే దొంగత నాలు , ఇతర నేరాలను అరికట్టేందుకు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు సోమవారం ఒక పోలీస్ అవుట్‌పోస్ట్‌ను ప్రారంభించింది. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఈ అవుట్‌పోస్ట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, బస్టాండ్‌లో ప్రయాణికులకు ఎదురయ్యే ఇబ్బందులను తొలగించడానికి, ముఖ్యంగా దొంగతనాల నియంత్రణకు ఈ అవుట్‌పోస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటికే బస్టాండ్ ఆవరణలో ఉన్న 45 సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో అవసరమైన ప్రాంతాల్లో మరో 15 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కోరినట్లు వెల్లడించారు. ఈ పోలీస్ అవుట్‌పోస్ట్‌లో 24 గంటల పాటు పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందుబాటులో ఉంటారని కమిషనర్ తెలిపారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే ఈ అవుట్‌పోస్ట్‌ను సంప్రదించవచ్చని ఆయన సూచించారు. అంతేకాకుండా, జేబు దొంగల చిత్రాలను ప్రజలకు కనిపించేలా ప్రత్యేక బోర్డులపై



ప్రదర్శిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కరీంనగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల బ్యాగులు దొంగతనం చేస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారని కమిషనర్ గుర్తు చేశారు. అతని వద్ద నుంచి 150 గ్రాముల బంగారం, 10 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రయాణికులు తమ లగేజీ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సై రాజన్న, ఆర్టీసీ అధికారులు ఎస్ భూపతి రెడ్డి (డిప్యూటీ రీజనల్ మేనేజర్, ఆపరేషన్స్, కరీంనగర్ రీజియన్), డిపో మేనేజర్‌లు విజయ మాధురి, శ్రీనివాస్, బస్టాండ్ ఏటీఎం జి సురేష్, కార్గో మేనేజర్ రామారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీ జాతిని హననం చేస్తున్న ఆపరేషన్ కగార్ ఆపాలి

## తక్షణమే మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలి

## సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నిరసన ధర్నా

**గోదావరిఖని, జనంసాక్షి:**

ఆదివాసుల అననం రాజ్యాంగ విరుద్ధమని, కర్రె గుట్ట ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఏకపక్ష దాడులను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు నిర్వహించాలని సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ చత్తీస్ ఘడ్ – తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్ట యుద్ధ క్షేత్రాన్ని మరిపిస్తుందని ఆయన అన్నారు. ఈ సరిహద్దు ప్రాంతంలో




నివాసం ఉంటున్న ఆదివాసీ, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారనీ ఆయన అన్నారు. వేలాది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేసుకుని ఏకపక్ష దాడుల్ని కొనసాగించడం వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. అడవి సంపద, ప్రకృతి ఖనిజ సంపద కార్పొరేట్ ఆధిపతులు అంబానీ, ఆదానీలకు అప్పచెప్పే కుట్రలో భాగంగానే ఆదివాసి ప్రాంతాల్లో మావోయిస్టుల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. కర్రెగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలని వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగార్ ను కేంద్ర, ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మావోయిస్టు పార్టీ ఇటీవలి కాలంలో శాంతి చర్చలకు తాము సిద్దమని పదే పదే ప్రకటిస్తున్నా కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహారించడం సరికాదని, శాంతియుత వాతావరణ కోసం ప్రభుత్వం చొరవ చూపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్, జిల్లా నాయకులు బి అశోక్, చిలుక శంకర్, ఐ రాజేశం, కొల్లూరి మల్లేష్ , మేరుగు చంద్రయ్య, కాదాసి లింగమూర్తి,గుండేటి మల్లేశం, పైడిపల్లి రమేష్, బి బుచ్చయ్య, బాలకృష్ణ, బాబు, రాయమల్లు, ఎస్ ప్రసాద్, పెరిక మొండయ్య, ఆర్ మల్లయ్య, నారాయణ, వసంత్, గుండు రాజయ్య, బి ఆనంద్, సమ్మెట తిరుపతి, ఎస్ లలిత, రాజేశ్వరి. కోడిపుంజుల పోచయ్య, సాగర్, సమ్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వర జయంతిని ప్రభుత్వం నిర్వహించాలి

**సంగారెడ్డి ప్రతినిధి,ఏప్రిల్ 28( జనం సాక్షి )**

ఈనెల 30న మహాత్మా బసవేశ్వరుని 892 వ జయంతిని సంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు కోరారు. సోమవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వీరశైవ లింగాయత్ జిల్లా గౌరవ అధ్యక్షులు సులుగంటి సిద్దేశ్వర్, కార్యనిర్వాహక అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈనెల 30న నిర్వహించనున్న మహాత్మా బసవేశ్వర జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అదనపు



కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి పోలీసుసంతోష్ పాటిల్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

## చెన్నూరు నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో ఎమ్మెల్యే వివేక్

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 28 (జనంసాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ బీమా గార్డెన్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కృషిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తానని హామీ ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలను మోసం చేశారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కలను నెరవేస్తుందని భరోసా ఇచ్చారు. మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ అధిష్ఠానం ఎలాంటి పిలుపునిచ్చిన ఎంతో ఉత్సాహంతో పని చేసిన కార్యకర్తలకు తగిన ఫలితం దక్కుతుందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన సమయం వాటిల్లిందని, అంబేద్కర్ అయశ సాధనలో అందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ



కమిషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యత లేకుండా నిర్మించిన కేసిఆర్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని గుర్తుచేశారు. దేశ స్వాతంత్ర్యం సాధించడం, బ్యాంకులను జాతీయం చేసిన ఘనత తో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అన్నారు. జిల్లా స్థాయిలో కష్టపడ్డ కార్యకర్తలకు మంచిరోజులు వచ్చాయని,త్వరలోనే గ్రామ, మండల, బ్లాక్, జిల్లా అధ్యక్షులకు కొత్త సారథులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అబ్జర్వర్,టీపీసీసీ సెక్రటరీ రాంభూపాల్, సెక్రటరీ రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, నియోజకవర్గ మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండానే..

## సిపిఎం మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 28 (జనం సాక్షి)**

: నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసేది ప్రజలను పోరాటాలలో పాల్గొనేలా చైతన్యం చేసేది ఒక్క ఎర్రజెండా తప్ప ఇతర పార్టీలు కాదని సిపిఎం మాజీ ఎమ్మెల్సీ, మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. సోమవారం భువనగిరి సుందరయ్య భవనం నుండి వందలాది మందితో ప్రారంభమైన ప్రజా సమస్యల పాదయాత్ర జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన మహాధర్నా కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గతంలో పరిపాలించిన బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయక ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన పరిస్థితి అందరు గమనించారు. కేంద్రంలో



అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు రావాల్సిన వాటాలను నిర్లక్ష్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ స్థాయి పేద ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు ధారాధత్త్వం చేయడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని, దేశ రక్షణ రంగాన్ని కూడా ప్రైవేట్ పరం చేయాలనే కుట్ర బిజెపి చేస్తుందని, పహల్గామాలో జరిగిన దాడి కేంద్ర ప్రభుత్వ రక్షణ విభాగానికి సంబంధించిన నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదని వారు అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర గడుస్తున్న ఇచ్చిన హామీలను మర్చిపోయి పరిపాలనను కొనసాగిస్తున్నారు తప్ప ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒకటి రెండు తప్ప మిగతా అమలు చేయడంలో విఫలమయ్యారని వారు అన్నారు. గ్రామాలలో అనేకమంది అర్హులు ఇందిరమ్మ ఇళ్లకు, రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకున్న ఇప్పటివరకు మంజూరు చేసి ఇచ్చిన పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా రైతాంగానికి సాగునీరు అందించే చిన్న నీటి ప్రాజెక్టులకు బస్వాపూర్ రిజర్వాయర్, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, బునాదిగాని, గంధమల్ల, శివన్నగూడెం, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేయడం ద్వారా సాగునీరు అందుతుందని. ప్రజలకు మెరుగైన వైద్యం జిల్లాలో కరువైందని జిల్లా కేంద్రం ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక అందుబాటులో ఉన్న ఎయిమ్స్ పూర్తిస్థాయి వైద్యం అందక గాంధీ, ఉస్మానియా లాంటి ఆసుపత్రులకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్న పరిస్థితి జిల్లాలో ఉందన్నారు. వరి పంటలు ఎండిపోయి అనేక మంది రైతులు నష్టాల బారిన పడ్డారని వారికి నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు నిర్ణయించిన వారికి కాకుండా గ్రామ సభల ద్వారా అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.23,275 చెల్లించాలి

**నస్పూర్, ఏప్రిల్ 28, (జనంసాక్షి):**

సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు హైకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 23,275 రూపాయలు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు, కనీస వేతనాల సలహా మండలి సభ్యుడు ఎండి యూసుఫ్,సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ అలీ లు డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ లోని లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్,అసిస్టెంట్ లేబర్ కమిషనర్లకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎండి యూసుఫ్, ఎండి అక్బర్ అలీ లు మాట్లాడారు. సింగరేణి సంస్థలో గత పది సంవత్సరాలుగా కనీస వేతనాలు పెరగకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా సింగరేణి సంస్థ అన్ స్కిల్డ్ కార్మికులకు 23,275,సెమీ స్కిల్డ్ కార్మికులకు 27,934,స్కిల్డ్ కార్మికులకు 31,564,హైలీ స్కిల్డ్ కార్మికులకు 35,644 చెల్లించాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా కాంటాక్ట్ కార్మికులకు రావలసిన లీవులు ,సిక్కులు,పెయిడ్ హాలిడేస్ తదితర మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులందరికీ ఈఎస్ఐ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్మికుల పర్వదినమైన మేడే సందర్భంగా మే ఒకటవ తేదీ నాటికి కనీస వేతనాలు పై విధంగా నిర్ణయించి కాంట్రాక్ట్ కార్మికులందరికీ మేడే కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు అఫ్రోజ్ ఖాన్, యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షుడు క్రిస్టోఫర్, కార్యవర్గ సభ్యుడు దొడ్డిపట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




# ట్రాక్టర్ల ద్వారా ధాన్యం రవాణా చేయించండి



## రైస్ మిల్లర్లకు, నిర్వాహకులకు ఆర్డీవో ఆదేశం

**తూప్రాన్, ఏప్రిల్ 28 (జనంసాక్షి):**

ధాన్యం పండించిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు సెంట్రల్ నిర్వాహకులు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన దానాన్ని వాహనాలలో రైస్ మిల్లర్లకు తరలించాలని తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి రైస్ మిల్లలను కొనుగోలు సెంటర్ల నిర్వాహకులను ఆదేశించారు .తూప్రాన్ డివిజన్ పరిధిలోని రైస్ మిల్లర్లతో, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు , ఐకెపి , పిఎసిఎస్ ల, సీఈవో ,సిసిఎస్ ,ఏ ఎం పి ఎస్ , లారీ కాంట్రాక్టర్ లతో నిర్వహించిన సమావేశంలో ఆదేశించారు. ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ధాన్యం కొనుగోళ్ళు ఇంకా మొదలు కానీ పి పి సి కేంద్రాలలో కొనుగోళ్ళు తక్షణమే మొదలు పెట్టాలని ఆదేశించారు, కొనుగోళ్ళు అయిన వెంటనే, ట్యాబ్ ఎంట్రీ చేసి లారీలా లోడ్ చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లర్లు వచ్చిన ధాన్యం లోడ్ ను వెంటనే లోడ్ దించుకోవాలని, లోడ్ దింపిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని రైస్ మిల్లర్లకు ఆదేశాలిచ్చారు. లారీ కాంట్రాక్టర్లు లారీ లను ఎప్పటికప్పుడు ఇబ్బంది లేకుండా పిపిసి సెంటర్ల వద్ద ఉంచాలని లారీ కాంట్రార్లను ఆదేశించారు. లారీలు అందుబాటులో లేనప్పుడు ట్రాక్టర్లు , డీసీఎంల ద్వారా ధాన్యం రవాణా చేస్తే అట్టి వాహన యజమానులకు ప్రతి ఆదివారం కిరాయి చెల్లించాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆర్డీవో ఆదేశించారు. ఈ సమావేశంలో డివిజన్ లోని తహసిల్దార్లు, ఐకెపి, సింగిల్ విండో సొసైటీ సీఈవోలు, రైస్ మిల్లర్లు హాజరయ్యారు.

# తెలంగాణకు ఏం చేశారని రజతోత్సవ సంబరాలు

## టిడిపి కరీంనగర్ జిల్లా కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :**

బిఆర్ఎస్ రజితోత్సవ సభ అట్టహాసమే తప్ప, గులాబీ సభ ప్రజలు ఆశించినంత గుబాళించలేదని, కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మరని ఈ సభతో తేలిపోయిందని గత 10 ఏళ్లలో కెసిఆర్ పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని, ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని తెలంగాణ ఉద్యమం సబ్బండవర్గాల కష్టం, అమరవీరుల




త్యాగాలు, అనేక మంది బలిదానాలతో తెలంగాణ తెచ్చుకోగలిగామని ఇందులో కేసీఆర్ పాత్ర శూన్యమని, తెలంగాణ ప్రజలను మాటల గారడీతో మోసం చేయడం తప్ప 10 ఏళ్లలో ఏం ఒరగబెట్టారని, ఎల్కతుర్తిలో రజితోత్సవ సభ నిర్వహిస్తున్నారని తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అడ్ హక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీకి రాని ప్రజా సమస్యలు పరిష్కరించని కెసిఆర్ కు ఇంత ఆరాటం ఎందుకు? అగ్గిపెట్టె దొరకని హరీష్ రావు, కేటీఆర్, కవిత, సంతోష్ రావు, వినోద రావులు టిఆర్ఎస్ లో ఉన్నంతకాలం కెసిఆర్ కు ఓటమి తప్పదన్నారు.

# జడేజా రికార్డు బద్ధలు



సుదీర్ఘ ఫార్మాట్‌లో బంగ్లాదేశ్ స్టార్ స్పిన్నర్ తైజుల్ ఇస్లాం రికార్డు సృష్టించాడు. టెస్టుల్లో అత్యధికంగా ఐదేసి వికెట్లు తీసిన ఐదో స్పిన్నర్‌గా రికార్డు నెలకొల్పాడు. స్వదేశంలో జింబాబ్వేతో జరుగుతున్న రెండో టెస్టులో తైజుల్ ఈ ఘనతకు చేరువయ్యాడు. రెడ్ బాల్ క్రికెట్‌లో 5 వికెట్ల ప్రదర్శన చేయండి అతడికిది 16వ సారి. దాంతో, భారత ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజారికార్డును తైజుల్ బద్ధలు కొట్టాడు. బంగ్లా తరఫున టెస్టుల్లో అత్యధికసార్లు ఐదు వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు తైజుల్. షకీబుల్ హసన్ టాప్‌లో ఉండగా.. మెహిదీ హసన్ మిరాజ్(12సార్లు) మూడో స్థానంలో ఉన్నాడు. అంతర్జాతీయంగా చూస్తే శ్రీలంక మాజీ స్పిన్నర్ రంగన హెరాత్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. మిస్టరీ స్పిన్నర్ అయిన హెరాత్ 34 పర్యాయాలు 5 వికెట్లు పడగొట్టాడు. న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ డానియల్ వెటోరీ 20 సార్లు ఐదేసి వికెట్లు తీసి రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ షకీబుల్ హసన్ ఈ జాబితాలో మూడో ప్లేస్‌లో ఉన్నాడు. ఈ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ 19సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేయగా.. ఇంగ్లండ్ స్పిన్నర్ డెరెక్ అండర్‌వుడ్ 17 సందర్భాల్లో 5 వికెట్లు నేలకూల్చాడు.

## అంపైర్‌తో వాగ్వాదం.. 4 మ్యాచ్‌ల నిషేధం



బంగ్లాదేశ్ యువ క్రికెటర్ తౌహిద్ హృదయ్ నిషేధానికి గురయ్యాడు. అంపైర్‌తో వాగ్వాదం కారణంగా ఈ యంగ్‌స్టర్‌ను బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నాలుగు మ్యాచ్‌లు సస్పెండ్ చేసింది. ఈ విషయాన్ని బీసీబీ ఆదివారం వెల్లడించింది. స్వదేశంలో జరుగుతున్న ఢాకా ప్రీమియర్ డివిజన్ క్రికెట్ లీగ్‌లో తౌహిద్ మహమ్మదీన్ స్పోర్టింగ్ క్లబ్‌కు సారథ్యం వహిస్తున్నాడు. ఇంతకుముందు ఒక మ్యాచ్‌లో అంపైర్‌తో వాగ్వాదం కారణంగా ఒక మ్యాచ్ నిషేధానికి గురయ్యాడు. ఇప్పుడు ఏకంగా అతడిపై నాలుగు మ్యాచ్‌ల సస్పెన్షన్ పడింది. షేర్ ఏ బంగ్లా స్టేడియంలో గాజీ గ్రూప్ క్రికెటర్స్‌తో జరిగిన పోరులో తౌహిద్ అంపైర్లతో గొడవపడ్డాడు. తనను ఔట్‌గా ప్రకటించిన అంపైర్ల నిర్ణయాన్ని తప్పుపడుతూ వాగ్వాదానికి దిగాడు. ఔట్ అయినా సరే క్రీజు వీడకుండా అక్కడే ఉండి నిరసన తెలియజేశాడు. దాంతో, బంగ్లా క్రికెట్ నియమావళిని ఉల్లంఘించిన తౌహిద్‌పై మండిపడింది.

# అంగన్‌వాడీల్లో పిల్లల శాతం పెరగాలి

### నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పనిచేయాలి
### అధికారులతో సమీక్షలో మంత్రి సీతక్క స్పష్టీకరణ




**హైదరాబాద్, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** మహిళా శిశు సంక్షేమ శాఖలోని అన్ని విభాగాలు నిర్దిష్ట గడువును నిర్దేశిరచుకుని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. చివరి నిమిషంలో నిర్ణయాలు తీసుకో వడం వల్ల శాఖకు కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని చెప్పారు. అందువల్ల ఎప్పటికప్పుడు బడ్జెట్‌ను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకోసారి పూర్తిస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తాం. ఈ ఏడాది నిర్దేశిరచుకున్న లక్ష్యాలను పూర్తిచేసే దిశలో పనిచేయాలి. ఆరేండ్లలోపు చిన్నారులంతా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండేలా చూడాలి. ఈ ఏడాది అంగన్‌వాడీల్లో హాజరు శాతం పెరగాలి. పిల్లల హాజరును మరో 30 శాతం పెంచేలా పెట్టు-కున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. తద్వారా చిన్నారుల్లో పోషకార లోపాన్ని నివారించవచ్చు. పిల్లల దత్తత పక్రియను వేగవంతం చేయాలి. దత్తత ఇచ్చేలోపు, పిల్లల సంరక్షణ బాధ్యతను స్వీకరించేందుకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలి. ఆ చిన్నారుల సంరక్షణ బాధ్యతలు చూసు కునే వారికి ఆర్థిక చేయూతనిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. దివ్యాంగులకు అత్యవసరమైన సర్జరీలను ప్రభుత్వమే చేయిస్తుంది. అనుగుణంగా దివ్యాంగులను గుర్తించి అధికారులు సర్జరీ ఏర్పాట్లు- చేయాలి. రాజీవ్ యువ వికాస పథకంలో దివ్యాంగులకు 5 శాతం కేటాయిస్తున్నాం. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోవాలి. కుటు-ంబంలో దివ్యాంగులుంటే వారి పేరు మీదే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే అంశం పరిశీలనలో ఉంది. అంగన్‌వాడీలకు సరఫరా అయ్యే ఆహార నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు, మరింత రుచి కరంగా మార్చేం దుకు ఎన్‌ఐఎన్, యూనిసెఫ్ వంటి సంస్థలు, నిపుణులతో కమిటీ- వేశాం. వారి నివేదిక ఆధారంగా అంగన్‌వాడీలకు సరఫరా అవుతున్న ఆహారంలో మార్పులు, చేర్పులు చేస్తాం. 14 నుంచి 18 ఏండ్లలోపు కిశోర బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పల్లిపట్టీ-, చిరుధాన్యాల పట్టీ-లు అందిస్తాం. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేస్తాం. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 23 మొబైల్ అంగన్‌వాడీ వాహనాలను ఏర్పాటు- చేసి అర్హులందరికీ గుడ్లు, ఆహారం చేస్తున్నాం. టేక్ హోమ్ రేషన్ ఇవ్వడమే కాకుండా.. ఆ ఇండ్లను అంగన్‌వాడీ సిబ్బంది సందర్శించి సరఫరా చేసిన ఆహారాన్ని తీసుకుంటున్నారా లేదా పరిశీలించి అవగాహన పెంచాలి. కిశోర బాలికలతో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు- చేస్తున్నాం. వారికి కూడా పౌష్టికాహారంపై అవగాహన పెంచాలి. మహిళల్లో ఎనిమియాను ఐదు శాతం తగ్గించేల చర్యలు చేపట్టాలి. ప్రతి మండలంలో కనీసం 3 అంగన్‌వాడీ భవనాలను నిర్మించే పనులను ప్రారంభించాలని అధికారులకు సూచించారు.

## 94 మ్యాచ్‌లతో ఐపీఎల్ పండుగ

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు ప్రతి ఏడాది ఆదరణ పెరుగుతోంది. టీ20ల్లో అతి పెద్ద క్రికెట్ పండుగగా పేరొందిన ఈ మెగా లీగ్ మండు వేసవిలో క్రీడాభిమానులను అలరిస్తోంది. ఐపీఎల్‌ను మరింత ఆకర్షణగా మార్చేందుకు బీసీసీఐ కీలక నిర్ణయానికి వచ్చింది. త్వరలోనే 94 మ్యాచ్‌లు ఆడించాలని భారత బోర్డు భావిస్తోంది. అన్నీ కుదిరితే 2028 నుంచే మ్యాచ్‌ల సంఖ్య పెంచేందుకు బీసీసీఐ సన్నాహకాలు చేస్తోందని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ వెల్లడించాడు. అయితే.. ఫ్రాంచైజీల సంఖ్య మాత్రం పెంచబోమని ఆయన స్పష్టం చేశాడు. 'ఐపీఎల్‌కు ఎంతో క్రేజ్ ఉంది. అందుకే మ్యాచ్‌ల సంఖ్యను పెంచాలనుకుంటు న్నా. 2028 నుంచే 94 మ్యాచ్‌లతో లీగ్‌ను నిర్వహించాలనే ఉద్దేశం ఉంది. ఈ విషయమైన ఐసీసీ, బీసీసీఐ సభ్యులతో చర్చిస్తున్నాం. ఐసీసీ ఈవెంట్లు, ద్వైపాక్షిక సిరీస్‌లతో పాటు ఫ్రాంచైజీ క్రికెట్‌ను కూడా ఫ్యాన్స్ ఆదరిస్తున్నారు.

సో.. ఎక్కువ మ్యాచ్‌లు ఆడించడం ద్వారా వాళ్లకు మరింత వినోదాన్ని పంచాలనేది మా ఆలోచన. కాబట్టి.. ప్రస్తుతం 74 మ్యాచ్‌లతో సాగుతున్న ఐపీఎల్‌ను దశలవారీగా 84 నుంచి 94 మ్యాచ్‌లకూ తీసుకెళ్లాలని భావిస్తున్నాం. అప్పుడు.. ప్రతి జట్టు సొంత గడ్డపై, ప్రత్యర్థి గడ్డపై రెండేసి మ్యాచ్‌లు ఆడేందుకు వీలుం టుంది అని ధుమాల్ వివరించాడు.

టీ20ల్లో సంచలనం రేకెత్తించిన ఐపీఎల్ ఆరంభ సీజన్(2008)లో 59 మ్యాచ్‌లు నిర్వహించారు. 8 జట్లు పోటీపడగా రాజస్థాన్ రాయల్స్ ట్రోఫీని ఎగరేసుకుపోయింది. 2010లో మ్యాచ్‌ల సంఖ్య 60కి చేరింది. ఆ తర్వాతి ఎడిషన్‌లో 74 మ్యాచ్‌లు. 2012లో 76 మ్యాచ్‌లు ఆడించారు. అయితే.. 2014 నుంచి 2021 వరకూ 60 మ్యాచ్‌లతోనే టోర్నీ ముగించారు. అయితే.. 2022లో గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీలతో కలిపి 10 జట్లు బరిలోకి దిగడంతో మ్యాచ్‌ల సంఖ్యను మళ్లీ 74కు పెంచారు. మ్యాచ్‌ల సంఖ్య పెంపుపై బ్రాడ్‌కాస్టర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. డబుల్ హెడర్స్ ఎక్కువగా కవర్ చేయాల్సి వస్తుందనేది వాళ్ల వాదన.

# ప్రతీక.. ప్రత్యేకం



ప్రతీక రావల్.. ప్రస్తుతం భారత మహిళల క్రికెట్లో మార్మో గుతున్న పేరు. అంతర్జాతీయ క్రికెట్లోకి ఈ అమ్మాయి అడుగు పెట్టి నాలుగు నెలలే అవుతోంది. కానీ, నిలకడగా రాణిస్తూ జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోంది. మిథాలీ రాజ్, హర్మన్ ప్రీత్, స్మృతి మంధాన, షెఫాలి వర్మల బాటలో మరో స్టార్ బ్యాటర్ తయారవుతోందనే అంచనాలు ఈ అమ్మాయిపై కలుగుతున్నాయి.

దిల్లీకి చెందిన 24 ఏళ్ల ప్రతీక రావల్ .. గతేడాది డిసెంబరు 22న అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టింది. దేశవాళీల్లో సత్తా చాటి భారత మహిళల వన్డే జట్టులో చోటు సంపాదించిన ప్రతీక.. వెస్టిండీస్ తో తన తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడింది. ఓపెనింగ్ బ్యాటర్ అయిన ప్రతీక.. తొలి మ్యాచ్లోనే ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేస్తూ 69 బంతుల్లో 40 పరుగులు సాధించి బలమైన పునాది వేసింది. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. 76, 18, 89, 67, 154, 50 నాటౌట్.. తర్వాతి ఆరు వన్డే ఇన్నింగ్స్ ల్లో ప్రతీక స్కోర్లు ఇవి. ఏడు మ్యాచ్లో 82.33 సగటుతో ఆమె 494 పరుగులు సాధించింది. అందులో ఒక శతకం, నాలుగు అర్ధశతకాలు ఉన్నాయి. వన్డే కెరీర్ తొలి పది మ్యాచ్ ల్లోపు ఇంత గొప్ప గణాంకాలు నమోదు చేసిన భారత బ్యాటర్ మరొక రు లేరు. స్మృతి మంధానతో కలిసి జట్టుకు అద్భుత ఆరంభాలంది స్తూ తక్కువ సమయంలోనే వన్డే జట్టులో కీలక బ్యాటర్గా ఎదిగింది. గత మ్యాచ్లో ఐర్లాండ్పై భారీ శతకం బాదిన ఆమె.. తాజాగా శ్రీలంకలో ఆరంభమైన ముక్కోణపు వన్డే సిరీస్లో ఆతిథ్య జట్టుపై అజేయ అర్ధశతకంతో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. ఏడు వన్డేల్లో ప్రతీకకిది మూడో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు కావడం విశేషం. కుడిచేతి వాటం బ్యాటర్ అయిన ఆమెకు మంచి టెక్నిక్ ఉంది. అవసరమైతే దూకుడుగానూ ఆడగలదు. చక్కటి టైమింగ్తో షాట్లు కొడుతుంది. ఓపిగ్గా క్రీజులో నిలిచి సుదీర్ఘ ఇన్నింగ్సు ఆడగల నైపుణ్యంతో విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది.

ప్రతీక ఉపయుక్తమైన ఆఫ్ స్పిన్నర్ కూడా. వెస్టిండీస్పై ఓ మ్యాచ్లో 2 వికెట్లు తీసింది. చక్కటి ఫీల్డింగ్తోనూ ఆకట్టుకుంటోంది. ఇదే నిలకడను కొనసాగిస్తే మేటి ఆల్రౌండర్గా పేరు తెచ్చుకునే అవకాశముంది. ఇదే దూకుడు కొనసాగిస్తే, త్వరలోనే ఆమెను టీ20 జట్టులోనూ చూడొచ్చు. వచ్చే ఏడాది మహిళల ప్రీమియర్ లీగ్లో లోకి ప్రతీక రావడం కూడా లాంచనమే. గత వేలం సమయానికి ఆమె గురించి ఫ్రాంచైజీలకు తెలియదు. అందుకే ఈ సీజన్లో ఆడలేదు. ప్రస్తుతం ఆమె నిలకడను చూస్తున్న ఫ్రాంచైజీలు వచ్చే ఏడాది తన కోసం పోటీ పడితే ఆశ్చర్యమేమీ లేదు.

### ఆమె స్థానానికి ఎసరు

**ప్రతీక నిలకడగా రాణించడం వన్డే జట్టులో ఓ స్టార్ బ్యాటర్ స్థానానికి ఎసరు పెట్టింది. కొన్నేళ్లుగా వన్డే, టీ20 జట్లలో షెఫాలి వర్మనే రెగ్యులర్ ఓపెనర్. కానీ ఈ మధ్య ఆమె నిలకడ తప్పింది. దీంతో వన్డే జట్టు నుంచి తప్పించారు. ఆమె స్థానంలోకే ప్రతీక వచ్చింది. ఈ అవకాశాన్ని రెండు చేతులా ఉపయోగించుకుని చాలా వేగంగా జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోంది. అయితే, కెరీర్ ఆరంభంలో మెరుపులు మెరిపించిన తర్వాత కనుమరుగైన బ్యాటర్లు చాలామందే ఉన్నారు. ప్రతీక అలా అవ్వకుండా జాగ్రత్త పడాలి. తన టెక్నిక్ చూస్తే సుదీర్ఘ కాలం జట్టులో నిలిచే స్థాయి ఉన్నట్లే కనిపిస్తోంది. స్టైలిష్ బ్యాటర్గానూ గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. నిలకడగా రాణిస్తే స్మృతి మందాన తరహాలో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించగలదనే అంచనాలున్నాయి.**

## అఫ్రిదిలో తీవ్రవాద ఆలోచనలు

పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై పాకిస్తాన్ మాజీ కెప్టెన్ అఫ్రిది అడ్డగోలు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై పాకిస్తాన్ మాజీ లెగ్ స్పిన్నర్ డానిష్ కనేరియా మండిపడ్డాడు. మాజీ ప్లేయర్ అసలు రంగును బయటపెట్టాడు. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై పాకిస్తాన్ మాజీ కెప్టెన్ అడ్డగోలుగా మాట్లాడాడు. భారత్ ఎలాంటి ఆధారాలు లేకుండానే పాకిస్తాన్‌పై ఆరోపణలు చేయడం తనను నిరాశ పరిచిందని చెప్పాడు. ఇలాంటి చర్యలు ఉద్రిక్తతలు పెంచుతాయని.. శాంతి ప్రయత్నాలకు ఆటంకం కలుగుతుందని, ఇలాంటి చర్యలు ఉద్రిక్తతలను పెంచుతాయని పేర్కొన్నారు. నిందలు వేసే ఆట ఆడటానికి బదులుగా, భారత్ చర్చల్లో పాల్గొనాలని.. క్రికెట్‌ను రాజకీయాలకు దూరంగా ఉంచాలని చెప్పుకొచ్చాడు. అలాగే, దాడి జరిగిన పది నిమిషాల్లోనే ఇస్లామాబాద్‌పై న్యూఢిల్లీ నిందలు వేసిందని.. ఇస్లాం శాంతియుతంగా జీవించాలని బోధిస్తుందని.. పాకిస్తాన్ అలాంటి చర్యలకు మద్దతు ఇవ్వదని.. భారత్ తనను తానే నిందించుకోవాలంటూ వ్యాఖ్యానించాడు. అయితే, అఫ్రిది వ్యాఖ్యలపై డానిష్ కనేరియా ఆగ్రహం వ్యక్తం చేశాడు. సోషల్ మీడియా వేదికగా అఫ్రిదిపై విరుచుకుపడ్డాడు. అతను (అఫ్రిది) ఎప్పుడు తీవ్రవాద ఆలోచనలతోనే ఉంటాడని.. అతనికి భారత టెలివిజన్స్, దేశంలో (పాకిస్తాన్)లో వేదిక ఇవ్వొద్దని వ్యాఖ్యానించాడు.



## కుంభకోణంపై విచారణ జరపండి

### సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్

**(ప్రత్యేక ప్రతినిధి/జనం సాక్షి) :** రక్తాన్ని చెమటగా మార్చి, అహోరాత్రులు కష్టపడి ప్రావిడెంట్ ఫండ్ లో దాచుకున్న సొమ్ము రిటైర్ అయిన తరువాత ఉపయోగపడుతుందని, ఆర్థిక కష్టాల్లో ఉన్నపుడు రుణం పొందవచ్చని బొగ్గు గని కార్మికులు నమ్ముతున్నారు. కానీ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సంస్థ చేసిన తప్పిదాల వలన ప్రైవేట్ సంస్థ దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ దివాళా వలన నష్టపోయిన రూ.727.67 కోట్లు తిరిగి రాబట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.దీని వలన ఫండ్‌లో నిల్వ పెరుగుతుంది.

## పది నెలల గ్రాంటు మంజూరు చేయాలి

### పాఠశాలల పారిశుద్ధ్య గ్రాంట్‌పై టీఈఓకు వినతి పత్రం అందించిన పీఆర్టీయూ



**సిద్దిపేట, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** పాఠశాల అవసరాలతో పాటు పారిశుద్ధ్య కార్మికుల కోసం ప్రభుత్వం కేటాయించిన స్కూల్ ఫెసిలిటీ (గ్రాంట్ పారిశుద్ధ్య కార్మికుల నిధులు)ను జిల్లాలోని అన్ని పాఠశాలలకు పది నెలలకు మంజూరు చేయాలని పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, ఆదరాసుపల్లి శశిధర్ శర్మ కోరారు. ఈ మేరకు సోమవారం సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లెంకి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలలకు ఆరు నెలల కోసం మాత్రమే పారిశుద్ధ్య కార్మికుల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. వీటిలో మూడు నెలలకు సంబంధించి నిధులు పాఠశాలల ఖాతాలలో ఇప్పటికే జమ అయినట్లు తెలిపారు. మరో మూడు నెలలు నిధులు వారం రోజుల్లో సంబంధిత పాఠశాలల ఖాతాలలో జమ అవుతాయని విద్యాశాఖ అధికారి తెలిపారని అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమించుకున్నారని చెప్పారు. గత విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి వీరిని నియమించుకున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో పారిశుద్ధ్యం చాలా ముఖ్యమైన ప్రక్రియ అయినందున పది నెలల నిధులు పాఠశాలలకు మంజూరు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సురేందర్ రెడ్డి, సయ్యద్ సంధాని పాల్గొన్నారు.


## సారూ... పెన్షన్ ఇప్పించండి

### సింగరేణి రిటైర్డ్ కార్మికుడి ఆవేదన

**(ప్రత్యేక ప్రతినిధి, జనంసాక్షి) :** సింగరేణి రిటైర్డ్ కార్మికుడైన రాచర్ల మదునయ్య, జిడికె 6బిలో గత పదిహేను యేండ్లు పనిచేసి రిటైర్డ్ కాగా, ఇతనికి పెన్షన్ రూ.1400 వస్తుంది... కుటుంబ పోషణకు ఈ పెన్షన్ సరిపోకపోవడంతో కేసిఆర్ ప్రభుత్వ పాలనలో ఆసరా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా... నెలకు రెండు వేల రూపాయలు పెన్షన్ వచ్చేది. దీంతో ఈ రెండు పెన్షన్‌లతో కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఆధార్‌లో ఆసాల మదునయ్య అని ఉండగా సింగరేణిలో మారోపేరుతో ఉద్యోగం చేసి రిటైర్ కావడం.. ఆధార్ కార్డు బ్యాంక్‌లో సీడింగ్ కావడంతో సింగరేణి పెన్షన్ గత మూడు నెలలుగా రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ కార్డుపై అక పేరు, ఉద్యోగంలో మరో ఉండడంతో ఆధార్ కార్డు సీడింగ్ చేస్తే ఆసరా పెన్షన్ వస్తే, సింగరేణి పెన్షన్ బ్యాంకు వారు ఇవ్వడం లేదని, ఆధార్ కార్డు మార్చుకుంటేనే పెన్షన్ వస్తుందని బ్యాంకు వారు అంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి తనకు సింగరేణి పెన్షన్ ఇప్పించగలరని అదికారులను వేడుకుంటున్నారు.

# ప్రభుత్వ భూమి దర్జాగా కబ్జా

## 75 కోట్ల ప్రభుత్వ భూమికి ఎసరు




**ఒకవైపు భూభారతి, హైడ్రా చట్టాలతో ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు రాష్ట ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే.. మరోవైపు క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం విలువైన ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోతుంది. ఫలితంగా కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జాకు గురవుతున్నాయి. తాజాగా సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండలంలోని బంధం కొమ్ము ప్రాంతంలోని సర్వే నెంబరు 343లో గల 75 కోట్ల ప్రభుత్వ భూమిలో జరుగుతున్న భూ ఆక్రమణలపై జనంసాక్షి ప్రత్యేక కధనం..!**

- **అమీన్‌పూర్ సర్వే నెంబరు 343 ప్రభుత్వ భూమిలో అక్రమణలు**
- **ప్రభుత్వ భూమిలో చెట్లను, రాళ్లను తొలగిస్తున్న కబ్జాదారులు**
- **రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై పలు అనుమానలు**
- **జీవవైవిధ్య ప్రాంతమైన ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి : స్థానికులు**

**చాడ వేణుగోపాల్ రెడ్డి (జనంసాక్షి, ప్రత్యేక ప్రతినిధి):** అమీన్‌పూర్ మండలం బంధంకొమ్ములోని కుమ్మరి కుంటను ఆనుకొనే ఉన్నది సర్వే నెంబరు 343 ప్రాంతం. భారత ప్రభుత్వం చేత జీవవైవిధ్య చెరువుగా గుర్తింపబడిన అమీన్ పూర్ పెద్ద చెరువుకు దగ్గరగా కుమ్మరి కుంటను ఆనుకొని ఉన్న ఈ అటవీ లాంటి ప్రాంతం ఎన్నో జంతువులు, అరుదైన పక్షులతో జీవవైవిధ్యంకు నిలయంగా ఉన్నది. ఎంతో జీవ వైవిధ్యంను కల్గివుండి ముఖ్యంగా ఈ ప్రాంతం జాతీయ పక్షి నెమళ్ళకు ఆవాస కేంద్రంగా ఉన్నది. ఇలాంటి జీవవైవిధ్యం కల్గి ఉన్న ప్రాంతంలోని 75 కోట్ల విలువైన సుమారు మూడు ఎకరాల ప్రభుత్వ భూమిపై కబ్జాదారులు కన్నుపడింది. దీంతో 75 కోట్ల విలువైన భూమిని దర్జాగా కబ్జాలకు పాల్పడుతున్నారు.


గత రెండు రోజులుగా జెసీబీల సహాయంతో ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ భూమిలో చోరబడి రాళ్లను, చెట్లను తొలగించి చదును చేస్తున్నారు. ఇదే సర్వే నెంబరులో హైద్రాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సంస్థకు మెంటనెన్స్ కోసం ఎకరా ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు కేటాయించారు. ఈ ప్రాంతంలో సర్వే నెంబరు 343 ప్రభుత్వ భూమి పేరుతో బోర్డులు ఉన్నప్పటికి కుడా ప్రభుత్వ సూచిక బోర్డులను పట్టించుకోకుండా అక్రమార్కులు ప్రభుత్వ భూముల్లో చోరబడి చెట్లను, రాళ్ళను తొలగిస్తూ ప్రకృతిని విధ్వంసం చేస్తు అక్రమిస్తున్నారు. అడిగేవారు లేకపోవడంతో, రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో 75 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిలో గత రెండు రోజులుగా ప్రైవేటు సైన్యం జెసీబీల సహాయంతో చదునుచేస్తు వెళ్తున్నారు.

### పట్టించుకోని రెవెన్యూ అధికారులు

జీవ వైవిధ్యం కు నిలయం ఉండి ,కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రంతం అవుతున్న రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సుమారు 75 కోట్ల అత్యంత విలువైన ప్రభుత్వస్థలంలో కబ్జాదారులు పట్టపగలే దర్జాగా చదును చేస్తున్న సంబంధిత రెవెన్యూ అధికారులు మాత్రం ఇటు వైపు కన్నెత్తి కుడా చూడటం లేదు. ప్రైవేటు వ్యక్తులు రెండు రోజులుగా ప్రభుత్వ భూమిలో జెసీబిల సహయంతో యద్ధేచ్చగా పెద్దఎత్తున చెట్లను, రాళ్ల ను తొలగిస్తు చదును చేస్తు వెళు న్నరెవెన్యూ అధికారులు ఏమి పట్టనట్టు ఉండటం పలు అనుమానలకు తావిస్తుంది. 75 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అక్రమణకు గురి అవుతున్న చోద్యం చూస్తున్నట్టు ఉండటం రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వైఖరికి అద్దం పడుతుంది. సర్వే నెంబరు 343 ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ భూమిని అక్రమిస్తూ చదును చేయడం పై రెవెన్యూ అధికారులకు సమచారం ఇచ్చిన స్పందించడం లేదు. ప్రభుత్వ భూమిని కాపాడవల్సిన రెవెన్యూ అధికారులు అలసత్వం వహిస్తూ అక్రమణలకు అవకాశం కల్పిస్తున్నట్టు కన్పిస్తుంది. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ రెవెన్యూ అధికారులు ఇప్పటికైన మేల్కొని ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలి. ఇటీవల హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటిలో చెట్ల నరికివేతపై పెద్దఎత్తున వివాదం చేలరేగిన సందర్భంలో జీవవైవిధ్య ప్రాంతంగా గుర్తింపబడిన అమీన్ పెద్ద చెరువు పరిసరాలలోకి బయోవర్సిటీ ప్రభుత్వ భూములను పరిరక్షించవల్సిన భాధ్యత అధికారులపైన ఉన్నది.

### ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి : స్థానికులు

**జీవవైవిధ్యం ప్రాంతంగా ఎంపిక చేయబడిన అమీన్ పూర్ పెద్ద చెరువుకు సమీపంలో గల సర్వే నెంబరు 343 చెట్లు, రాళ్లతో జీవవైవిధ్యంకు కేంద్రంగా అహ్లాదకరంగా ఉంటుంది. గత రెండురోజులుగా గుర్తుతెలియని వ్యక్తులు ప్రభుత్వ స్థలంలో జెసిబీలతో చదునుచేస్తున్నారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలం అక్రమణకు గురికాకుండా, జీవవైవిధ్యం దెబ్బతినకుండా రెవెన్యూ అధికారులు స్పదించి ఆక్రమణలు చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి. తక్షణం సంగారెడ్డి కలెక్టర్, ఆర్డివో, రెవెన్యూ అధికారులు స్పందించి భవిష్యత్తుతరాల కోసం ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి.**



జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
29 ఏప్రిల్ 2025
తెలంగాణ

# జవాబుదారీతనాన్ని పెంచేందుకు భూభారతి

- తెలంగాణ రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్
- భూ సమస్యలు తీర్చడంలో చట్టం దోహదం
- శాసనమండలి చీఫ్ విప్ పి. మహేందర్ రెడ్డి



**తాండూరు, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :**
రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలంగాణ రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారీతనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, నిషేధిత భూములు,ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామాలు వంటి సేవలు సులభతరం అవుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూభారతి రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజల దగ్గరకు అధికారులు వచ్చి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని స్పీకర్ తెలిపారు. గ్రామీణ, ప్రజల భూ సమస్యలు పరిష్కరించినట్లయితే ప్రభుత్వ పథకాలైన రైతు బీమా, రైతు భరోసా ద్వారా లబ్ది పొందుతారని ఆ దిశగా పని చేయడం జరుగుతుందన్నారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు తహసీల్దార్ కార్యాలయల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కచ్చితంగా నెరవేస్తుందని తెలిపారు. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం, 200 యూనిట్లకు కరెంట్ ఉచితంగా అందిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. శాసనమండలి చీఫ్ విప్ పి. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు తీర్చడంలో ప్రజలకు భూభారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అధికారులకు పూర్తి అధికారం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. జిల్లాలోని అటవీ భూముల పరిష్కారానికి కొత్త చట్టం ఎంతో దోహదపడుతుందన్నారు.తాండూరు శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో జూన్ 2 నుండి నూతన చట్టం భూభారతి పోర్టల్ ద్వారా భూ సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో ఉన్న అసైన్మెంట్ కమిటీలను పునర్నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందని ఆయన ఆశాభవాని వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం 2025 ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. భూభారతి అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ ఆకుల సుజాత, తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఎంపీడీవో రత్నం పాల్గొన్నారు.




# సింగరేణి జల వనరుల సంరక్షణ ఉద్యమం

- సింగరేణి ప్రాంతాల్లో 102 చెరువుల నిర్మాణం, పూడిక తొలగింపు
- "నీటి బిందువు - జలసింధువు"లో భాగంగా భారీ సన్నాహాలు
- సమీక్ష సమావేశంలో సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్

**(ప్రత్యేక ప్రతినిధి/జనంసాక్షి) :**
సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా సంస్థ చైర్మన్ ఎన్.బలరామ్ "నీటి బిందువు జల సింధువు" పేరుతో ఈ నెల ప్రారంభించిన మినీ చెరువుల నిర్మాణం వేగవంతంగా సాగుతోంది. మే 15 నాటికి సింగరేణి వ్యాప్తంగా మొత్తం 12 ఏరియాల్లో 62 కొత్త చెరువుల నిర్మాణం, 40 చెరువుల్లో పూడిక తొలగింపు పూర్తి చేయాలని చైర్మన్ ఎన్.బలరామ్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం సాయంత్రం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అన్ని ఏరియాల జీఎంలకు, సంబంధిత పర్యావరణ, సివిల్ శాఖల అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికి 20 శాతం పైగా పనులు పూర్తయ్యాయని, పనులను మరింత వేగిర పరుస్తూ మే 15 నాటికి మొత్తం చెరువుల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. రానున్న వర్షాకాలంలో సింగరేణి నిర్మించిన ఈ చెరువుల్లో నీరు పుష్కలంగా చేరే విధంగా తగు సివిల్ పనులు పూర్తి చేయాలన్నారు. రక్షణ చర్యలుగా మినీ చెరువుల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. సింగరేణి సమీప గ్రామాలలో భూగర్భ జలాలు పెంచడం కోసం తీసుకున్న ఈ బృహత్ కార్యక్రమాన్ని ప్రతి ఏరియా జీఎం ప్రత్యేక శ్రద్ధతో విజయ వంతం చేయాలని సూచించారు. తొలుత 50 మినీ చెరువులు నిర్మించాలని భావించినప్పటికీ, గనుల ప్రాంతంలో ఉన్న అవకాశాలను పరిగణలోకి తీసుకొని వీటి సంఖ్యను 62కు పెంచారు. అలాగే ఇప్పటికే ఉన్న 40 చెరువుల్లో నీటి సామర్థ్యం పెంపుదలకు పూడిక తొలగింపు పనులు చేపట్టాలని నిర్ణయించారు. సింగరేణిలో గతంలో కేవలం అక్కడక్కడ చెరువుల పూడికను కొన్ని ఏరియాలో తీసిన దాఖలాలు ఉన్నాయి కానీ ఈ విధంగా పెద్ద ఎత్తున చెరువుల నిర్మాణాన్ని చేపట్టడం గతంలో ఎన్నడూ జరగలేదు. ఈ చెరువుల నిర్మాణం సింగరేణి సమీప ప్రాంత భూగర్భ జలాల పెంపుదలకు ఎంతగానో ఉపయోగపడే అవకాశం ఉంది. ఏరియాల వారీగా సింగరేణి కొత్తగా చేపడుతున్న 62 మినీ చెరువుల వివరాలు. మందమర్రి లో 10 మినీ చెరువులు, కొత్తగూడెంలో 8, భూపాలపల్లిలో, రామగుండం-1లో, రామగుండం -2లో, ఇల్లందు, మణుగూరు, శ్రీరాంపూర్, బెల్లం పల్లి, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఏరియాకు 5 మినీ చెరువుల చొప్పున, రామగుం డం-3 ఏరియాలో 4 మినీ చెరువులను సింగరేణి యాజమాన్యం నిర్మిస్తోంది. సోమవారం నాటి సమీక్ష సమావేశం చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ తో పాటుకొత్తగూడెం కార్పోరేట్ నుండి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్, పా కొప్పుల వెంకటేశ్వర్లు, హైదరాబాద్ కార్యాలయం నుంచి సింగరేణి అటవీ శాఖ అడ్వైజర్ మోహన్ పరిగిన్, పర్యావరణ శాఖ జనరల్ మేనేజర్ సైదులు, ఏరియాల నుండి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, పర్యావరణ, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## టెన్త్ మెమోల్లో మార్కులతో పాటు గ్రేడింగ్

**హైదరాబాద్, ఏప్రిల్ 28 జనంసాక్షి :**
పదో తరగతి మార్కుల మెమోలను ఎలా ముద్రించాలన్న అంశానికి సర్కారు ఎట్టకేలకు తెరదించింది. 2024-25 విద్యాసంవత్సరానికి పదో తరగతి మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్స్ను సైతం ముద్రించాలని నిర్ణయించింది. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా తాజాగా ఉత్తర్వులు విడుదలచేశారు. పదో తరగతిలో ఈ విద్యాసంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానాన్ని తీసేశారు. గ్రేడ్లస్థానంలో మార్కుల విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇంటర్నల్స్ను రద్దు చేయాలని తీసుకున్న నిర్ణయం ఆలస్యం కావడంతో ఈ ఒక్క ఏడాదికి ఇంటర్నల్స్ ఉంటాయని ప్రకటించారు. మెమోలపై మార్కులు ఎలా ముద్రించాలన్న అంశంపై ఏర్పాటు చేసిన కమిటీ పలు సిఫారసులు చేసింది. దీంతో ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. రెండు, మూడు రోజుల్లో ఫలితాలు విడుదల కానున్నాయి.

# కేసీఆరే తెలంగాణకు విలన్‌గా మిగిలిపోతారు

- ఎక్కడా కానరాని మహిళలు
- కెసిఆర్ వ్యాఖ్యలపై చర్చకు సిద్ధం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, ఏప్రిల్ 28 జనంసాక్షి :**
బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన,15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తా? ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అనడం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు.. కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ - బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరోపించారు. బీజేపీపై కేసీఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు- ఉందని.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ చట్టంపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రపన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ భిక్షతో ముఖ్యమంత్రి అయ్యావు అంటూ కేసీఆర్ను విమర్శించారు. గాంధీ కుటుంబం పెట్టిన రాజకీయ భిక్షతో దొంగ పాస్ పోర్టుల బిజినెస్ చేసుకునే మీ కుటుంబం లక్షల కోట్లకు పడగలెత్తారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం కేసీఆర్ కి వెన్నతో పెట్టిన విద్య. పదేళ్లలో మీరు 60 వేల ఉద్యోగాలు ఇస్తే. మేము ఏడాదిలో 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి కేసిఆర్ కి గుండెల్లో గుబులు మొదలైంది. కేటీఆర్, హరీష్ రావు, కవిత ఆడుతున్న మూడు ముక్కల ఆటతో కేసీఆర్‌కి మతి భ్రమించిందని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.




## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపండి

**ఆపరేషన్ కగార్ నిలిపివేయాలంటూ జస్టిస్ చంద్రకుమార్ డిమాండ్**

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని శాంతి చర్చల కమిటీ కన్వీనర్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలు జరపకుండానే ఆదివాసీలపై దమన కాండకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇది సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ఆదివాసీల హననాన్ని తక్షణమే ఆపేయాలని కోరారు. విలువైన ఖనిజ వనరులను దేశ విదేశీ వాణిజ్య సామ్రాజ్యవాదులు, కార్పొరేట్లతో ఒప్పందాలు చేసుకొని, వారికి అప్పజెప్పేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. అందులో భాగంగానే ఆదివాసీలు, వారికి అండగా ఉన్న మావోయిస్టులను అంతం చేసే కుట్ర జరుగుతోందని దుయ్యబట్టారు. ఇరువర్గాలు కాల్పుల విరమణ పాటించి, శాంతి చర్చల వైపు ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులను కాలరాస్తూ పెసా,1/70 చట్టాలను తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల రాజ్యాంగ హక్కులను కాపాడాలని కోరారు. శాంతి చర్చల కమిటీ ఉపాధ్యక్షులు జంపన్న మాట్లాడుతూ.. ఆదివాసీల సంక్షేమం దృష్ట్యా ఇరుపక్షాలు శాంతిని పాటించాలని కోరారు.

## ఆపరేషన్ కగార్ ఆపాలి: ఎమ్మెల్యే నాయిని

**ములుగు, ఏప్రిల్ 28 జనంసాక్షి :**
కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్ ఆపాలని ఎంఎల్ఎ నాయిని రాజేందర్ డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఫామ్‌హౌస్‌లో కేంద్రం సోదాలు చేస్తే కోట్లాది రూపాయలు దొరుకుతాయని ఆరోపణలు చేశారు. కాళేశ్వరం డబ్బులతో సభలు పెడుతున్నారని దుయ్యబట్టారు. వరంగల్ బిఆర్ఎస్ సభలో జయశంకర్ ఫొటో పెట్టకుండా అవమానపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 ఏళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధి 16 నెలల్లో చేసి చూపించామని, బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభ పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని దుయ్యబట్టారు. పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలతో వెయ్యే ఏండ్ల విధ్వంసం చేశారని మండిపడ్డారు.



## శామీర్ పేట పోలీస్ స్టేషన్‌పై ఎసిబి దాడి

**మేడ్చెల్, ఏప్రిల్ 28 జనంసాక్షి :**
మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పై ఎసిబి దాడులు చేసింది. హైదరాబాద్ నగర శివారు ఉప్పల్ ప్రాంతంలోని ఫ్రీడం ఆయిల్ కంపెనీ గోదాం నుంచి నూనె చోరీకి గురైంది. చోరికి గురైన ఆయిల్ తనిఖీల్లో బాగంగా షామీర్ పేట పోలీసులు పట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే పట్టుబడిన ఆయిల్ ను రికవరీ చేసి ఇవ్వడానికి ఆయిల్ పట్టుకున్న పోలీసు డబ్బులు డిమాండ్ చేయగా మొదటి విడతగా కొన్ని డబ్బులు ఇచ్చి మిగతా డబ్బులు ఇస్తుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన వారిలో ఎస్సై పరశురాములు ఉండగా మరికొందరు పోలీసు అధికారులు కూడా ఉన్నట్లు- తెలుస్తోంది. ఇంకా పోలీస్టేషన్ లో దర్యాప్తు కొనసాగుతోంది. ఫ్రీడమ్ ఆయిల్ యజమాని నుండి 2లక్షలు రూపాయలు డిమాండ్ చేయగా యజమాని 22 వేలు రూపాయలు పోలీసులకు ఇస్తుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు.

# రేవంత్‌కు కెసిఆర్ అండదండలు

**ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం : బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు**



**హైదరాబాద్,ఏప్రిల్ 28 జనంసాక్షి :** రేవంత్‌కు కెసిఆర్ అండదండలు ఉన్నాయని, రేవంత్ ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు. ఇద్దరి మధ్య అవగాహన ఉందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కేసీఆర్, రేవంత్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. ఉరితీసిన తప్పులేదని మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడినా.. రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ వెన్నంటి ఉన్నారని స్పష్టం అవుతుందని.. రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సపోర్ట్ చేస్తున్నారని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.. 5 సంవత్సరాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగాలని కేసీఆర్ అంటున్నారని.. అంటే ఆ రెండు పార్టీలు ఒకటే నని స్పష్టం అవుతుందన్నారు. వరంగల్ రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత స్పందించారు. కేసీఆర్ సభ కొండంత రాగం తీసి దిక్కుమాలిన పాట పాడినట్టుగా ఉందని విమర్శించారు. తెలంగాణ విధ్వంసానికి కారణం కేసీఆర్ అన్నారు. సభకోసం రూ.150 కోట్లు ఖర్చు చేసి కనీసం లక్ష మందిని కూడా జమ చేయలేక పోయారని ఆరోపించారు. సభ అట్టర్ ఫ్లాప్ అయింది. తెలంగాణ కు కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చింది కేసీఆర్ నీకు తెలియదా? అన్ని తెలిసి 11 రూపాయలు కూడా ఇవ్వలేదని పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. మీరు పాలివ్వలేదని తెలిసే మిమ్మల్ని ప్రజలు ఓడించారు. మావోయిస్టులను చర్చలకు పిలువలేదు కేసీఆర్... మీ ప్రభుత్వంలో ఎన్కౌంటర్ లు చేయలేదా? హింసను వీడనాడి జన జీవనంలోకి రావాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చెయ్యి.. అధికారం కోల్పోయి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు... గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపి ఆ తరవాత వాళ్ళను చంపింది నిజం కాదా... ఆ ప్రభుత్వంలో మీరు కూడా భాగస్వాములే కదా? తెలంగాణలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది అని పగటి కలలు కంటు-న్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు అసహ్యించుకుంటారు తప్ప మిమ్మల్ని అక్కున చేర్చుకోరు. బీర్ఎస్ మోడల్ అంటే దుర్మార్గం, కుటుంబ పాలన, విధ్వంసం, అరాచకం. కాళేశ్వరం గురించి కెసిఆర్ ఎందుకు మాట్లాడరు. అది ఎత్తిపోతల పథకం కాదు, తిప్పి పోతల పథకం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# లేఔట్ రూపాన్ని మార్చితే చర్యలు

- ఆక్రమణలు తొలగించాలన్న హైడ్రా కమిషనర్
- హైడ్రా ప్రజావాణికి మొత్తం 63 ఫిర్యాదులు
- దివ్యానగర్ లేఔట్‌లో హైడ్రా పోలీసు స్టేషన్‌కు వినతి



**హైదరాబాద్, ఏప్రిల్ 28 జనంసాక్షి :**
లేఔట్ రూపాన్ని మార్చవద్దని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. ఎవరికి వారు.. వారికి అనుగుణంగా లే ఔట్ రూపాన్ని మార్చేసి... రహదారులు, పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాజేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 63 ఫిర్యాదులందగా.. లే ఔట్‌లలో రహదారులు, పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల కబ్జాలపై చాలావరకు ఫిర్యాదులుండడంతో ఈ అంశంపై దృష్టి పెట్టాలని అధికారులను హైడ్రా కమిషనర్ ఆదేశించారు. శేరిలింగంపల్లి మున్సిపాలిటీ, గచ్చిబౌలిలోని సర్వే నంబరు 124, 125లో 20 ఎకరాల పరిధిలో ఫెర్టిలైజర్ కార్పోరేషన్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ కాలనీ లే ఔట్ ఉంది. 162 ప్లాట్లు కాగా.. రహదారులు, పార్కుల హద్దులు చెరిపేసి షెడ్డులు, నిర్మాణాలు చేపట్టి మొత్తం వాణిజ్య పరంగా సంధ్యా కన్వెన్షన్ యజమాని శ్రీధర్ రావు వినియోగించుకుంటున్నారని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తమ లే ఔట్‌లోని ప్లాట్లు, రహదారులు చూపాలని, వాటిని పునరుద్ధరించాలని అభ్యర్థించారు.
రంగారెడ్డి జిల్లా పోచారం మున్సిపాలిటీలోని దివ్యానగర్ లేఔట్‌లో కూడా రహదారులను ఆక్రమించి షెడ్డులు, నిర్మాణాలు నల్లమల్లారెడ్డి చేపట్టారని కొంతమంది ప్లాట్ యజమానులు ఫిర్యాదు చేశారు. తనకు అనుకూలంగా దివ్యానగర్ లేఔట్ ను మార్చుకుని ఇష్టానుసారం నిర్మాణాలు చేపట్టారని వాపోయారు. 200ల ఎకరాల దివ్యానగర్ లేఔట్ చుట్టూ ఉన్న ప్రహరీని తొలగించి.. రహదారుల్లో ఆంక్షలు లేకుండా చేసిన హైడ్రాకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. 2 వేలకు పైగా ఉన్న దివ్యానగర్ లే ఔట్‌లో హైడ్రా పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయాలని.. ఇందుకు అవసరమైన స్థలాన్ని తామిస్తామని అక్కడి భూ యజమానులు హనుమంతరెడ్డి, జైపాల్‌రెడ్డితో పాటు.. పలువురు కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.
శేరిలింగంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్, మసీదుబండ సీఎంసీ ఎన్క్లేవ్‌లో కూడా ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను ఆసిఫ్ పటేల్ అనే వ్యక్తి ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని ఎన్క్లేవ్ నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మున్సిపాలిటీలోని తౌతానికుంటలో మట్టి నింపి .. భగీరథమ్మ చెరువుకు వెళ్లే వరద కాలువలు మూసేయడంతో తమ నివాస ప్రాంతాలను వర్షపు నీరు ముంచెత్తుతోందని గ్రీన్‌గ్రేస్ రెసిడెంట్స్ సొసైటీ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ గ్రామం సర్వే నంబరు 9, 10లోని పది ఎకరాల లే ఔట్‌లో పార్కుకు ఎకరం కేటాయించగా.. ఇప్పుడు అక్కడ కూడా ప్లాట్లు వేసి అమ్మేస్తున్నారని నివాసితులు హైడ్రాను ఆశ్రయించారు.
ఇలా ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులందడంతో గూగుల్ మ్యాప్స్, శాటిలైట్ ఇమేజీలలో గతంలో ఎలా ఉండేవి.. ఇప్పుడు ఎలా ఉన్నది ఆన్‌లైన్‌లో హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు పరిశీలించారు. ఆ నిర్మాణాలకు అనుమతులున్నాయా లేదా పరిశీలించి వెంటనే వాటిని తొలగించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.

# రైతులు ఆహార భద్రత, సాంస్కృతిక వారసత్వ సంరక్షకులు

- వ్యవసాయ రంగ అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి పనిచేసింది
- గ్రీన్ రెవల్యూషన్, ఉపాధి హామీ, రైతు రుణమాఫీ, వ్యవసాయ కమిషన్ కాంగ్రెస్ ప్రభుత్వాల చలువే
- కేరళ రాష్ట్ర రైతులు కార్మికుల మహాసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,ఏప్రిల్ 28 జనంసాక్షి :** రైతులు మన ఆహార భద్రత, సాంస్కృతిక వారసత్వానికి సంరక్షకులు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన కేరళ రాష్ట్రం కోజీకోడ్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతులు, కార్మికుల మహాసభలో ఆయన ప్రధాన వక్తగా ప్రసంగించారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాలలో వ్యవసాయం ఒక జీవన విధానం అన్నారు. అలాంటి వ్యవసాయ రంగం నేడు అకాల వర్షాలు, పెరిగిన పెట్టుబడులు, మార్కెట్ ధరల్లో తీవ్ర హెచ్చుతగ్గులు, మారిన వాతావరణ ప్రభావం వంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుంది అని వివరించారు. భారతదేశ ఆర్థిక నిర్మాణంలో వ్యవసాయ భాగస్వామ్యం క్రమంగా తగ్గుతుంది అన్నారు. 2016లో 17.5% కాగా ప్రస్తుతం అది 14%గా నమోదు అయ్యింది.. అయినప్పటికీ సగం జనాభా వ్యవసాయ రంగం తోనే ముడి వేసుకుని ఉన్నారని తెలిపారు.
ఈ నేపథ్యంలో మనం చరిత్రను చూసి నేర్చుకోవాలి, స్వాతంత్రం అనంతరం కాంగ్రెస్ వ్యవసాయ రంగ అభివృద్ధికి కట్టుబడి పని చేసింది అన్నారు. స్వర్గీయ ఇందిరాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి వంటి నేతల సారథ్యంలో హరిత విప్లవాన్ని సహకారం చేశారని, అధిక ఉత్పత్తి ఇచ్చే విత్తనాలు, మెరుగైన నీటిపారుదల వ్యవస్థ, ఎరువులు అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. 1965 లో లాల్ బహుదూర్ శాస్త్రి మద్దతు వ్యవసాయ ధరల కమిషన్‌ను స్థాపించారు. ఇందిరా, రాజీవ్ గాంధీ ల కాలంలో వ్యవసాయ ధరల కమిషన్ ను మరింత బలోపేతం చేశారని తెలిపారు. ఇప్పటివరకు ఇరవై ఒక్క వేల కోట్ల రుణాలు మాఫీ చేశాం, రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 12,000 పెట్టుబడి మద్దతుగా అందిస్తున్నాం, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా, సన్నధాన్యం సాగుచేసిన రైతులకు క్వింటాలుకు 500 బోనస్, 10,547 కోట్ల విలువైన పంటల సేకరణ వంటి చర్యలు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం చేపట్టినట్టు వివరించారు.
సమాజాన్ని నడిపించేది అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కార్మికులే అన్నారు. తక్కువ వేతనాలు, రక్షణ లేని పరిస్థితులు వారి జీవితాలను ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు.

# దివాన్ హౌసింగ్ కుంభకోణం సంగతేంటి?

**ప్రత్యేక ప్రతినిధి, జనంసాక్షి :**
దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ కేసులో బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహించిన విజిలెన్స్ దర్యాప్తు నివేదిక గురించి సమాచారం కోరుతూ కోల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి మరియు సమాచార హక్కు చట్టం కార్యకర్త సంజీవ్ శ్రీవాస్తవ సమాచార హక్కు కింద దరఖాస్తు దాఖలు చేశారు. దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ పెట్టుబడి మొత్తాన్ని సకాలంలో ఉపసంహరించుకోకపోవడం వల్ల కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ యొక్క రూ.727.67 కోట్లు నష్టపోయాయి. కాగ్ తన నివేదికలో కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్‌ను దీనికి బాధ్యురాలిగా పేర్కొన్న తర్వాత, బొగ్గు మంత్రిత్వ శాఖ విజిలెన్స్ విచారణ నిర్వహించింది. నవంబర్ 2023లో జరిగిన బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ సమావేశంలో, బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ చైర్మన్, బొగ్గు కార్యదర్శి దర్యాప్తులో బాధ్యత నిర్ణయించబడిందని, శిక్షకు సంబంధించి సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సలహా అందిందని, మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంటోందని చెప్పారు. "దర్యాప్తు జరిగి, సివిసి సలహా అంది ఏడాదికి పైగా గడిచింది. కానీ కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోయిన బొగ్గు కార్మికులు ఇప్పటి వరకు దోషి ఎవరో ఎటువంటి సమాచారాన్ని పొందలేకపోయారు? బొగ్గు కార్మికులు కనీసం దోషి ఎవరో తెలుసుకోవాలి? అందువల్ల, ఆర్టీఐ కింద దరఖాస్తు చేయడం ద్వారా బొగ్గు మంత్రిత్వ శాఖ నుండి సమాచారం కోరడం జరిగింది" అని సంజీవ్ శ్రీవాస్తవ అన్నారు.

**సమాచార హక్కు చట్టం-2005 ప్రకారంకింది సమాచారం అభ్యర్థించబడింది.**

1. దినేష్ హౌజింగ్ ఫైనాన్స్‌లో కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్‌లో జమ చేసిన రూ.1390. 25 కోట్ల పెట్టుబడికి సంబంధించి విజిలెన్స్ విచారణలో దోషులుగా తేలిన అధికారులు/అధికారుల పేర్లు, హోదాలు మరియు పదవీకాలాన్ని దయచేసి అందించండి.
2. ఈ విషయంలో బొగ్గు మంత్రిత్వ శాఖకు సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఇచ్చిన సలహా ఏమిటి? దయచేసి దాని కాపీని జతపరచండి.
3. దోషులుగా తేలిన వ్యక్తులపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలను ఇవ్వండి (సస్పెన్షన్, తొలగింపు, శాఖాపరమైన విచారణ మొదలైనవి).
4. ఈ కేసులో ఇప్పటివరకు ఏ అధికారిపైనా చర్య తీసుకున్నారా, అవును అయితే దాని వివరాలు ఇవ్వండి.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370